
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
2-2-2025 ఆదివారం సంపుటి: 31
సంచిక: 1 పేజీలు: 14 వెల: 8.00
విశాఖపట్నం
: fb.com/vaartha
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam




**గురజాడ కవిత**

దేశమంటే
మట్టికాదోయ్..
దేశమంటే
మనుషులోయ్..

కవితతో బడ్జెట్ ప్రసంగం ఆరంభించిన విత్త మంత్రి నిర్మలమ్మ



ఇది పేదల బడ్జెట్. వికసిత్ భారత్‌ను సాధించే బడ్జెట్.
-ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



ప్రజానుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను నిర్మలాసీరామన్ ప్రవేశపెట్టారు.
-ముఖ్యమంత్రి చంద్రబాబు

## మధ్యతరగతిపై
# పన్నీటిజల్లు




అనేక బడ్జెట్లలో ఎదురు చూసిన ఆదాయ వర్గాలకు ఒకేసారి పన్నీటి జల్లు కురిసినట్లయింది. రూ.12 లక్షలు దాకా ఆదాయం పన్ను నుంచి మినహాయించడం బడ్జెట్ హైలైట్

## మొత్తం పద్దు 50,65,345 కోట్లు

### వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్మలమ్మ కొత్త బడ్జెట్
### వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట
### రక్షణ రంగానికి పెరిగినకేటాయింపులు
### మౌలిక వనరుల అభివృద్ధి, ఉపాధి కీలకం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తం 50,65,345 కోట్లతోకూడిన కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలోప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లు 34,20,408 కోట్లుగా అంచనావేస్తే మూలధన వసూళ్లలో మొత్తం 16,44,936 కోట్లుగా ఉంటున్నట్లు బడ్జెట్‌ప్రకటించారు. మొత్తం వివరాలను పరికిస్తే రెవెన్యూ వసూళ్లు 34,20,409 కోట్లు కాగా, పన్నువసూళ్లు 28,37,409 కోట్లుగా ఉంది. పన్నేతర వసూళ్లు 5,83,000కోట్లు అని ఆర్థికమంత్రి వివరించారు. ఇక మూలధనంపై వసూళ్లు రూ.16,44,936 కోట్లుగా ఉంది. రుణాల రికవరీద్వారా రూ.29వేలకోట్లు, ఇతర వసూళ్ల రూపంలో మొత్తం 47వేల కోట్లు రాగలవని అప్పులు, ఇతర వసూళ్లపరంగా రూ.15,68,936కోట్లు ఉంటాయని అంచనావేసారు. దీనితో మొత్తం ఆదాయవనరులు రూ.50, 65,345కోట్లుగా ఉంటే మొత్తం వ్యయం కూడా 50,65,345కోట్లుగా ఉంది. రెవెన్యూ ఖాతాలో వ్యయం 39,44,255కోట్లు, వడ్డీచెల్లింపులకు రూ.12,76,338 కోట్లు చేయాల్సి ఉంటుందని వివరించారు. మూలధన ఆస్తులకోసం కేటాయించిన గ్రాంట్లు రూ.4,27,192 కోట్లుకాగా మూలధన ఖాతా వ్యయం 11,21,090 కోట్లుగా ఉంది. దీనితో వాస్తవ మూలధన వ్యయం రూ.15,48,282 కోట్లు అని తేలింది. కాగా రెవెన్యూ లోటు ఇప్పటికీ రూ.5,23,846 కోట్లు అని ఆర్థిక మంత్రి వెల్లడించారు. రెవెన్యూలోటు నికరంగాచూస్తే రూ.96,654కోట్లు ద్రవ్యల లోటు 15,68,936కోట్లు కాగా ఇక ప్రాథమిక లోటు రూ.2,92,598 కోట్లుగా అంచనావేసారు. ఆర్థికలోటును జిడిపిలో4.8శాతంగా అంచనావేసినట్లు ఆర్థికమంత్రి వివరించారు. మార్కెట్లనుంచి >>2

## రూ.12 లక్షల దాకా
# నో టాక్స్

### స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలు
### వేతన జీవులకు భారీ ఊరట
### 7 శ్లాబ్‌లుగా ఐటి వసూళ్ల కేటగిరీలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో ఈసారి వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితులు ఒకేసారి పెంచుతూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అటు వ్యక్తిగత ఆదాయంఉన్న పౌరులకు, ఇటు వేతన జీవులకకు కూడా భారీ ఊరటనిచ్చారు. కొత్తపన్ను విధానంలో రూ.12 లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదని తెలిపారు ప్రామాణిక తగ్గింపుతో కలుపుకుంటే >>2


**కేటాయింపులు**
రూ. కోట్లలో

| | |
|---|---|
| రక్షణరంగం: | రూ.4,91,732 |
| గ్రామీణాభివృద్ధి: | రూ.2,66,817 |
| హోంశాఖ: | రూ.2,33,211 |
| వ్యవసాయం: | రూ.1,71,437 |
| విద్యారంగం: | రూ.1,28,650 |
| ఆరోగ్యరంగం: | రూ.98,311 |
| పట్టణాభివృద్ధి: | రూ.96,777 |
| ఐటి, టెలికాం: | రూ.95,298 |
| ఇంధనరంగం: | రూ.81,174 |
| పారిశ్రామికరంగం: | రూ.65,553 |

**పెరిగేవి**



- పాదరక్షలు
- సిగరేట్లు



- టీవీలు
- స్మార్ట్‌మీటర్లు



- బ్యాటరీలు
- పడవలు



- పివిసి ఉత్పత్తులు

**తగ్గేవి**




- ఔషధాలు
- మొబైల్‌ఫోన్లు



- ఇవిలు
- దిగుమతి కార్లు



- దిగుమతి బస్సులు



- బొమ్మల విడిభాగాలు

# సీమలో ప్రతి ఎకరాకు నీరు

### 2047 నాటికి పేదల రైతు రాష్ట్రమే లక్ష్యం
### ప్రజల కోసం వాట్సప్ గవర్నెన్స్
### నాడు ఐటి, నేడు ఎఐ రంగాలకు చేయూత: సిఎం చంద్రబాబు



శనివారం కడప జిల్లాలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త బ్యూరో కడప ఫిబ్రవరి 1:** మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. గోదావరి - గనకచర్ల ద్వారా గోదావరి జలాలు తరలించి రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. సీమలో ఎన్టీఆర్ ప్రాజెక్టులు ప్రారంభిస్తే ఆయన ముందుకు తీసుకెళ్లినట్లు సిఎం చెప్పారు. రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులతో ముఖాముఖి నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, తాము అధికారంలో ఉండి ఉనింటే హంద్రీనీవా నీటిని ఈ ప్రాంతానికి అందిందిఉండేవారమన్నారు. త్వరలోనే శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు టెండర్లు పిలిచి హంద్రీనీవా పూర్తి చేస్తామన్నారు. 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకుని పది లక్షల కోట్లు అప్పు మిగిల్చారని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. వర్క్‌ఫ్రం హోంతో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని, భవిష్యత్తులో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ ఇచ్చి అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని, ఫలితంగానే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఆక్సిజన్ ఇచ్చినట్లు అయిందని అభిప్రాయపడ్డారు. పోలవరం నిర్మాణానికి 12వేలకోట్లు మంజూరు చేయగా అమరావతి, విశాఖ, కొప్పర్తి, >>2

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఐపిఎస్ అధికారి ఎబివి



**విజయవాడ. ఫిబ్రవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ కాలాన్ని సైతం క్రమబద్ధీకరిస్తూ జనవరి 28వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన సస్పెన్షన్ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా వైఎస్సార్సీపీ హయాంలో ఏబీవీపై రెండు దఫాలుగా జగన్ సర్కార్ సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. 2020 ఫిబ్రవరి 2వ >>2



## పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో
# 5,936 కోట్లు

**విజయవాడ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో ఈసారి 5 వేల 936 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం అంచనా సవరణకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టు 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేందుకు సవరించిన అంచనాల మేరకు రూ.30,436.95 కోట్లతో నిర్మాణానికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో తన బడ్జెట్ ప్రసంగం సందర్భంలో ప్రకటించారు.

అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీకి మరో 54 కోట్ల రూపాయలు కేటాయింపులు చేశారు. పోలవరం సవరించిన అంచనాలు రూ. 30,436.95 కోట్లకు ఆమోదం తెలిపారు. పోలవరం బ్యాలన్స్ గ్రాంట్ 12,157.53 కోట్ల రూపాయలుగా కేంద్రం తెలిపింది. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.5936 కోట్లు కేటాయించినట్లు వివరించింది. గతేడాది కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12 వేల కోట్లు కేటాయించింది. పోలవరం ప్రాజెక్ట్‌ను 2028నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ కు మరిన్ని నిధులను కేటాయించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు కేటాయింపు కేంద్ర బడ్జెట్‌లో విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయింపు రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 >>2

మీరు తీసుకునే సముచిత నిర్ణయము
ఆనందకరమైన మీ భవిష్యత్తుకు భద్రత కల్పిస్తుంది
ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది



ఎల్ఐసి వారి
నివేశ్ ప్లస్
UIN: 512L317V02 | Plan No: 749
యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ అయిన ఎల్ఐసి వారి నివేశ్ ప్లస్‌లో వన్ టైమ్ చెల్లింపుతో నేడే పెట్టుబడిపెట్టండి.

✔ లైఫ్ రిస్క్ కవర్ మరియు కార్పస్ వృద్ధి నుంచి బెనిఫిట్‌ని మీరు ఎంచుకున్న 4 ఫండ్స్‌లో పెట్టుబడిపెట్టడం జరుగుతుంది
గ్రోత్ ఫండ్ | బ్యాలెన్స్‌డ్ ఫండ్ | సెక్యూర్డ్ ఫండ్ | బాండ్ ఫండ్
✔ బీమా సొమ్ము మరియు పెట్టుబడి ఫండ్ రకాన్ని ఎంచుకునే సదుపాయం ✔ గ్యారంటీడ్ అడిషన్‌లు లభిస్తాయి
✔ నిలిపివేత చార్జీలు లేకుండా 5 సంవత్సరాల తరువాత పాలసీని సరెండర్ చేయవచ్చు

నాన్-పార్, లింక్డ్, లైఫ్, ఇండివిజువల్ సేవింగ్స్ ప్లాన్
మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి
వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి
డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/P1/2024-25/41/Tel

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ లేదా దాని అధికారులు బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడిపెట్టడం, మొత్తాలను రిఫండ్ చేయడం లాంటి పనులు చేపట్టరు. ఇలాంటి ఫోన్ కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.
మారుతుండే లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌లు సంప్రదాయ బీమా ప్రోడక్ట్‌ల కంటే భిన్నంగా ఉంటాయి మరియు నష్టాంశాలకు లోబడి ఉంటాయి.
లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీల్లో చెల్లించిన ప్రీమియం కింద అందించబడే యాన్యుటీ, క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌తో ముడిపడివున్న పెట్టుబడి రిస్కులకు లోబడి ఉంటుంది. ఫండ్ పనితీరు మరియు క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌ని ప్రభావితం చేస్తున్న అంశాలపై ఆధారపడి యూనిట్‌ల ఎన్ఎవిలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు మరియు ఇన్షూర్డ్ (అతను/ఆమె) తన నిర్ణయాలకు తానే బాధ్యత వహించవలసి ఉంటుంది.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేది జీవిత బీమా కంపెనీ పేరు మాత్రమే మరియు నివేశ్ ప్లస్ అనేది లింక్డ్ ఇన్సూరెన్స్ కాంట్రాక్టు పేరు మాత్రమే మరియు కాంట్రాక్టు నాణ్యతను, దాని వృద్ధి అవకాశాలను లేదా రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.
ఈ కాంట్రాక్టు కింద అందించబడుతున్నవివిధ ఫండ్‌లు ఆయా ఫండ్‌ల పేర్లు మాత్రమే మరియు ఈ ప్లాన్‌ల నాణ్యతను, వాటి వృద్ధి అవకాశాలను మరియు రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.

02-02pg2exHMNWJQE.qxd:02-02pg2exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1





బడ్జెట్ సందర్భంగా శనివారం ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము



శనివారం పాట్నాలోని ఓ టివి షోరూంలో బడ్జెట్ ప్రసంగాన్ని వీక్షిస్తున్న ప్రజలు

## ఎపి ప్రభుత్వ సలహాదారుగా మాజీ డిజిపి ఆర్పీ ఠాగూర్

**విజయవాడ.ఫిబ్రవరి 1.ప్రభాతవార్తప్రతినిధి.:**ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మాజీ డీజీపీ రామప్రవేశ్ ఠాగూర్(ఆర్పీ ఠాగూర్) నియమితులయ్యారు.ఆ మేరకు ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖా ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జార చేసారు.ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా ఠాకూర్ విధులు నిర్వహిస్తారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆర్పీ ఠాగూర్ డీజీపీగా పని చేసారు.2018 జూన్ వరకు ఆయన ఏసీబీ డీజీగా వ్యహరించారు.ఆ సమయంలో డీజీపీగా పనిచేస్తున్న మాలకొండయ్య పదవి విరమణ చేయడంతో ఆ స్ధానంలో ఠాగూర్‌ను డీజీపీగా చంద్రబాబు నియమించారు. జగన్ ప్రభుత్వంలోను ఆయన ఆర్టీసీ ఎండిగాను పని చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 02-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
చవితి ఉ.9.15
ఉత్తరాభాద్ర రా.12.51
వర్జ్యం : ఉ.11.28 - 12.57
దు.సా.4.36 - 5.22
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.32-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పుణ్యక్షేత్రాల సందర్శనం. ఉద్యోగాలలో ఆకస్మిక మార్పులు పొందుతారు. వ్యాపార వృత్తిలో లాభాలు.

**వృషభం :**కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనయోగం. ఆకస్మిక ధనలాభం.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం. ప్రయాణాలు.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**సింహం:** విలువైన పత్రాలు పోగొట్టుకుంటారు. బంధువుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** ప్రముఖుల సలహాలు పొందుతారు. ఆకస్మిక ధన, వస్తు, లాభాలు పొందుతారు. ఇంటాబయటా అనుకూలం.

**తుల :** దైవదర్శనాలు.వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. మిత్రుల కలయిక. వాహనాల కొనుగోలు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు ఏర్పడతాయి. శుభవార్తలు వింటారు. బంధువుల కలయిక.

**ధనుస్సు:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. రుణాలు చేస్తారు. జీవిత భాగస్వామి నుండి సాయం అందుతుంది.

**మకరం:** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**కుంభం:** కొన్ని సమస్యలు చికాకు కలిగిస్తాయి. ఆరోగ్యం మందగిస్తుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం :**క్రయ విక్రయాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. ఖర్చులు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బడ్జెట్ ప్రభావంతో పెరిగేవి.. తగ్గేవి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోపలురాయితీలు, ప్రోత్సాహకాలు ఉండటంతో మార్కెట్లపై ప్రభావంపడుతోంది. దీనితో కొన్ని రకాల వస్తువులధరలు పెరగడం, మరికొన్ని ఉత్పత్తులదరలు తగ్గడం వంటివి సూచిస్తున్నాయి. వచ్చే ఏప్రిల్‌నుంచి ఈ ధరల్లోప్రభావం కనిపిస్తుందని అంచనా. ధరలు పెరిగే వాటిలో ఇంటరాక్టివ్‌ఫ్లాట్‌ప్యానెల్ డిస్‌ప్లేపై సుంకం 10 నుంచి 20 శాతానికి పెంచారు. దీనితో టివిలధరలు పెరుగుతాయి. దేశీయ టెక్స్‌టైల్ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు అల్లికలుదుస్తులపైక స్టమ్స్ సుంకాన్ని పదినుంచి 20శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే కొవ్వొత్తులు, విలాసమైన పడవలపైనా సుంకాలుపెరిగాయి. పీవీసి ఉత్పత్తుల అంటే పాలి వినైల్‌క్లోరైడ్ ఉత్పత్తులు ఉంటాయి. దిగుమతిచేసుకునే పాదరక్షలు, స్మార్ట్‌మీటర్లుసోలార్ బ్యాటరీలధరలు కూడా పెరిగే అవకాశం ఉంది.

**ధరలు తగ్గే ఉత్పత్తుల్లో..**

కేన్సర్ దీర్ఘకాల వ్యాధులనునయంచేసే 36 రకాల ఔషధాలనుబేసిక్ కస్టమ్స్ డ్యూటీనుంచి పూర్తిగా మినహాయించారు. దీనితో ఈమందులధరలు దిగిరానున్నాయి. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో ఉపయోగించే ఓపెన్‌సెల్స్, ఇతరపరికరాల బేసిక్‌కస్టమ్స్ సుంకాన్ని ఐదుశాతానికి తగ్గించారు. కోబాల్ట్‌పౌడర్, లిథియం అయాన్‌బ్యాటరీ తక్కు, లెడ్, జింక్ సహా 12 రకాల క్రిటికల్‌మినరల్స్‌ను కస్టమ్స్‌సుంకంనుంచి మినహాయించారు. ఈవీబ్యాటరీ తయారీలో ఉపయోగించే 35 రకాల ముడిపదార్థాలు, మొబైల్‌ఫోన్ తయారీ బ్యాటరీలో వినియోగించే 28 అదనపు పరికరాలను పన్నుమినహాయింపు జాబితాలోచేర్చారు. దీనితో ఈవీలు, మొబైల్స్‌ధరలు తగ్గుతాయి. వెట్‌బ్లూ లెదర్‌ను కస్టమ్స్‌సుంకంనుంచి మినహాయించారు. లెదర్ బూట్లు, బెల్ట్‌లు,జాకెట్లధరలు తగ్గుతాయి. శీతలీకరించిన చేపలముక్కలపై కస్టమ్స్‌స ఉంకం 30నుంచి ఐదుశాతానికి తగ్గించారు. నిర్మాణరంగంలో ఉపయోగించే పాలరాయి, ట్రావర్టిన్ వంటివాటిపై కస్టమ్స్ సుంకం 40 శాతం నుంచి 20శాతానికి తగ్గించారు. ముడిగ్రానైట్ ముక్కల గ్రానైట్‌పై సుంకాన్ని 40 నుంచి 20 శాతానికి కుదించారు.ఆహారపదార్థాలు శీతలపానీయాల ఉత్పత్తిలో వినియోగించే సింథటిక్ ఫ్లేవరింగ్ ఉత్పత్తులపై సుంకం 100నుంచి 20శాతానికి తగ్గించారు. దిగుమతిచేసకుఉనే ఖరీదైన కార్లు, ఖరీదైన మోటారుసైకిళ్లు, దిగుమతిచేసకునే వ్యాన్లు, బస్సులు, 1600 సిసిసామర్థ్యం ఉన్న బైకులు, ఎలక్ట్రానిక్ బొమ్మల విడిభాగాలు,ఆ భరణాలు స్వర్ణకారుల ఉత్పత్తులకు ధరలు తగ్గుతాయి.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఐపిఎస్ అధికారి ఎబివి

>> తేదీ నుంచి 2022 ఫిబ్రవరి 7వ తేదీ వరకూ మొదటి సారి, రెండో విడతలో 2022 జూన్ 28 తేదీ నుంచి 2024 మే 30 తేదీ వరకూ మరోసారి సస్పెన్షన్ వేటు వేసింది. ఇటీవలే ఏబీవీపై నమోదైన అభియోగాలను సైతం ప్రభుత్వం ఎత్తివేసింది. ఏబీవీపై నమోదైన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని, విచారణను వెనక్కు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఏబీవీ ఉద్యోగ విరమణ చేయటంతో, గత ప్రభుత్వంలో జరిగిన రెండు విడతల సస్పెన్షన్ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్ కాలంలో ఏబీవీకి చెల్లించాల్సిన వేతనాన్ని, అలవెన్సులను చెల్లించనుంది. సస్పెన్షన్ వేటు పడకపోతే ఎంత సొమ్ము ఇవ్వాలో ఆ మేరకు ఏబీవీకి ప్రభుత్వం చెల్లించనుంది. కాగా ఏబీ వెంకటేశ్వరరావుని గత ప్రభుత్వం సస్పెన్షన్‌లో ఉంచిన విషయం తెలిసిందే. గత ఏడాది మే 31వ తేదీన ఏబీవీ పదవీ విరమణ చేశారు. అదే రోజు ఉదయమే సర్వీస్‌లోకి తీసుకోవడం గమనార్హం. దీంతో ఏబీవీ విధుల్లో చేరడం, సాయంత్రానికి పదవీ విరమణ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏబీవీపై ఉన్న అభియోగాలను ఎత్తివేయడంతోపాటు సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరించింది. తాజాగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కీలక పోస్టింగ్ ఇచ్చింది.

## రూపాయిరాక. పోక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేవపెట్టిన బడ్జెట్‌లో ప్రతి రూపాయి ఎలా రాబడి వస్తుందని ప్రతి రూపాయి ఎలా వ్యయం అవుతుందన్న వివరాలను ఆర్థికశాఖ అధికారులు చూపించారు. రూపాయి రాకపరంగా ప్రతి రూపాయిలో ఆదాయపన్ను 22 పైసలు, ఎక్సైజ్‌సుంకం ఐదు పైసలు, అప్పులు, ఆస్తులు 24పైసలు, పన్నేతర ఆదాయం తొమ్మిది పైసలు,మూలధన రసీదులరూపంలో ఒకపైసా, కస్టమ్స్ ఆదాయవనరులు నాలుగు పైసలు, కార్పొరేషన్ ట్యాక్స్ 17 పైసలు, జీఎస్టీ ఇతర పన్నుల రూపంలో 18 పైసలు సమకూరుతుందని అంచనావేసారు.

ఇక రూపాయి పోక పరంగా చూస్తే పింఛన్లకోసం ప్రతి రూపాయిలో నాలుగు పైసలు, వడ్డీ చెల్లింపులకు 20 పైసలు ఖర్చవుతోంది. కేంద్రపథకాలపై 16 పైసలు,ప్రధాన సబ్సిడీలకోసం ఆరుపైసలు, రక్షణరంగంలో ఎనిమిది పైసలు, రాష్ట్రాలకు తిరిగి చెల్లించే పన్నులు 22 పైసలు, ఆర్థిక సంఘానికి చెల్లింపులు ఎనిమిది పైసలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు 8 పైసలు, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలపై 8 పైసలు ఖర్చులుంటాయని బడ్జెట్‌లో పొందుపరిచారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## మరో 8 మంది మావోయిస్టులు హతం

**చర్ల : ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులకు వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే.. బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా 202 సిఆర్‌పిఎఫ్ 222 బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో శనివారం ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపొయారు.కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలకు భారీగా ఆయుధాలు లభ్యం అయ్యాయి. ఇన్సాస్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్లు సహ అనేక ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఇంకా అడపాదడపా ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు సమాచారం.

# ప్రజానుకూల ప్రగతిశీల బడ్జెట్

## కేంద్ర ఆర్థిక ప్రణాళికను స్వాగతిస్తున్నా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 1.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఏపీకి ప్రాధాన్యతను కల్పించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు ఫైనాన్స్‌మినిస్టర్ నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర బడ్జెట్ 2025ను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామమని తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు. ప్రజా అనుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను ఇవాళ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని అన్నారు.మహిళలు, పేదలు, యువత రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారన్న సీఎం, రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు వైపు కీలక అడుగులు సూచిస్తోందని తెలిపారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కి ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆర్థిక అసమానతలు, పేదరికం నిర్మూలన, స్థిరమైన ఆర్థిక వృద్ధిని పెంచడం ద్వారా ఉపాధి కల్పన వంటి ప్రధాన సవాళ్లను పరిష్కరించే ప్రయత్నం స్వాగతించదగినదని అభిప్రాయపడ్డారు. సామాన్యులు, రైతుల అంచనాలు కొంత మేరకు నెరవేరాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలమైన అంశాలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, సామాన్యుల ఆదాయానికి దోహదపడే తయారీ రంగాన్ని నెలకొల్పేందుకు మన రాష్ట్రానికి భారీ ఆర్థిక ప్రోత్సాహం లభించేలా బడ్జెట్ ఉందని తెలిపారు. ఉపాధి కల్పనకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ ఆర్థిక ఏకీకరణ, ద్రవ్యోల్బణం సవాళ్లను అధిగమించడానికి ఒక ప్రారంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు..మహిళలు, పేదలు, యువత రైతుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చారని అన్నారు. రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు వైపు కీలక అడుగులు సూచిస్తోందని చెప్పారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు గానూ కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# వికసిత్ భారత్ వైపు నడిపించే బడ్జెట్

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ సమ్మిళిత అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.. 2047 నాటికి మనం అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలిపేందుకు వికసిత్ భారత్ విజన్ ను ప్రకటించారు. ఆయన బాటలో 2025- 26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉందని ఆయన అన్నారు.శనివారం కేంద్ర బడ్జెట్‌పై పవన్ కల్యాణ్ తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. రాజకీయ అవసరాల కంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం అన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇదే కనిపించింది. రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడం వల్ల సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుంది. అదే విధంగా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆ వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోంది. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయి. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

**కేంద్ర బడ్జెట్ రైతు పక్షపాత ప్రభుత్వమని రుజువు చేసింది - మంత్రి అచ్చెన్నాయుడు**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఋజువయ్యిందని వ్యవసాయ మంత్రి అచ్చెంనాయుడు వ్యాఖ్యానించారు. ఈ రోజు ప్రతిపాదించిన రూ.50,65,345 కోట్లుబడ్జెట్ లో వ్యవసాయ రంగానికి రూ, 1,71,437 కోట్లను కేటాయించి వ్యవసాయ రంగ కేంద్రీకృత బడ్జెట్‌గా నిలిచి రైతుల మన్నలను పొందిందని తెలిపార.

# సీమలో ప్రతి ఎకరాకు నీరు

>> ఓర్వకల్లు పారిశ్రామిక వాడల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో ఐటిశాఖ మంత్రి ఆలోచనల నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్ అని, దీని ద్వారా పౌరులకు 161 రకాల సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో వంట చేసేందుకు తన తల్లి పడ్డ కష్టం ఏ ఆడబిడ్డకు రాకూడదన్న లక్ష్యంతోనే దీపం పథకం పెట్టి గ్యాస్ అందించామన్నారు. ప్రస్తుతం మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని, అంతేకాకుండా త్వరలోనే తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం అందించే నిధులతో కలిపి 20 వేలు రైతు భరోసా అందిస్తామన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా 4.50లక్షల మందికి ఉద్యోగ అవకాశం లభిస్తుందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగం విస్తరించేందుకు పెద్దపీట వేశానని, అప్పుడు ఐటి అంటే పెద్దగా తెలియకపోగా తనను ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ప్రస్తుతం అమెరికన్స్ తలసరి ఆదాయం 60వేల డాలర్లు ఉంటే అక్కడి మన తెలుగువారి తలసరి ఆదాయం 1.20 లక్షల డాలర్లగా ఉంది. అందుకు మనం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల జీతభత్యాలతో పాటు ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నామని, పింఛన్లు ఇవ్వడంలో దేశంలోనే ఏపి అగ్రగామిగా ఉందని తెలిపారు. ప్రతి నెలా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకోసం ఏడాదికి 32వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఒకవైపు ఐటి మరోవైపు వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. సీమలో ఉద్యాన పంటలు విరివిగా సాగు చేస్తున్నారని, పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఇంచార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్, జెసి రాజేంద్రన్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో 5,936 కోట్లు

>> కోట్లు కేటాయింపు రాష్ట్రంలో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు కేటాయింపు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు మద్దతుగా రూ.375 కోట్లు కేటాయింపు, రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు కేటాయింపు. ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఏపీకి సంబంధించి ఇతర రంగాలకు కేటాయింపుపై ఆర్థిక ప్రణాళికలో ప్రస్తావన రాలేదు పార్లమెంటులో బడ్జెట్ ప్రసంగం ఆరంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్"దేశమంటే మట్టికాదు.. దేశమంటే మనుష్యులోయి" అన్న తెలుగు అభ్యుదయ కవి గురజాడ అప్పారావు రచించిన జాతీయ గీతం "దేశమును ప్రేమించమన్న" లోని చరణాలను ప్రస్తావించారు.అన్ని వర్గాల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగ పాఠంలో ప్రస్తావించారు.

# మధ్యతరగతిపై పన్నీటిజల్లు

>> నిధుల సమీకరణ రుణాలరూపంలో మొత్తం 14.82 లక్షలకోట్లు వస్తాయని అంచనావేసింది. ఇకమూలధన వ్యయం చూసేనత జిడిపిలో 3.1శాతంగా ఉంది. అంటే 11.21 లక్షలకోట్లుగా ఉంది. ఈ కేటాయింపులు అత్యధికంగామౌలికవనరుల రంగానికే కేటాయించడంవల్ల ఉపాధి మరింత వేగంగా వృద్ధిచెందుతుందని కేంద్రం భావిస్తోంది. కాగా బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణరంగానికి ప్రాదాన్యతను పెంచారు. 4.92 లక్షలకోట్లుకేటాయించగా ఆ తర్వాత గ్రామీణాభివృద్ధి కోసం 2.67 లక్షలకోట్లు కేటాయించారు. ఇక వ్యవసాయం అనుబంధ రంగాలకు మొత్తం 1.71 లక్షలకోట్లకుపైగా కేటాయింపులు జరపడంతో ఎక్కువగా ఈసారి బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలతోపాటుగ్రామీణాభివృద్ధికి కూడా ఎక్కువప్రాధాన్యతనిచ్చినట్లయింది. అంతేకాకుండా బడ్జెట్‌లో క్లీన్‌టెక్‌మిషన్‌కింద సోలార్, ఈవీ, బ్యాటరీపరిశ్రమలకు ప్రోత్సాహం ప్రకటించారు. పరిశ్రమలకోసం నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్‌మిషన్, రూ.30వేల పరిమితితో పట్టణ పేదలకోసంయుపిఐ లింక్డ్ క్రెడిట్‌కార్డులు, వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్తమెడికల్‌సీట్లు, అన్ని జిల్లాల్లో డేకేర్ క్యాన్సర్ సెంటర్లు ఐదేళ్ల వ్యవధిలో వడ్డీలేని రుణాలు, జల్‌జీవన్‌మిషన్‌కింద 15కోట్లమందికి రక్షిత మంచినీరు వంటివి అందించినట్లు నిర్మలా సీతారామన్‌ప్రకటించారు. రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలతో ఒప్పందంద్వారా నూరుశాతం నల్లాలు, పీఎం ఆరోగ్యయోజనకింద గిగ్‌వర్కర్లకోసం హెల్త్‌కార్డులు, 8 కోట్లమందిచిన్నారులు, కోటిమంది బాలింతలకోసం అంగన్వాడీ 2.0 దేశవ్యాప్తంగా 50 వేలపాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, పప్పుధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధిపథకం, బీహార్‌లో మఖానాబోర్డు ఏర్పాటు, కంది మినుములు, మసూర్‌లకొనుగోలుకు కేంద్రం సంసిద్ధత, పండ్లు కూరగాయలకోసం ప్రత్యేకపథకం, కిసాన్‌క్రెడిట్‌కార్డుల రుణపరిమితి మూడునుంచి ఐదులక్షలకు పెంపు, ధన్‌ధాన్యయోజన కార్యక్రమం తొలిసారిగా ప్రవేశం, వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం వంటివి కల్పించారు. గోదాములు నీటిపారుదల రుణసౌకర్యాల కల్పనకు 1.7 కోట్లగ్రామీణ రైతులకు లబ్ధి. ఎంఎస్‌ఎంఇలకిచ్చేరుణాలు రూ.5కోట్లనుంచి రూ.10 కోట్లకుపెంపు, స్టార్టప్‌లకు రూ.10 కోట్లనుంచి రూ.20 కోట్లకుపెంపు, బొమ్మల తయారీకి ప్రత్యేకపథకం. అధికోత్పత్తి వంగడాలకు ప్రత్యేక జాతీయ మిషన్ ఇక రాష్ట్రాలకు 1.5 లక్షలకోట్ల రుణాలు, 50 ఏళ్లకు వడ్డీరహిత రుణాలు, వంటివి ప్రకటించడంపట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.



## బడ్జెట్ వేళ పద్మశ్రీ అవార్డు గ్రహీత గిఫ్ట్‌గా ఇచ్చిన చీరెలో నిర్మలాసీతారామన్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఇవాళ లోక్‌సభకు సమర్పించారు. ఆమె బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదో సారి కావడం విశేషం. ఇక పార్లమెంట్‌లో ఆమె చేసే ప్రసంగాలే కాదు సందర్భానుసారంగా ఆమె ధరించే వస్త్రాలు కూడా అందరినీ ఆకర్షిస్తాయి. ప్రతి యేడు ఈ ప్రత్యేక సందర్భంలో సమావేశాలకు నిరాడంబరంగా హాజరయ్యే కేంద్ర మంత్రి ఈ యేడాది కూడా అదే తీరును అనుసరించారు. ఈసారి కూడా నిర్మలమ్మ చీర ఎంపికలో తన మార్క్‌ను చూపించారు. యేటా బడ్జెట్ రోజున ధరించే చీరల విషయంలో ఏదో ఒక ప్రత్యేకత ఉండేలా చూసుకుంటారు. ఇక స్వతహాగా చేనేత చీరలను ఇష్టపడే ఆమె 2019లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి బడ్జెట్ సమావేశాలకు ఆమె చేనేత చీరనే ధరిస్తూ వస్తున్నారు. ఈసారి కూడా ఆమె ఇదే సంప్రదాయాన్ని అనుసరించారు. బంగారు అంచుతో ఉన్న గోధుమరంగు చీర, ఎరుపు బ్లౌజ్‌తో మెరిశారు. ఈ చీర పద్మశ్రీ అవార్డు గ్రహీత దులారీ దేవి కానుకగా ఇచ్చినట్లు తెలిసింది. బీహార్‌లోని మధుబనికి వెళ్లినప్పుడు ఆ చీరను నిర్మలకు గిఫ్ట్‌గా ఇచ్చారట. ఈ చీరను దులారీనే స్వయంగా డిజైన్ చేయడం విశేషం. అంతేకాదు బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ఈ చీరను ధరించాలని ఆమె నిర్మలమ్మన కోరారు. దీంతో ఆమె కోరిక మేరకే ఆ స్పెషల్ శారీని ఇవాళ ధరించినట్లు తెలిపారు.

# రూ.12 లక్షల దాకా నోటాక్స్

>> రూ.12.75 లక్షలవరకూ ఒకనకరూపాయి కూడా పన్ను కట్టనవసరంలేదన్నారు కొత్తపన్ను విధానంలో శ్లాబులను కూడా సవరించారు. 12 లక్షలవరకూ పన్నులు చెల్లించనవసరం లేదంటూనే శ్లాబుల్లో వేరుగాచూపించారు. రూ.4 లక్షలవరకూ ఎలాంటి పన్నులు లేవు. అదే రూ.4 లక్షలనుంచి రూ.8 లక్షలవరకూ ఆదాయంపై 5శాతం పన్ను వర్తిస్తుందని చెపుతున్నారు. దీనితో అందరికీ అయోమయం కలుగుతోంది. కొత్తపన్ను విధానంలో పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి మినహాయింపులుండవు. ఒక ఏడాదిలో వచ్చే స్థూల ఆదాయంపై పన్ను చెల్లించాలి. ఒక ఉద్యోగి వేతనం ఏడాదికి రూ.12.75 లక్షలు అనుకుంటే అందులోప్రామాణిక తగ్గింపు రూ.75 వేలు తొలగిస్తారు.అప్పుడు 12 లక్షలను పన్ను ఆదాయంగా పరిగణిస్తారు. ఈపరిమితివరకూ వర్తించే పన్నును ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87ఎ కింద రిబేట్‌ను మినహాయిస్తారు. అంటే మాఫీచేసినట్లే. తాజా బడ్జెట్‌లో ఈరిబేట్‌ను రూ.60వేలుగా నిర్ణయించారు. అందువల్ల వేతన జీవులు రూ.12.75 లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించాల్సిన పనిలేదు. అయితే స్థూల ఆదాయం 12.75 లక్షలనుంచి ఒక్కరూపాయి దాటినా ఈ రిబేటు వర్తించదు. పన్నుశ్లాబులప్రకారం పన్నులుచెల్లించాలి. ప్రస్తుత కొత్తపన్ను విదానంలో ట్యాక్స్ వర్తించని ఆదాయం రూ.7.75 లక్షలుగా (ప్రామాణిక తగ్గింపు రూ.75వేలతోకలిపి) ఉంది. సెక్షన్ 87ఏ కింద రిబేట్ రూ.25వేలుగా ఉంది. ఇక రూ.12 లక్షల ఆదాయంపై పన్ను లెక్కింపును సులభంగా అర్థంచేసుకోడానికి చూస్తే వ్యక్తి ఆదాయం రూ.12.75 లక్షలుగా భావిస్తే రూ.75 వేలుప్రామాణికతగ్గింపుమినహాయిస్తే ఆదాయం 12 లక్షలవుతుంది. శ్లాబ్‌ప్రకారంపన్నులు వేస్తే రూ.60వేలవరకూ చెల్లించాలి. అంటే నాలుగులక్షలను మినహాయించి 4నుంచి 8 లక్షలవరకూ ఐదుశాతం అంటే 20 వేలు, 8-12 లక్షలు పదిశాతం అంటే 40 వేలు, అంటే మొత్తం రూ.60వేలు వాస్తవానికి పన్ను చెల్లించాలి. సెక్షన్ 87ఏకింద రిబేట్‌మినహాయిస్తే పన్ను చెల్లింపు సున్నా అవుతుంది.

ఇపుడు కొత్తపనున్నవిధానంలో ఈ మార్పులవల్ల రూ.12 లక్షల ఆదాయం ఉన్నవారికి రూ.80వేల మేర ఆదాయపు పన్ను లబ్దిచేకూరుతుందని ఆర్థికమంత్రి తెలిపారు. రూ.18 లక్షల ఆదాయం ఉన్నవారికైతే రూ.70వేలవరకూ మేలు జరుగుతుంది. అదే రూ.25 లక్షల ఆదాయం వున్నవారికి సవరించిన శ్లాబుల ప్రకారం సుమారు రూ.1.10 లక్షలుమేలుచేకూరుతుందని, దీనివల్లప్రత్యక్ష పన్ను వసూళ్లరూపంలో లక్షకోట్లరూపాయలు, పరోక్షపన్నుల రూపంలో రూ.2600 కోట్లుప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. అయితే ఈసవరించినపనున్నశ్లాబులు 2025-26 సంవత్సరానికి వర్తిస్తాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 పాతపన్ను విధానం ప్రకారమే పన్నులుచెల్లించాల్సి ఉంటుంది. సవరించినపన్ను శ్లాబులను బేరీజువేస్తే ఈ విధంగా ఉన్నాయి.

### 2024-2025 పన్నుశ్లాబ్ రేట్‌లు

| | |
|---|---|
| రూ.03 లక్షలవరకూ | నిల్ |
| రూ.3నుంచి రూ.7 లక్షలవరకూ | 5% |
| రూ.7 లక్షలనుంచి రూ.10 లక్షలవరకూ | 10% |
| రూ.10లక్షలనుంచి రూ.12 లక్షలవరకూ | 15% |
| రూ.12 లక్షలనుంచి రూ.15 లక్షలవరకూ | 20% |
| రూ.15 లక్షలు ఆపైబడిన మొత్తానికి | 30% |

సాలుసరి ఆదాయం రూ.7 లక్షలకు మించకుండా ఉంటే రూ.25వేలు పన్ను రిబేటు వర్తిస్తున్నది.

### 2025-2026 పన్ను శ్లాబులు

| | |
|---|---|
| రూ.4 లక్షలవరకూ | నిల్ |
| రూ.4 లక్షలనుంచి రూ.8 లక్షలవరకూ | 5% |
| రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలవరకూ | 10% |
| రూ.12 లక్షలనుంచి రూ.16 లక్షలవరకూ | 15% |
| రూ.20 లక్షలనుంచి రూ.24లక్షలవరకూ | 25% |
| రూ.24 లక్షలు ఆపైబడిన మొత్తానికి | 30% |

2-02Pg3exHMNWJQE.qxd:2-02Pg3exHMNWJQE.qxd 1/1/02 5:58 AM Page 1



# రాయలసీమను రతనాల సీమగా చేస్తా



## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

### అన్నమయ్య జిల్లా సంబేపల్లిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ అనంతరం ప్రజావేదికలో ప్రసంగం

**రాయచోటి జనవరి 1 ప్రభాతవార్త** రాయలసీమను రతనాల సీమగా.మారుస్తామని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చి.. రాష్ట్రంలో.ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి చేస్తాం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లే మండల కేంద్రమైన సంబేపల్లే గ్రామంలో.. లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్ళి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ మొన్ని పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేధిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఐటి భవనం నిర్మించేందుకు, సాఫ్ట్ వేర్ రంగానికి తాను చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రస్తుతం అమెరికా తలసరి ఆదాయం కన్నా మన తెలుగు యువత రెండు శాతం అధికంగా ఉందంటే.. ఐటి ఉద్యోగాల వల్లనే అన్నారు. ప్రస్తుతం గ్రామీణ యువతకు సైతం అత్యంత సులభతరంగా ఆదాయ వనరుగా మారిన "వర్క్ ఫ్రమ్ హోమ్" ను కాస్తా వర్క్ "ఫ్రమ్ నైబర్ హోమ్" విధానాన్ని అమలులోకి తీసుకోస్తమన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ నగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు సంబేపల్లే మండలంలోని స్థానికుల మనోభావాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానిని నాంది పలికిన మన రాస్త్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషి ఫలితంగానే రాష్షంలో సాఫ్ట్ వేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందుతోందని రాష్ట్ర రాజధానిలో మరిన్ని ఐటి కంపెనీలు వచ్చే అవకాశాలను వున్నాయని రానున్న రోజుల్లో ఐటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర యువతకు మరిన్ని ఐటి ఉద్యోగ అవకాశాలు అందుతాయని పలువురు ఐటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ ఐదేళ్లలో రాజధాని అభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదని ఐటి యువత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతంలో కూరగాయలు సాగుచేసే రైతులు అధికంగా వున్నారని.. అయితే ప్రతి ఏడాది పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఖచ్చితంగా మద్దతు ధరను ప్రతి పంటకు అందిస్తామన్నారు. ఐటి రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటు పడుతోందని, సాఫ్ట్ వేరే రంగం ద్వారా వర్క్ ఫ్రేమ్ హోమ్ విధానంలో ఎంతో మంది గ్రామీణ యువతకి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. రాయలసీమలో ఉద్యానపంటలకు పుట్టినిల్లుగా మారిందని, అది మన రాయలసీమ జిల్లాల ప్రధాన ఆదయవనరుగా మార్చుకోవాలన్నారు. మరోవైపు ఐటి నైపుణ్యంతో రాయలసీమ యువత రస్త్రానికి వన్నె తెస్తోందన్నారు. ఐటి, ఉద్యాన, వ్యవసాయ రంగాలను సమ్మిళితం చేసి రాయల సీమా ప్రాంతాన్ని రతనాల సీమాగా మరుస్తామన్నారు. ఇదేళ్లలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిందన్నారు. తీరి రాష్ట్రాన్ని 6 నెలల్లోనే సస్యశ్యామలం చేసుకోగలిగాం అంటే.. మీరిచ్చిన అవకాశమే అన్నారు. రాయలసీమలో ప్రధానంగా రాయచోటి నియోజకవర్గంలో ఊహించని విజయాన్ని అందించారన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు నీటి వనరును కల్పిస్తే.. ఇక్కడ బంగారు పంటలు పండుతాయన్నారు. ఆ దిశగా.. రాష్టంలో పెండింగా ప్రాజెక్టను పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. రాయలసీమకు నీరిచ్చిన నందమూరి తారక రామారావు రాయలసీమను రతనాల సీమాగా మార్చే దిశగా అడుగులేశారని...అదే బాటలో ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ గ్లోబల్ సిటీగా ప్రసిద్ధి గాంచిందంటే అందుకు నాంది పలికినది అప్పటి మన ప్రభుత్వమే అని ప్రపంచమే చెబుతుందన్నారు. ప్రస్తుతం రాస్త్ర రాజధాని అమరావతికి కూడా ప్రపంచ స్థాయి గుర్తింపును తీసుకు వస్తామన్నారు. మన ఇంటిమీదనే సోలార్ పవర్ ను ఉత్పత్తి చేసే దిశగా అడుగులేస్తున్నాం అన్నారు. పేదల సేవలో జిల్లా కలెక్టర్ల మొదలు.. గ్రామ కార్యదర్శుల వరకు క్షేత్ర స్థాయిలో సేవలు అందిస్తున్నారన్నారు. గుడ్ గవర్నెన్స్ లో భాగంగా.. వాట్సాప్ ద్వారా.పౌర సేవలను అందించే సరళమైన సదుపాయాన్ని కల్పించామన్నారు. ఉచిత వంట గ్యాసు, నిరంతర సోలార్ పవర్ సదుపాయాలను అందించడంతో పాటు.. పెన్షన్ల మొత్తాన్ని పెంచి 1వ తేదీనే పంపిణీ వంటి చేస్తున్నామన్నారు. అధికరంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులను ఆచరణలోకి తెచ్చామన్నారు. నా ప్రజల నమ్మకాన్ని నేను ఎప్పుడూ ఒమ్ము చేయనని చెబుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాం.. అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాం. వాటిని ఆచరించి.. ఫలితాలను అనుభవించాల్సి బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. చెప్పినట్లుగానే.. మన ప్రభుత్వం వచ్చాక విశాఖకు రైల్వే జోన్ తీసుకువచ్చిన ఘనత మనదే అన్నారు.రాష్ట్రంలో ప్రధానంగా సంపద సృష్టించాలి, తలసరి ఆదాయాన్ని పెంపొందించాలి అన్నారు. 2047 నాటికి దేశ ఆదాయంలో 12 శాతం అధికంతో.. 58 శాతం ఆదాయ రేటును పెంచేలా ప్రణాళికలు, చర్యలు చేపట్టామన్నారు.ప్రస్తుతం 64 లక్షల మందికి పెన్షన్ల మొత్తాన్ని పెంచామంటే పేదవారిపై మన ప్రభుత్వానికి వున్న బాద్యత, విశ్వాసాన్ని తెలుపుతోందన్నారు. వంటింటి మహిళలకు దేశంలో మొట్టమొదటి సారిగా దీపం పథకం ద్వారా గ్యాసు సిలిండర్ సదుపాయాన్ని, దీపం2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను అందించిన ఘనత మనదే అన్నారు. దాదాపు 28 రకాల పెద ప్రజలకు ఆర్థిక భరోసాను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకుంటున్నామన్నారు. వర్క్ ఫ్రమ్ హోం విధానంతో ఐటి యువత ఇంటివద్దనే వుంటూ తల్లిదండ్రులు, కుటుంబ బాధ్యతలను చేపడుతున్నారన్నారు, గత అయిదేళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో.. ఈ 6 నెలల్లో అన్నీ ఇబ్బందులను తొలగించే మార్గదర్శకాలను సృష్టించామన్నారు. తెలివితేటలతో పనిచేస్తే.. ఏదయినా సాధ్యం అని.. అమలాపురం కంటే అనంతపురం ఆధాయాన్ని పెంచగలిగామన్నారు. రాయలసీమలో ప్రతి ఏకరాకు నీరందించి సస్యమమలం చేసేందుకు నా శాయశక్తుల కృషి చేస్తొన్నారు.

# తిరుమల సమాచారం

## అనుక్షణం అప్రమత్తంగా వ్యవహారించండి

### - బూందీపోటులో భక్తిభావంతో విధులు నిర్వహించాలి
### - పరకామణిలో కరెన్సీలెక్కింపుపై చైర్మన్ నాయుడు



**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాత వార్త ప్రతినిధి:** వడ్డీ కాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడులుగా హుండీకి సమర్పించుకునే కానుకల విభజన,లెక్కింపు ప్రక్రియలో పరకామణి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆదేశించారు. ఇక్కడ పరకామణిభవనంలో సిసిటివి నిఘా, భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆయన సూచించారు. చిన్నపాటి పొరబాట్లు కూడా జరగకుండా చూడాలని అన్నారు. శనివారం ఉదయం తిరుమలలోని అధునాతన పరకామణిభవనాన్ని ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇక్కడ కానుకలుగా వచ్చిన నాణేలు, నోట్లు, బంగారు,వెండి, విదేశీ కరెన్సీ ఇతర కానుకల విభజన చేసే తీరును గమనించారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని తనిఖీ చేసే విధానంపై ఆరా తీశారు. పరకామణి భవనంలో నిరంతరాయంగా సిసిటివి నిఘా ఉండాలన్నారు. భక్తులు ఎంతో విశ్వాసంతో, భక్తితో దేవునికి సమర్పించుకున్న కానుకలు దేవుని సేవకే వినియోగించేలా సార్థకం కావాలన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, పరకామణి సిబ్బంది పాల్గొన్నారు. తిరుమలలోని బూందీపోటులో ఇటీవల అధునాతన పరికరాలు ఏర్పాటు చేయడంతో,పోటులో పరిస్థితులను తెలుసుకునేందుకు ఛైర్మన్ బిఆర్‌నాయుడు తనిఖీ చేశారు. అక్కడ బూందీతయారీ, నెయ్యివినియోగం, పిండిమిక్సింగ్, ముడిపదార్థాలు పోటుకు తరలించే విషయం. పోటు సిబ్బంది భక్తితో, విశ్వాసంతో బూందీతయారీలో నిమగ్నంకావాలని సూచించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తతో ఉండాలని అధికారులను ఆదేశించారు. లడ్డూ వితరణశాలలోని కౌంటర్లను ఆయన తనిఖీ చేసి, ఇండియన్‌బ్యాంకు లడ్డూకౌంటర్‌లో లడ్డూబరువును తూకంవేసి పరిశీలించారు. లడ్డూలను విక్రయించే విషయంలో భక్తులకు సేవలందించాలని సూచించారు.

## ఎల్లుండి మినీబ్రహ్మోత్సవం

### - ఒకేరోజు ఏడువాహానాలపై మలయప్పకటాక్షం
### - రథసప్తమికి భక్తులకు సకల సౌకర్యాలు

**తిరుమల.ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాసం సప్తమితిధి 4వతేదీ మంగళవారం ఒకేరోజు ఉదయం నుండి రాత్రి వరకు ఏడు వాహనాలపై మలయప్పస్వామి దర్శనమివ్వనున్నారు. రథసప్తమి వేడుకలకు అశేష సంఖ్యలో 3లక్షలమంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉంది. నాలుగు మాఢవీధుల్లో విశాలంగా గ్యాలరీలు, జర్మన్‌షెడ్లు సిద్దం చేశారు. భద్రత పరంగా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం ఏర్పాటు చేస్తున్నారు. మాఢ వీధుల్లో గ్యాలరీల్లోనికి భక్తులను అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు సాఫీగా ఉండేలా ఏర్పాటు జరిగింది. భక్తులకు వసతి, పార్కింగ్ చక్కగా ఏర్పాట్లు చేశారు. అన్ని ప్రత్యేక దర్శనాలు ,ఆర్జితసేవలు రద్దయ్యాయి. 4న ఉదయం 5.30గంటలకు తొలి వాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. గంటకో వాహనం వరుసగా తొమ్మిదివాహానాలపై మలయప్పస్వామి భక్తులను కటాక్షిస్తారు. ఉదయం 5.30 గంటలకు తొలివాహనంగా సూర్యప్రభ వాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9 గంటల నుండి 10గంటల వరకు చిన్నశేష వాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నాన మహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహానం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహానం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహానసేవ నిర్వహిస్తారు.

## ఆంధ్ర క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరంలో జరిగిన రంజీ ట్రోఫీలో రాజస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో అద్భుతమైన విజయం సొంతం చేసుకున్న ఆంధ్ర క్రికెట్ జట్టును ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. ఈ మేరకు ఏసీఏ అధ్యక్షుడు ఎంపికేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర క్రికెట్ జట్టు సాధించిన ఈ అద్భుత విజయం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. ఈ ఏడాది ఆరంభాన్ని గెలుపుతో ప్రారంభించటం చాలా ఆనందంగా వుందన్నారు జట్టులోని ప్రతి ఒక్కరూ అద్భుతమైన తమ ప్రతిభ చూపించటంతో పాటు కృషి, నిబద్ధత ఈ విజయానికి కీలక కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ జట్టుకు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. అలాగే ఈ మ్యాచ్‌లో విశేష ప్రతిభ కనబరిచి రెండు ఇన్నింగ్స్ లో కలిపి పది వికెట్స్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన త్రిపురాణ విజయ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆంధ్ర క్రికెట్ జట్టు తమ సత్తా చాటుతూ విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఏసీఏ అధ్యక్షుడు ఎంపికేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.

## కేటాయింపులు ఆశించినట్లు లేకపోయినా ఆమోదకరంగానే ఉన్నాయి: రాష్ట్ర చాంబర్స్ నిపుణులు

**విజయవాడ, ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ - 2025-26 ఏపీ విషయంలో ఆశించిన స్థాయిలో సంతృప్తికరంగా లేనప్పటికి, మొత్తమ్మీద అందరికి ఆమోద్యకరంగాను. హర్షదాయకంగా ఉందని వాణిజ్య,వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు చెందిన ప్రముఖులు అభిప్రాయపడ్డారు.ఏపీ చాంబర్స్ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయా వర్గాల ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ, "ఇది ఒక పురోగామి బడ్జెట్. దేశీయ వినిమయం తగ్గిన నేపథ్యంలో, దానిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఆర్థిక వ్యవస్థను నడిపించే ప్రధాన 56 రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారున్నారు. మధ్య తరగతికి ఊరట "కొత్త ఆదాయపు పన్ను స్లాబ్స్ ను స్వాగతిస్తున్నామన్నారు. పన్ను మినహాయింపు ..12 లక్షలకు పెంచినందుకు మేము సంతోషిస్తున్నాం. ఇది మద్దతు అర్హులైన మధ్య తరగతి ప్రజలకు మేలు చేస్తుంది. వినిమయ శక్తి పెరగడం ద్వారా ఆర్థిక వ్యవస్థ కూడా అభివృద్ధి చెందుతుంది."

క్రెడిట్ గ్యారంటీ కవరేజ్ ..10 కోట్ల నుండి ..20 కోట్లకు పెంచారు. మైక్రో ఎస్ఎంఇల కోసం రూ. 5 లక్షల పరిమితి గల ప్రత్యేక క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు10,000 కోట్ల నిధులను ఏర్పాటు చేశారు. ఫుట్‌వేర్ లెదర్ పరిశ్రమకు ప్రత్యేక పథకం ప్రకటించడంతో 22 లక్షల ఉద్యోగ అవకాశాలు రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేకంగా ఏ విధమైన ప్రణాళికలు ప్రకటించలేదు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక కేటాయింపును ప్రకటించాల్సింది.ఆంధ్రప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్ రంగంలో రెండో స్థానంలో ఉంది. లాంటి జాతీయ స్థాయి సంస్థను ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా కోరుతున్నాం, కానీ దీనిపై ప్రకటన లేదు. అలాగే కొబ్బరి, అరటి మామిడి బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించాం, కానీ దీనిపై కూడా స్పందన లేదు. ఇది కొంత నిరాశను కలిగిస్తోంది.ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్.వి. స్వామిమాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా 50 ప్రధాన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించడం మంచి పరిణామం. హోం స్టే వ్యాపారాలను ప్రోత్సహించేందుకు ముద్రా రుణాలను అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయ వైద్య పర్యాటకాన్ని పోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోంది. మోడిఫైడ్ ఉడాన్ పథకం కింద 120 కొత్త గమ్యస్థానాలనుదేశవ్యాప్తంగా కనెక్ట్ చేయడం పర్యాటక రంగ అభివృద్ధికి దోహదం చేస్తుంది.ఏపీ సూక్ష్మ,చిన్న,మధ్యతరహా ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బయన వెంకటరావు మాట్లాడుతూ, "ఎంఎస్ఎంఇల ఎగుమతులను ప్రోత్సహించడమే ఈ బడ్జెట్ ప్రధాన లక్ష్యంగా ఉంది. క్రెడిట్ గ్యారంటీ కవరేజ్‌ను రూ. 10 కోట్ల నుండి రూ. 20 కోట్లకు పెంచడం అభినందనీయమన్నారు.ఆహార ప్రాసెసింగ్ మిరప ఎగుమతులకు మేలు

ఆల్ ఇండియా చిల్లీస్ ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు వి. శంభశివ రావుమాట్లాడుతూ, "ఆహార ప్రాసెసింగ్ మిరప రంగాలకు కేంద్రం ప్రోత్సాహకాలు అందించిందని చెప్పవచ్చు. దీనివల్ల విలువ ఆధారిత ఉత్పత్తులు పెరిగి ఎగుమతులు పెరుగుతాయి."

కుశలవా ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎ.ఆర్.కె. చౌదరి మాట్లాడుతూ, "12 కొత్త క్రిటికల్ మినరల్స్ ను బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు జాబితాలో చేర్చడం, విద్యుత్ వాహనాల ఉత్పత్తికి మినహాయింపులు ఇవ్వడం, నగర అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఆటోమొబైల్ రంగానికి ఉపశమనం కలిగిస్తాయి."

పన్ను సరళీకరణకు శుభపరిణామన్నారు.విజయవాడ చాప్టర్ ఛైర్మన్ నిట్టా రవి కిషోర్ మాట్లాడుతూ, "పన్ను విధానాన్ని సరళీకరించే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ట్యాక్స్ స్ట్రక్చర్‌ను సమర్థవంతంగా పునర్వ్యవస్థీకరించడం సత్కార్యం. ఏపీ చాంబర్స్ కోశాధికారి ఎస్. అక్కయ్య నాయుడుమాట్లాడుతూ, "మధ్య తరగతిని దృష్టిలో ఉంచుకుని ఆదాయపు పన్ను మినహాయింపును.12 లక్షలకు పెంచారు. ఇది వినియోగ దారుల చేతుల్లో డబ్బు పెరగడానికి దోహదం చేస్తుంది. పన్ను చెల్లింపుదారులకు ఐటీ రిటర్న్లు దాఖలు చేసేందుకు అదనపు సమయం ఇచ్చారు. ఇప్పుడు 2 ఏళ్ల స్థానంలో 4 ఏళ్ల వరకు అప్‌డేటెడ్ ఐటీ రిటర్న్లు ఫైల్ చేసుకోవచ్చునన్నారు.

## ఐర్లాండ్ రోడ్డు ప్రమాదంలో జగ్గయ్యపేట విద్యార్థి దుర్మరణం



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భార్గవ (ఫైల్‌ఫొటో)

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉన్నత చదువు పూర్తిచేసి మరి కొద్ది రోజుల్లో ఉద్యోగంలో చేరి జీవిత గమనానికి రాచబాటను తీర్చి దిద్దుకున్న యువకులు రెప్పపాటులో జరిగిన ప్రమాదం కారణంగా ప్రాణాలు కోల్పోయి కన్నవారికి, తోడబుట్టిన వారికి జీవిత కాల దుఃఖాన్ని మిగిల్చారు. ఉన్నత చదువుతో ఉన్నత ఉద్యోగం సాధించి విజేయుడిగా తిరిగి భారతదేశానికి భార్గవ్ వస్తాడని, మంచి కబురు చెపుతాడని నిరీక్షిస్తున్న కుటుంబానికి అందిన మరణ సమాచారం హతాసుల్నిచేసింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గంర్రాయి గ్రామానికి చెందిన రైతు చిట్టూరి సాయిబాబు పెద్ద కుమారుడు భార్గవ్ (25), పల్నాడు జిల్లా రొంపిచర్ల పడమటిపాలేనికి చెందిన చెరుకూరి సురేష్ (26) కారు చెట్టుకు ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే కన్నుమూశారు. సేకరించిన సమాచారం ప్రకారం ఐర్లండ్‌లో మంచు కురుస్తున్న సందర్భంలో కారులో నలుగురు స్నేహితులు ప్రయాణిస్తుండగా కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనటంతో ఈప్రమాదం జరిగింది. శుక్రవారం జరిగిన ఈప్రమాదంలో మీ కుమారుడు భార్గవ్ మృతి చెందాడని చిట్టూరి సాయిబాబుకు సమాచారం అందింది. సౌత్‌ఈస్ట్ టెక్నోలాజికల్ విశ్వవిద్యాలయంలో భార్గవ్ చదువుతున్నాడు. మరోక మృతుడు సురేష్ గత ఏడాది ఎంఎస్ చదివేందుకు ఐర్లాండ్ వెళ్ళాడు. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు యువకులు చికిత్స పొందుతూ విషమ పరిస్థితిలోవున్నట్లు సమాచారం. ప్రమాదం గురించి తెలుసుకున్న ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## దుర్గమ్మ ఆలయంలో మెరుగైన తాగునీటి వసతి




**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంకు దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ ప్రాంగణమంతా తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. ఇఓ కె రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు కూ ్యలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, తదితర అన్ని ప్రాంతాల్లోను నూతనంగా శనివారం శుద్ధిచేసిన తాగునీటి వసతిని శాశ్వత రీతిలో మొత్తం 15 పాయింట్లలో నూతనంగా కల్పిం చారు. అలాగే అక్కడ ఎటువంటి శానిటేషన్ ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకపైపులను ఏర్పాటు చేసి డ్రైనేజిలకు అనుసంధానించడం ద్వారా పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకున్నారు. ఈనెల 3వ తేదీన శ్రీపంచమి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో సరస్వతి యాగం నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా శ్రీమహాసరస్వతి దేవిగా దర్శనమిచ్చే దుర్గమ్మవారి దర్శనంతో పాటు శ్రీ సరస్వతి దేవి యాగంలో వుంచి పూజించిన కలం, శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదాలను ఉచితంగా ఉదయం 6 నుండి సాయంత్రం 7 వరు అందిస్తామని ఇఓ తెలిపారు.విద్యార్థులు ఆయా పాఠశాల మరియు కళాశాలల వారి గుర్తింపుకార్డులను తీసుకుని , యూనిఫాంలో రావాలన్నారు.

## సూర్యనమస్కారాలతో రథసప్తమికి శ్రీకారం

### - ఆకర్షణగా నిలవనున్న హెలికాప్టర్ టూరిజం, లేజర్‌షో

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** ఆరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి జయంతి వేడుకలు రథసప్తమి సందర్భంగా మూడు రోజుల పాటు కన్నుల పండుగగా జరగనున్నాయి. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. తొలిరోజు ఆదివారం ఉదయం 6 గంటలకు సామూహిక నమస్కారాలతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. తొలిసారిగా హెలికాప్టర్ టూరిజం అందుబాటులోకి తెచ్చారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డచ్ బిల్డింగ్, కలెక్టర్ కార్యాలయం దగ్గర హెలికాప్టర్ రైడ్ ఉంటుంది. గ్రామీణ క్రీడాపోటీలు ఉదయం 10 గంటలకు ఎన్‌టిఆర్ మున్సిపల్ గ్రౌండ్స్ నందు ప్రారంభమవుతాయి. వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, కర్రసాము, సంగిడీలు, ఉలవల బస్తా లిఫ్టింగ్, పిల్లిమొగ్గలు వంటి పోటీలు నిర్వహిస్తారు. శోభాయాత్ర మధ్యాహ్నం 2.30 గంటలకు డే అండ్ నైట్ జంక్షన్ నుంచి అరసవిల్లి ప్రధాన ఆలయం వరకు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆర్ట్స్ కళాశాల మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఆరోహి స్కూల్ ఆఫ్ మ్యూజిక్, దుంపల ఈశ్వర్ బృందం, యామినీ కృష్ణ బృందం, పరిమళ బృందం, అనురాధ బృందం, లక్ష్మీ గణపతి శర్మ బృందం తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు. హైపర్ ఆది, ఫైమా, ఢీ భూమిక, రేలారే రేలా టీమ్, మిమిక్రీ ఆనంద్, జోష్ శివ, పిన్నీ సాంగ్ ఫేమ్ షన్ముఖ, సురేష్, రేష్మ, బాలాజీ వంటి ప్రముఖులు ధూంధాం కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆహుతులను అలరించేలా లేజర్ షో ఏర్పాటు చేశారు. ఆంధ్రరాష్ట్రంలో పేరుపొందిన నటీనటులతో పంచరత్నాలు పౌరాణిక నాటకములు ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఉచితంగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఫుడ్ కోర్టులు అందుబాటులో ఉంచారు. అందుబాటు ధరల్లోనే ఆహార పదార్థాలు లభించేలా చర్యలు తీసుకున్నారు. కోడి రామ్మూర్తి స్టేడియంలో పార్కింగ్, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించారు. ఈ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. ఆరసవిల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారి జయంతిని రాష్ట్ర పండుగగా చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రథసప్తమికి ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్రథసప్తమి రాష్ట్ర వేడుకల ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. సూర్య నమస్కారాలు నిర్వహించబోయే 80 అడుగుల రోడ్డు వద్ద ఏర్పాట్లు, అక్కడే పార్కింగ్ ఏర్పాట్లుపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎస్పీ సిహెచ్.వివేకానందతో చర్చించారు. పలు సూచనలు జారీ చేశారు. నగరంలో మిల్లు జంక్షన్ వద్ద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులు, పాలకొండ రోడ్డులో జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను శనివారం పరిశీలించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లును పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లలో ముఖ్యులు, తదితరులు కూర్చునేందుకు సిటింగ్ ఏర్పాట్లుపై జెసి, ఆర్డీఓలతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.సాయిప్రత్యూష, ఎం.కృష్ణమూర్తి, జిల్లా అధికారులు నగేష్, శ్రీనివాసరావు, త్రినాధస్వామి, సంప్రదాయం డైరెక్టర్ స్వాతి సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మూడు రోజుల పాటు జరిగే రథసప్తమి వేడుకలకు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, బందోబస్తు ఏర్పాట్లుపై జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి తుది పరిశీలన చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శనివారం ఉదయం పోలీస్ అధికారులతో అరసవిల్లి రథసప్తమి వేడుకల భద్రత, బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు.



NATA - 2025
ఆర్కిటెక్చర్‌లో నేషనల్ APTITUDE టెస్ట్

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్
ఆర్కిటెక్ట్స్ చట్టం 1972 క్రింద భారత ప్రభుత్వం యొక్క చట్టబద్ధమైన అథారిటీ

అతిముఖ్యమైన బహిరంగ ప్రకటన
NATA-2025 APTITUDE టెస్ట్
నిర్వర్తించడం గురించిన ప్రకటన

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (COA) ఈ సెషన్‌కు నమోదు చేసుకొన్న అభ్యర్థుల సంఖ్యను అనుసరించి మార్చి నుండి ప్రారంభించి జూన్ 2025కు (రెండు సెషన్స్‌లో) నిర్దేశించబడిన శుక్రవారాలు (మధ్యాహ్నం సెషన్‌లో) మరియు శనివారాలు, కౌన్సిల్‌చే ఆర్కిటెక్చర్‌లో జాతీయ స్థాయి Aptitude టెస్ట్ (NATA) 2025, నిర్వర్తించబడుతుందని ప్రకటించడానికి COA సంతోషిస్తోంది.

NATAకు హాజరవటానికి అర్హతా ప్రమాణ వివరాలు కలిగిన NATA-2025 బ్రోచర్, సిలబస్ మరియు రిజిస్ట్రేషన్, ఇతర ముఖ్య వివరాలతో సహా వెబ్‌సైట్స్ **www.nata.in** మరియు **www.coa.gov.in** పై అందుబాటులో ఉన్నాయి.

03.02.2025 నుండి NATA 2025 కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. 2025-2026లో COA ఆమోదం పొందిన ఆర్కిటెక్చరల్ సంస్థలలో 5-సంవత్సరాల B.Arch డిగ్రీ ప్రోగ్రాం యొక్క ఫస్ట్ ఇయర్‌లోకి ప్రవేశం తీసుకోవటానికి ఆసక్తి గల అభ్యర్థులు, NATA-2025 కొరకు వారు రిజిస్టర్ చేసుకోవలసి వుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

న్యూఢిల్లీ
తేది: 02.02.2025 రిజిస్ట్రార్

# మావోల ఖిల్లాపై తుపాకీ గురి

**ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో రెండు దశాబ్ధాలుగా అక్కడి ప్రభుత్వంతోపాటు సామాంతర పాలన సాగించిన మావో యిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. చత్తీస్‌గఢ్ లోని అబూజ్ మఢ్ ప్రాంతాన్ని సెఫ్ జోన్ మలుచుకొని మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. మావోయిస్టు అగ్ర నాయకత్వం ఈ ప్రాంతంలోనే ఉండి దేశ వ్యాప్తంగా తమ కార్యకలాపాలను సాగించింది.అబూజ్ మఢ్ ప్రాంతం గుగుల్ మ్యాప్ లో లేదంటే అతిశయోక్తి కాదు. నాలుగు సింగపూర్ లు కలిస్తే ఎంత భూ బాగం అయితే ఉంటుందో ఒక్క అబూజ్ మఢ్ ప్రాంతం ఒక్కటే అంత ఉంటుంది.అంతటి దట్టమైన దండకార ణ్యాన్ని మావోయిస్టులు షెల్టర్‌జోన్ గా మలు చుకున్నారు.నేడు అటువంటి ప్రాంతంలోకి భద్రతా బలగాలు దూసుకుపోతున్నాయి. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రోజురోజుకు తీవ్రమ వుతున్న మావో యిస్టు ఉద్యమాన్ని అణిచి వేసేందుకు క్రేంద్ర ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్టంలో కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ నడిస్తూ ముళ్లును ముళ్లుతోనే తియ్యాలని పెద్దలు చెప్పిన సామెతను బిజెపి ప్రభుత్వం అక్షరాల పాటించింది. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టులను అణిచి వేసేందుకు అప్పటి సిపిపి అధ్యక్షుడు దివంగత నేత మహేంద్ర కర్మ సృష్టించిన సల్వాజుడుం మిశ్రమ ఫలి తాలను ఎదుర్కొంది.మాజీ మావోయిస్టులు యువత ను మావోలపై సల్వాజుడుం పేరుతో యుద్దానికి దింపారు.అయితే సల్వాజుడుం వ్యవస్థ రాజ్యాంగానికి విరుద్ధం అని ఎటువంటి అనుభవం అర్హత లేని వారికి గన్నులు ఇచ్చి అడవులకు పంపడం వారు అటవి ప్రాంతంలో చేసిన కొన్ని వికృత చర్యల వలన కొందరు సుప్రీంకోర్టు ను ఆశ్రయించడంతో సల్వా జుడాన్ని బ్యాన్ చేసింది. సల్వాజుడుం సృష్టికర్త మహేంద్ర కర్మ ను మావోయిస్టులు మందుపాతర అమర్చి చంపివేసారు. ఈ ఘటనలో అప్పటి కేంద్ర మంత్రి ఒకరు ఉండటంతో దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో మా వోయిస్టుల పై కేంద్రంలో అధికారంలో ఉన్న అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధం విదించారు.తర్వాత అధికారంలోని వచ్చిన బిజెపి ప్రభుత్వం కూడా నిషేదాన్ని అమలు చేస్తూ మావోలను దేశ ద్రోహులుగా ప్రకటించారు.**

కోనూరు రుద్రకుమార్

**దే**శంలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలైన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒరిస్సా జార్ఖండ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మావోయిస్టు కట్టడికి అనేక రకాల చర్యలు చేపట్టింది. మావోయిజం నిర్మూలనకు ఉమ్మడి రాష్ట్రాలు సహాయ సహకారాలు అందిపుచ్చుకొంటు జాయింట్ ఆపరేషన్ చేపట్టి కొంతమేర సఫలీకృతం అయ్యారు. .కొన్ని రాష్ట్రాలలో మావోల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టినా ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, చత్తీస్‌గఢ్ మహరాష్ట్ర చత్తీస్‌గఢ్ సరి హద్దు ప్రాంతాలలో మావోయిస్టు ఉద్యమం ఉధృతంగా సాగుతుంది.ప్రధానంగా చత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని సేఫ్ జోన్ మలుచుకొని తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. చత్తీస్‌గఢ్ లో ప్రధా నంగా బీజాపూర్ సుకుమా దంతెవాడ నారాయణపూర్ కాంకేర్ జిల్లాలో మావోయిస్టు ఉణికి బాగా ఉన్నట్లు గుర్తించారు. రోజురోజుకు ఉధృతం అవుతున్న మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన సమయంలో మావోయిజం అంతం అవుతుందా అన్న సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నం అయ్యాయి.ఈ క్రమంలో చత్తీస్‌గఢ్ బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేంద్ర మరింత దూకుడు ప్రదర్శించి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ప్రతి మూడు కిలోమీటర్లు బేస్ క్యాంపులను నిర్మిం చింది.కూబింగ్ చేపట్టింది. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో గతంలో మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి లొంగిపొయి నవారిని సల్వాజుడుంలోను పనిచేసిన వారికి పోలీస్ శాఖలో ఉద్యోగాలు కల్పించి ప్రత్యేక శిక్షణ ఇచ్చి మావోయిస్టుల పై దాడులకు దింపారు.చత్తీస్‌గఢ్ ప్రధానంగా డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా మహిళా కమాండోలు బలగాలు ముఖ్యమైనవి మహరాష్ట్ర సి60 ఒరిస్సా స్పెషల్ ఫోర్స్ వంటివి ఈ కోవకు చెందినవి. వీరందరూ గతంలో మావోయిస్టు ఉద్యమంలో పనిచేసిన వారు కావడం గమనార్హం. అబూజ్ మఢ్ బస్తర్ ప్రాంతంపై వీరికి పట్టుఉండటంతోపాటు ముళ్లనుముళ్లతోనే తియ్యాలని మావోల పై యుద్దానికి వీరిని ఉసిగొల్పాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

మావోయిస్టులకు పట్టున్న బస్తర్ దండకారణ్యంలో అబూజ్ మడ్ అటవి ప్రాంతంపై తుపాకీ గురిపెట్టింది..మావోయిస్టు ప్రాభావిత ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని వారికి పట్టున్న ప్రాంతాలైన సిలిగేరు బాసగూడెం పువ్వర్తి కొండపల్లి కవురుగట్ట పామేడు ధర్మారం జీడిపల్లి ప్రాంతాలలో నూతన బేస్ క్యాంపులను నిర్మించింది.ఆయా క్యాంపుల ద్వారా నిత్యం కూబింగ్ చేపట్టింది.ఈ క్రమంలో అనేక సార్లు ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి.2024లో మావోయిస్టు ఉద్యమానికి గడ్డుకాలంగా చెప్పవచ్చు ఏడాది కాలంలో వరుసగా జరిగిన ఎన్ కౌంటర్లలో 280మంది వరకు మావోయిస్టులు మృతిచెం దారు.



మరో నాలుగు ఎనిమిదివందల మంది లొంగిపొగా 400 మంది వరకు అరెస్టు చేసారు.2025 లో ఇప్పటి వరకు 54 మంది మృతిచెందగా 100 మంది వరకు లొంగిపావడం జరిగింది.

**మృతుల్లో అగ్రనేతలు**

గడిచిన ఏడాది కాలంలో వివిధ ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందారు.మృతుల్లో కేంద్రకమిటీ సభ్యుడు చలపతి బాలన్న బాలకృష్ణ మనోజ్ చలపతి బార్యతో పాటు చత్తీస్‌గఢ్ కేడర్‌కి చెందిన అనేక మంది ఉన్నారు.అలాగే తెలంగాణకేడర్‌కి చెందిన మరికొంత మంది మావోయిస్టులు మృతి చెందారు. కరకగూడెం మండలంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీ చెందిన లచ్చన్న తో పాటు మరో ఆరుగులు మృతిచెందగా ములుగు జిల్లా ఏటూరునాగారం అటవి ప్రాంతంలో జరిగిన ఎదరుకాల్పుల్లో భూపాలపల్లి జిల్లా కేడర్‌కి చెందిన భద్రుతోపాటు మరో ముగ్గురు మృతిచెందారు. ఇటీవల పూజరికాంకేర్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 16మంది మావోయిస్టులు మృతిచెందగా అందులో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ ఉన్నట్లు మావోల పేరుతో లేఖ విడుదల కావడం వెనువెంటనే చత్తీస్‌గఢ్ పోలీసులు మృతిని ధృవీకరిండం సంచలనం కలిగించింది.ఈ క్రమంలో మూడు రోజుల తర్వాత దామోదర్ సేఫ్ అంటు సమాచారం అందటంతో ఊపిరిపీల్చుకున్నారు ఆయన అబిమానులు సానుభూతిపరులు.

**కొంపముంచుతున్న టెక్నాలజీ**

మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నడుంబిగించింది.మావోల స్థావరాలు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టింది.డ్రోన్లు రాడార్ సాటిలైట్ సిగ్నల్ వంటి అధునాతన టెక్నాలజీ ఉపయోగించి ఉణికిని పసిగట్టి దాడులకు దిగుతుంది. మారోవైపు కొరియర్ వ్యవస్థను పట్టుదిట్టం చెయ్యడం ఇంటిలిజెన్సీ సహకారంతో దాడులకు దిగుతూ మావోల కట్టడికి పూనుకుంది.గడిచిన ఏడాది కాలంపాటు మావోయిస్టుల భద్రతా బలగాలే పట్టుసాదించాయి.

**త్వరలో మావోయిస్టు రహిత ఇండియా చూస్తాం..**
**కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

2026 కల్లా మావోయిస్టు రహిత ఇండియా కూస్తాం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటిం చారు. అదే విధంగా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు డిజిపితో సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేస్తున్నారు.మరో ముందడుగు వేసి మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత హిడ్మా ఇలాకాలో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపును సందర్శించి భద్రతా బలగాలకు పోలీసు ఉన్నతాధికారులకు పలు సూచనలు చేది బలగాల్లో మనోధైర్యాన్ని కల్పించారు. చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఆ రాష్ట్ర హోం మంత్రి విజయ్ శర్మలు మావోయిస్టు నిర్మూలను కంకణం కట్టుకొని అణిచివేత మరింత ఊతం ఇస్తున్నారు.

**మనుగడపై మల్లగుల్లాలు**

దాదాపు రెండు దశాబ్ధాలుగా చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో ఎదురులేని శక్తిగా పాలించిన మావోయిస్టులకను నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు.మునుపెన్నడూ లేని విధంగా వందలాది ప్రత్యేక బలగాలు జరుపుతున్న దాడులతో కాలవికలం అవుతున్నారు.మావోయిస్టు ఉద్యమంలో మెరికల్లాంటి పిఎల్ జి ఏ బలగాలు భద్రతా బలగాల దాడులను తిప్పికొట్టలేకపొతున్నాయి.మారోవైపు బంకర్ల దాచిన ఆయుధ సంపత్తినీ ఆయుధ కర్మాగాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకుంటు పోతున్నాయి. నిత్యం జరుగుతున్న కూబింగ్ కొంత మంది ఆలోచనలో పడి స్వచ్ఛందంగా లొంగిపోతున్నట్లు తెలిసింది.బస్తర్ దండకారణ్యంలో జరుగుతున్నా దాడులను ఎదుర్కొనేందుకు మావోలు సవాలక్ష సవాళ్లను అదిగమించాల్సిన పరిస్థతి నెలకొంది.కాగా మావోయిస్టులపై భద్రతా బలగాలు జరిపిన దాడుల్లో మావోయిస్టులకు పెద్దగా నష్టం వాటిల్లడంలేదని గ్రామాలపై బలగాలు దాడులు జరిపి అనేకమంది అమాయక ఆదివాసీలను పొట్టిన పెట్టుకుంటున్నారని మావోల వాదన.

**ఖనిజ సంపదనను దోచుకునేందుకే**
**ఆదివాసీలపై దాడులు: మావోయిస్టులు**

చత్తీస్‌గఢ్ ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదివాసీలపై దాడులకు పాల్పడుతుందని మావోయిస్టు అంటున్నారు.అటవి సంపదపై ఆదివాసీలకు మాత్రమే హక్కుఉందని జల్ జంగల్ జమీన్ అనే నినాదంతోనే మావోయిస్టు ఉద్యమం నడుస్తుందని అడవుల నుండి ఆదివాసీలను వెల్లగొట్టే చర్యలు మానుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ కార్యకలాపాలను మేధావులు ప్రజలు విద్యార్థులు ప్రజా సంఘాలు ఖండించాలని పిలునిస్తున్నాయి.

**మావోయిజానికి అంతం లేదు**
**ఉద్యమ పంథా మార్పు ఆలోచనలో మావోయిస్టులు**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకుంటున్న విధంగా మావోయిస్టు ఉద్యమం అంతంకాదని మావోయిస్టు రహిత రాజ్యం ఉండబోదని మావోయిస్టు అగ్రనేతలు పలుమార్లు వెల్లడించిన దాఖలాలు ఉన్నాయి.భారతదేశంలో అటవి ప్రాంతం చాలచోట్ల అటవిప్రాంతం ఉందని ఒకప్పుడు నల్లమల నేడు చత్తీస్‌గఢ్ రేపు మరో అటవి ప్రాంతానికి మారే అవకాశం ఉంటుంది తప్ప ఉద్యమానికి వచ్చిన ఢోకా ఏం లేదు అన్నట్లు తెలిసింది.ఉద్యమాన్ని మరోచోటి మర్చే అలోచనలో కేంద్ర నాయకత్వం అలోచిస్తున్నట్లు తెలిసింది.కాగా చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నిత్యం జరుగుతున్న దాడులతో ఆ ప్రాంతంలో నివసించే ఆదివాసీల మనుగడ కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. ●

---

రాష్ట్రం
ఉత్తరప్రదేశ్

# విషాద 'సంగమం'

ఎ.వి.వి ప్రసాద్

**అ**దొక పూనకం, అదొక పరవశం, ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ వాతావరణాన్ని పరిశీలిస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. అటువంటి చోట హఠాత్తుగా ఊహించని విషాదం సంభవించింది. హరహరమహదేవ వంటి భగవన్నామ నినాదాలతో ప్రతిధ్వనిస్తున్న త్రివేణీ సంగమ ప్రాంతం అనుకోని విధంగా ఆర్తనాదాలు, హాహాకారాలతో హోరెత్తింది. అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి అటువంటి అటువంటి భీతావహ పరిస్థితి తలెత్తుతుందని ఎవరూ ఊహించలేకపోయారు. మౌన అమావాస్య (29,జనవరి) ఘడియలు ప్రారంభమవుతుండగా గంగలో మునిగితే సద్గతులు ప్రాపిస్తాయనే విశ్వాసం కొన్ని లక్షల మందిని ఒకేసారి 'సంగమ' ప్రాంతానికి తీసుకు వచ్చింది. అందరిలోను కనిపించని తొందర. రెండు వారాలుగా అంతా ప్రశాంతంగానే సాగుతోంది. సాధారణ భక్తులు, అసాధారణ వ్యక్తులు అంతా చాలా జాగ్రత్తగానే పుణ్యస్నానాలు చేసి వెళుతున్నారు. కనివినీ ఎరుగనంతటి భద్రతా ఏర్పాట్లు జరగడంతో అంతా సజావుగానే సాగుతోంది. అటువంటి దశలో గత బుధవారం తెల్లవారుఝామున అనూహ్యంగా ఈ ఘోరకలి సంభవించింది. ఎందరు మరణించారనే అంకెల్లో తేడాలున్నా కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోయారన్నది నిజం. దాదాపు 100 మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. భక్తుల రద్దీ లక్షల నుంచి కోట్లకు చేరేసరికి 'సంగమం' క్రిక్కిరిసిపోయింది. సువిశాల గంగాతీరమే అయినా అన్నికోట్లమంది ఒక్కచోటుకు చేరితేవారికి నిలువనీడ ఎక్కడ ఉంటుంది? పైగా తొక్కిసలాట జరిగేసరికి సాధారణ భక్తులు, అసాధారణయోగులు అనే తేడాలేకుండా'సంగమ' మంతా విశాదమయమై పోయింది. మౌని అమావాస్య సందర్భంగా 10కోట్లమంది భక్తులురావచ్చని అధికారులు అంచనా వేశారు గానీ అంతకంటె చాలా ఎక్కువే వచ్చినట్లుతెలుస్తోంది. మహాకుంభ్ గంగలో మునగాలన్న ఏకైక కాంక్షతో పిల్లలు, వృద్ధులను తీసుకుని అంతాతీరం చేరేసరికి తొక్కిసలాటకు ఆస్కారం కలిగింది. తెల్లవారకుండా స్నానం ముగించాలనే తొందరలో ఆ చీకటిలోనే ఒకరినొకరు తోసుకుంటూ నీటిలోకి వెళ్లారు. కొందరు కిందపడిపోయారు. కొందరు నీటిలో మునిగిపోయారు.ఎవరితలపై ఎవరుఎక్కారో తెలియని విషాదకరపరిస్థితి. పిల్లలు తప్పిపోయారు. వృద్ధులు కిందపడి లేవలేకపోయారు. అన్ని కోట్ల మంది అలా తొందరపడేసరికి అక్కడి పోలీసులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేశారు. ఒకరినో, పదిమందినో, వందమందినో అయితే అదుపు చేయగలరు కానీ లక్షలు, కోట్లమందికి ఒకే పూనకం ఒకేసారి వస్తే ఎవరాపగలరు?



తొక్కిసలాట దృశ్యం

కొందరు భక్తులు బారికేడ్లను విరగ్గొట్టి రెండోపక్కకి దూకడంతో, వారు లక్షల సంఖ్యలో ఉండటంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందని అధికారులు వాదిస్తున్నారు. అదికూడా నిజమేకావచ్చు. వివిఐపిలకు 'ప్రత్యేకం'గా ఏర్పాట్లు ఏమీలేవని అధికారులు అంటున్నా, వాస్తవానికి ఆ పరిస్థితిలేదు. వివిపి ఘాట్‌లు ప్రశాంతంగానే ఉన్నాయి. తొక్కసలాట జరిగినదంతా 'సాధారణ భక్తులు' నిండిపోయిన ప్రాంతంలోనే సంగమం ముఖద్వారంవద్ద పుణ్య స్నానాలు చేస్తే మరింత అధిక పుణ్యం వచ్చి స్వర్గంలో సీట్లు రిజర్వు అవుతాయనే ప్రచారం జరగడంవల్ల కాబోలు! ఈసాధారణ భక్తులందరు అక్కడికే తండోపతండాలుగా చేరడంతో తొక్కిసలాట కూడా అక్కడే జరిగింది. ఉత్తరదిశ నుంచి ప్రవహించే గంగానది, దక్షిణదిశ నుంచి వచ్చే యమునానది ఎక్కడైతే కలుస్తున్నాయో అదే 'సంగమ' ప్రదేశం. ఆ రెండింటిని అంతర్వాహినిగా ఉన్న సరస్వతీనది కలియడంతో 'త్రివేణిసంగమం'గా ఎప్పటినుంచో అందరి ఆదరణ పొందుతోంది. కుంభమేళా (12 సంవత్సరాలకు జరిగే పుష్కరాలు) అర్ధకుంభ మేళాలు ఎన్నోజరిగాయి. 12 కుంభమేళాలు అంటే 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహాకుంభ్‌మేళా కావడంతో దీనికి మరింత ప్రత్యేకత ఏర్పడింది. ముఖ్యంగా సాధుసన్యాసులు, నాగసాధువులు ఈ మహాకుంభమేళాలో ఎక్కువ హల్‌చల్ చేయడంతో భక్తుల ఒత్తిడి మరింత పెరిగింది. సాధువులు జరిపే ఊరేగింపులు మరో ప్రత్యేకఆకర్షణ. ఇటు స్నానాలు, అటు ఊరేగింపులను చూడటానికి, సాధువుల ఆశీస్సులు అందుకోవడానికి పరుగులెత్తే భక్తులతో రోజు అదేరద్దీ కనిపించినా మౌనిఅమావాస్య సందర్భంగా అది అనేకరెట్లు పెరిగిపోయింది. సాధువులపై హెలికాప్టర్ల నుంచి కురిపించే పూలవర్షంలో తాము కూడా చేరాలనే తపన భక్తులందరిలో రోజూ 'తొక్కిసలాట' పరిస్థితినే సృష్టిస్తున్నా గత బుధవారం మాత్రం ఊహించలేని స్థాయికి చేరింది. గత కుంభమేళాలో కూడా తొక్కిసలాట జరిగినా అది గంగాతీరంలోకాదు. మౌని అమావాస్య రోజునే ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. స్టేషన్‌లోని ఫుట్ ఓవర్‌బ్రిడ్జి కూలడంతో జరిగిన తొక్కిసలాటలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికిముందు 1986 లో జరిగిన కుంభమేళాలో 200మంది తొక్కిసలాటలోనే ప్రాణాలుకోల్పోగా, అంతకంటెముందు 1954 కుంభమేళాలో దాదాపు 800 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలన్నీ తొక్కిసలాటలే. అది తొక్కిసలాటలు జరిగే సందర్భం గనుక జాగ్రత్త చర్యలు మరింత సమర్థంగా తీసుకొని ఉంటే ఇంత ప్రాణనష్టం ఉండేదికాదనిపిస్తుంది.ఆధునిక సాంకేతిక సౌకర్యాలనేకం అందుబాటులోకివచ్చాయి గనుక మరింతమెరుగ్గా నిర్వహణ చేయవచ్చు. కొన్ని వేలకోట్లు నిర్వ హణకు ఖర్చు పెడుతున్నారు. తొక్కిసలాటలు జరుగకుండా చేయగలిగితే భక్తులు బొందితో కైలాసం చేరినట్లేఅనుకోవాలి. వసంతపంచమి,మాఘపౌర్ణమి, శివరాత్రిరాబోతున్నాయి. ఆమూడు సందర్భాలలో పుణ్యస్నానాలకోసం కోట్లమంది పోటీపడతారు.మరోసారి తొక్కిసలాట జరగకుండాఆదిత్యనాథ్ ప్రభుత్వం మరింత పటిష్టచర్యలు తీసుకోవడం చాలాఅవసరం. గత 18రోజుల్లో 3 అగ్ని ప్రమాదాలు సంగమప్రాంతంలో సంభవించాయి. ఇది కూడా కలవరపరిచే విషయమే మరి. ●

---

దేశం
సెర్బియా

# సంక్షోభం అంచున సెర్బియా

గన్ని మోహన్

**ఆ**గ్నేయ ఐరోపాదేశం సెర్బియాలో రాజకీయ సంక్షోభం ముదిరిపోతోంది. దీనికితోడు దేశంలో అవినీతి పెరిగిపోతోందన్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు పెరిగిపోయాయి. అధ్యక్షుడు అలెగ్జాండర్ వూసిక్ పాలనపైసర్వత్రా నిరసనలు పెరిగిపోయాయి. పొరుగుననే ఉన్న కొసావోతో కూడా ఉద్రిక్తతలు రెచ్చగొట్టేవిధంగా దేశాధ్యక్షుడు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు పెరిగిపోయాయి. ప్రాంతీయంగా అనిశ్చితి పెరిగిపోతోంది. జాతుల హింస కూడా రగులుకుంటుండటంతో సెర్బియా ప్రధానమంత్రిమిలియోస్ వ్యూసెవిక్ రాజీనామాచేయడంతో ఈ సంక్షోభం మరింత ముదిరిపోయింది. దేశంలోని ప్రధాన నగరం నోవిసాద్‌లో రైల్వేస్టేషన్ పైకప్పుకూలిపోవడం అందుకు కారణం అవినీతివల్లనే ఇలా నాసిరకం నిర్మాణం జరిగిందన్న నిరసనలతో దేశం అట్టుడికిపోతుండటంతో ప్రధాని రాజీనామాకు దారితీసింది. ముందు విద్యార్థులతో ప్రారంభం అయిన ఈ నిరసనలు రానురాను రైతులు, ఇతర అన్నివర్గాలుకూడా వచ్చిచేరాయి. రాజధాని బెల్‌గ్రేడ్‌లోని వీధులన్నింటినీ స్తంభింపచేసారు. ప్రస్తుత ప్రధాని ఒకప్పుడు నోవిసాద్ నగరానికి మేయర్‌గా వ్యవహరించిన వ్యక్తికావడం, దీనికితోడు దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ వూసిక్‌కు విధేయుడుగా కొనసాగుతుండటంతో రాజీనామా డిమాండ్‌కు తలొగ్గాల్సి వచ్చింది. అధ్యక్షుడు వూసిక్‌సైతం రాజీనామాచేయాలన్న డిమాండ్ మరోవైపు భారీగాపెరిగింది. 1968 తర్వాత మళ్లీ భారీ ఎత్తున జరిగిన నిరసన ప్రదర్శనలు దేశంలోరాజకీయ సంక్షోభానికి దారితీసాయి. ఫలితంగా పాలన మార్పిడి అనివార్యం అవుతోంది. ఆనాటి నిరసనలకే అప్పటి అధ్యక్షుడు స్లోబోదాన్ మిలోసెవిక్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అల్లర్లను అదుపుచేసేందుకు పోలీసులు వ్యవహరించిన తీరుతో 15మంది చనిపోయారు అనేకమంది తీవ్రగాయాలపాలయ్యారు. ఈ సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అధ్యక్షుడు, ప్రధాని రాజీనామాచేసి ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్ వచ్చింది. మేం దేశ రాజకీయాలను ప్రక్షానచేయాలని భావించడం లేదని అదికారపార్టీ మాపై ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలని, రాజ్యాంగ బద్ధం కాదని చెపుతున్నా మేం మాత్రం అవినీతిరహిత పాలన అందించే ప్రభుత్వాన్నే కోరుకుంటున్నట్లు అక్కడి విద్యార్థినేతలు చెపుతున్నారు. మొత్తం వ్యవస్థ ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. ఇందుకు గతంలోజరిగిన సంఘటనలను కూడా ప్రస్తావిస్తూ ఆనాటి ప్రధాన మంత్రి జోరాన్ డిండిక్‌ను 2003లో హత్య చేసిన ఉదంతాన్ని గుర్తుచేస్తున్నారు. పాశ్చాత్యదేశాలకు అనుకూలంగా ఉన్న సంస్కరణలు తీసుకురావడంతోపాటు వ్యవస్థీకృత నేరాలుకట్టడి, మాఫియాలను అంతం చేయాలన్న ప్రణాళికలతో ఆయనే అంతం అయ్యాడని ఆందోళనకారులు చెపుతున్నారు.అవినీతి క్రమేపీ మరింతగా పెరిగిపోతోందని, రాజకీయ జోక్యం మితిమీరిందని,



అలెగ్జాండర్ వూసిక్


అక్రమంగా ఎన్నికలుజరగడం, స్వతంత్రమీడియాపై లెక్కలేనన్ని ఆంక్షలు విధించడంతో ప్రభుత్వ వ్యతిరేకత నానాటికీ పెరిగిపోయింది. నిరసనలను అణిచివేసేందుకు ప్రభుత్వ మద్దతుదారులు విద్యార్థులపై దాడులుచేయడం, నిరసనప్రదర్శనల్లోకి ముసుగులుధరించిన ఆగంతకులు కార్లను పోనివ్వడం వంటి పనులతో ఉద్రిక్తత మరింతగా పెరిగిపోయింది. అధ్యక్షుడు వూసిక్ నేతలందరినీ పిలిచి బుజ్జగించాలని చూసినా వ్యవస్థ మొత్తం ప్రక్షాళన కావాల్సిందేనని ఆందోళనకారులు స్పష్టం చేయడంతో ప్రధాననగరాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న నేతలందరినీ వూసిక్ ప్రభుత్వం అరెస్టులు చేయిస్తోంది. ఒక్క అవినీతి వ్యతిరేక ఉద్యమం మాత్రమే మేం చేపట్టలేదని వ్యవస్థను మొత్తం ప్రక్షాళన చేయాలన్నదే తమ అభిమతమని చెపు తున్న సెర్బియా నేతల నిరంతర నిరసనలతో ఇపుడు ఈ యూరోప్ దేశం అట్టుడికిపోతోంది. 250 స్థానాలున్న జాతీయ అసెంబ్లీలో ఇపుడు అధికార పార్టీలోనే దేశాధ్యక్షుడిపై అసమ్మతి పెరుగుతోంది. కేవలం రైల్వేస్టేషన్ పైకప్పు కూలినందుకే కాదని అవినీతి పెరిగిందనడానికి మాత్రమే ఈ సంఘటన రుజువు చేసిందన్నారు. ఆనాడు మేయర్‌గా వ్యూసెవిక్ కొనసాగడం ఆపై అధ్యక్షుడు వూసిక్‌కు విధేయుడిగా మారడంతో సెర్బియా ప్రోగ్రెసివ్ పార్టీతరపున ప్రధానమంత్రికి ఎంపికయ్యారు. ఇపుడు విద్యార్థిరంగం నుంచి ఎగిసిన నిరసన ప్రదర్శనల్లో అన్ని వర్గాలు కూడా పాలుపంచుకోవడంతో ఇపుడు పాలక ప్రభుత్వానికి దిగిపోవాల్సిన అనివార్య పరిస్థితులు అలుముకున్నాయి. ఇపుడు అధ్యక్షుడు సామదానబేధ దండోపాయాలు ఉపయోగిస్తున్నా అవేమి ఫలించడంలేదనే చెప్పాలి. యుగోస్లేవియా, మాంటెనెగ్రోలతో కలిసి కింగ్‌డమ్ ఆఫ్ సెర్బియాగా కొనసాగిన ఈ దేశం రెండుదశాబ్దాల క్రితమే స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. కేవలం 67 లక్షలకు మించని జనాభా ఉన్న ఈ దేశ జిడిపి 191.6 బిలియన్ డాలర్లుగా ఉంది. తలసరిఆదాయం కూడా ప్రపంచంలో 67వర్యాంకుతోఉంది. 29,038 డాలర్లని నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. గతఏడాది డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో 47శాతం ఓట్ల మెజార్టీతో వూసిక్ అధ్యక్ష పదవిని చేపట్టారు. అయితే అంతర్జాతీయ ఎన్నికల పరిశీలక మిషన్‌మాత్రం అనేక తీవ్రస్థాయి అవకతవకలు జరిగాయని, ఓట్లు కొనుగోలు చేసారని, బ్యాలెట్ బాక్సులు ఎత్తు కెళ్లారన్న ఫిర్యాదులపై విచారణ జరపాలని, అందువల్ల ఈ ఎన్నికలను అంగీకరించబోమని వెల్లడించింది. 2012 నుంచి అధికారంలో ఉన్న ఎస్ఎన్ఎస్ పార్టీ మరోసారి అధికారం అడ్డదారిలో చేపట్టిందన్న విమర్శలు ఎక్కువయిపోయాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అయితే మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, మీడియా స్వేచ్ఛను తొక్కిపెడుతున్నారన్న ఆరోపణలు వూసిక్‌పై పెరిగాయి. ఈ పరిస్థితుల్లో సెర్బియా అధ్యక్షుడు వూసిక్ కార్యాచరణ ఎలా ఉంటుందన్నదే ఇపుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా నలుగుతోంది. ●

---

# కృష్ణాజల వివాదానికి ఏదీ పరిష్కారం?

బొల్లిముంత సాంబశివరావు

కృష్ణా నదీ జలాల పరిష్కార బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2ఈనెల 16న జరిపిన సమావేశంలో తెలంగాణ అధికారులు విభజన చట్టంసెక్షన్ 89, 1956 చట్టంలోని సెక్షన్ 3పైన ఒకేసారి విచారణ జరపాలని కోరగా, ఏపీ అధికారులు మాత్రం సెక్షన్ 89పై జరగాలని కోరారు. రెండు వాదనల తర్వాత ముందుగా సెక్షన్3పై వాదనలు వింటామని చెప్పి సమావేశాన్ని ఏప్రిల్19కి వాయిదా వేసింది. రెండు రాష్ట్రాల జలవివాదాల నేపథ్యంలో హైద్రాబాద్‌లో కృష్ణానది యాజమాన్య బోర్డురెండు రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జరిపింది. తెలంగాణ నీటిపారుదల అధికారులు 71శాతం తెలంగాణకు, 29శాతం ఏపీకి కేటాయింపులు చేయాలని కోరగా, ఏపీ నీటిపారుదల అధికారులు కృష్ణా ట్రిబ్యునల్ 1 కేటాయించిన విధంగా ఏపీ66శాతం, తెలంగాణకి 34శాతం కేటాయింపులు చేయాలని కోరారు. రెండు వాదనల తర్వాత నదీజలాల కేటాయింపు ట్రిబ్యునల్ 2 త్రిసభ్య కమిటీలో నిర్ణయించుకోవాల్సి ఉందని, అప్పటిదాకా ప్రస్తుతం అమల్లో ఉన్న 66:34 నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరుగుతాయని మేనేజ్‌మెంట్ బోర్డు పేర్కొంది. ప్రతిరాష్ట్రానికి నీటిపారుదల రంగం అత్యంత కీలకమైనది. దేశంలో ఉన్న ముఖ్యమైన నదులు అంతరాష్ట్ర స్వభావం కలిగినవి కావటంతో రాష్ట్రాల మధ్య నీటిపంపకంలో తగవులు ముందుకువస్తున్నాయి. వీటిని తీర్చవలసిన కేంద్ర ప్రభుత్వాలు, ఆ తగవులను పెంచుతున్నాయే తప్ప పరిష్కారం చేయటంలేదు. కృష్ణానదీ జలాల పంపకంలోమోడీ ప్రభుత్వం రాష్ట్రాల మధ్య నిత్యతగవులుగా మార్చింది. కేంద్రమంత్రి వర్గం తెలుగురాష్ట్రాల కృష్ణా నది నీటిపంపకాల వివాదాల పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్2కు మోడీ ప్రభుత్వం అప్పగించటం అందులోభాగమే. భారతదేశంలోని గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదుల తర్వాత కృష్ణానది పెద్దనది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుగా ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటిపంపకాల విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల మధ్య నీటిపంపకం కోసం ఆనాటి కేంద్రప్రభుత్వం 1969 ఏప్రిల్లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. దీనికి ఆర్ఎస్ బచావత్ అధ్యక్షులు కాగా,డి.ఎం బండారి, డి.ఎం సేను సభ్యులుగా ఉన్నారు. ఇదే బచావత్ ట్రిబ్యునల్‌లాగా ప్రచారం పొందింది. కృష్ణానదీ నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన చేసి, దాని అనుబంధ రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని 1973మేలో ప్రభుత్వానికి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక అందించింది. కేంద్రప్రభుత్వం మాత్రం 1976లో దాన్ని ప్రకటించింది. అదనంగా వచ్చేనీటిని కూడా దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్రకు 585, కర్ణాటకకు734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. నదిలో మిగులు జలాలను 330 టీఎంసీల అంచనా వేసి, అందులో 25శాతం మహారాష్ట్రకు, 50 శాతం కర్ణాటకకు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25శాతం పేర్కొంది. మిగులు జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే పార్లమెంట్ జోక్యం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. 1976 నాటికి మిగులు జలాల తీర్పును కేంద్రం ఆమోదించకపోవటంతో తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలపై హక్కు కల్పించారు. బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపిణీ గడువు ముగియటంతో, దాన్ని పొడిగించకుండా అది ఉండగానే, జస్టిస్ బ్రిజేష్ కుమార్ అధ్యక్షులుగా, జస్టిస్ఎస్పి శ్రీవాస్తవ, జస్టిస్ డికెసేత సభ్యులుగా 2004 ఏప్రిల్లో కొత్తట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. శ్రీవాస్తవ మరణించగా ఆయన స్థానంలో బిపి దాసును నియమించింది. దీనిపేరు కృష్ణావాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ 2. దీన్నే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అని పిలిచారు. ఈట్రిబ్యునల్ 2007 జూలైలో పని ప్రారంభించి, రెండు రాష్ట్రాల వాదనలు తర్వాత గత కేటాయింపులను కొనసాగిస్తూనే మిగులు జలాల కేటాయింపులు కూడా చేసింది. కర్ణాటక ఆల్మట్టి ఎత్తుప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వ్యతిరేకించి సుప్రీం కోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. 2014లో రాష్ట్రవిభజన జరిగిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నదీజలాల సమస్య ముందుకు వచ్చింది. నీటి కేటాయింపులలో అన్యాయం జరిగిందనే వాదనను తెలంగాణ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ముందునుంచి ఉన్న 811 టీఎంసీల నీటిలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు పంపకం చేయటం జరిగింది. ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. ఇంతకుముందు ట్రిబ్యునల్ తీర్పుల్లో తెలంగాణ లేదు కాబట్టి, దాని వాదన వినేందుకు కొత్త ట్రిబ్యునల్ కావాలని తెలంగాణ కోరుతున్నది. దానికోసం 2014లోకేంద్రానికి లేఖ రాసింది. కొత్తట్రిబ్యునల్ గురించి మాట్లాడకుండా కేంద్రం మాత్రం పాతట్రిబ్యునల్‌ను రెండు సంవత్సరాలను పొడిగించింది. తిరిగి కేటాయింపులు కొత్తగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి తగవులు పరిష్కరం కావటం ఇష్టంలేని కేంద్రప్రభుత్వం,వివాదం సుదీర్ఘకాలం కొనసాగేలా రెండు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణారివర్ మేనేజ్మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది.ఇది కేంద్రప్రభుత్వ మోసపూరితనిర్ణయం. కృష్ణానది జలాలు నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. వివాదాలు కూడా ఆ పరిధిలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన బోర్డులో నాలుగు రాష్ట్రాలుండాలి. మహారాష్ట్ర, కర్ణాటకను మేనేజ్మెంట్ బోర్డు నుంచి మినహాయించటమంటే, వాటిని వివాదం నుండి తప్పించటమే. తెలంగాణ, ఏపీలు వివాదంలో కూరుకుపోయేటట్లు చేయటమే. ఆచరణలో అదే జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య నీటితగవులు ప్రారంభమైనాయి. ఇదికేంద్ర ప్రభుత్వం సృష్టించినదే. కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కృష్ణా డెవలమెంట్ బోర్డును వ్యతిరేకించకపోవటం రెండురాష్ట్రాలు చేసిన తప్పిదం. కృష్ణారివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏర్పడినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవటంలో పూర్తిగా విఫలమైంది. అప్పుడప్పుడు సమావేశమై అవసరాలకు రెండురాష్ట్రాలకు ఎంతనీరు విడుదల చేయాలనే నిర్ణయాలు తప్పసమస్యల పరిష్కారంవైపు బోర్డువెల్లలేదు. బోర్డు ఏర్పాటు వలన రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయి. అనేకసార్లు రెండురాష్ట్రాల ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కృష్ణారివర్ మేనేజ్మెంట్ బోర్డును పక్కనపెట్టి రెండు రాష్ట్రాలు నీటిపథకాలను ప్రకటించటం ప్రారంభించాయి. కొత్తట్రిబ్యునల్ ఏర్పాటు చేసి నీటి పంపకం చేయాలని, పాతపంపకాలను పక్కనపెట్టి 50:50 శాతం నీటికేటాయింపులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం, డిమాండ్ చేస్తూ ఉన్నది. ఆనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించింది.కేంద్రప్రభుత్వం కూడా తెలంగాణ ప్రతిపాదనకు ఆమోదంతెలపలేదు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ సమావేశంలో తెలుగురాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్2కు అప్పగించటం జరిగింది. విభజన చట్టంలోని సెక్షన్5 (1)( నియమిత తేదీనుంచి 10 సంవత్సరాలకుమించని కాలానికి నిర్ణయం)కింద తెలంగాణ,ఆంధ్రప్రదేశ్రాష్ట్రాల మధ్యప్రస్తుతం ఉన్న కృష్ణాజలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్‌కు విభజన సెక్షన్లోని 89కిలోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది. ఈట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాలు సేకరించడంతోపాటు, అంతర్రాష్ట్ర నదీజలాల చట్టం 1956 సెక్షన్ (3)కి లోబడిపరిష్కారం చేస్తుదని చెప్పింది తెలంగాణ ప్రతిపాదనను ఆమోదించకుండా ట్రిబ్యునల్1 ప్రకారమే నీటిపంపకాలు జరుగుతాయని చెబుతూ వచ్చిన కేంద్రప్రభుత్వం అకస్మాత్తు కృష్ణాజలాల పరిష్కార బాధ్యత కృష్ణావాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్2కి అప్పగించటం వెనక 2023లో తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో లబ్ధిపొందటం కోసమే!కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నదీ జలాల పంపకం కోసం ఏర్పడిన ట్రిబ్యునల్ నాలుగు రాష్ట్రాలకు సంబంధించిందిగా ఉండాలి.దాన్ని ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు పరిమితం చేసిన కేంద్రనిర్ణయం సైరందికాదు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల వివాదాన్ని సంవత్సరాల తరబడి నాన్చుతూ, కొనసాగేలా చేయటం కేంద్రం ప్రభుత్వ కుఠిలనీతికి నిదర్శనం. ఆల్మట్టి ఎత్తువిషయంలో కర్ణాటకకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అదే ట్రిబ్యునల్ నీటి పంపకాల విషయంలోతీసుకునే నిర్ణయాలు వివాదాస్పదంగానే ఉంటాయి. ●




# కృత్రిమ మేధ రేస్‌లోకి..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ (ఎఐ)లో రేసు జోరందు కుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఎఐ శాసించనుంది. ప్రస్తుతం జిడిపిలో దాదాపు 7.5 శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10 శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030 నాటికి ఎఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుం టుందని అంచనా.

**భారత్ అడుగులు..**

ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఎఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతి పాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఎఐ పూర్తిగా మార్చేసింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఎఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టెయినబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎం) వస్తుందని ఇటీవలే ఐటి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జిపిటి, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది.

> రూ. 500 కోట్లతో ఎఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు
>
> జిడిపిలో 7.5 శాతం ఈ రంగం నుంచి రాక

**ప్రస్తుతం భారత్ ఎక్కడ..?**

ప్రస్తుతం భారత్‌లో ఎఐ మోడల్ 10,000 జిపియులను దాటింది. 18,600 జిపియులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జిపియులు, చాట్‌జిపిటి 4 వెర్షన్‌ను 25,000 జిపియులతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఎఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీనికి సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు.

**దూసుకెళుతున్న అమెరికా, చైనా..**

2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికా ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జిపిటి.. అమెరికా ఆధిపత్యానికి గండికొట్టింది



# కేంద్ర బడ్జెట్ 2025-26

# మిత్రదేశాలకు భారీ సాయం

## మాల్దీవులకు పెరిగిన కేటాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈసారి విదేశాలకు అందించే సాయం కింద రూ.5.483 కోట్లు కేటాయింపులు జరిగాయి. గత ఏడాదితో పోల్చితే కాస్త తగ్గుదల కనిపించింది. కేంద్ర విదేశాంగ శాఖకు మొత్తం కేటాయింపులు రూ.20,516 కోట్లుగా ఉన్నాయి. ఇక ఈ సారి మాల్దీవులకు సాయం పెరగ్గా భారత్ నుంచి ఎక్కువ లబ్ధి పొందుతున్న దేశంగా భూటాన్ నిలిచింది. భారత్ నుంచి ఎక్కువ మొత్తంలో విదేశీ సాయం పొందుతున్న దేశంగా భూటాన్ కొనసాగుతోంది. 2025-26 బడ్జెట్‌లో ఆ దేశానికి 2,150 కోట్ల కేటాయింపు చేయగా, గత ఏడాదితో పోల్చితే మాత్రం కాస్త తక్కువే. అయినప్పటికీ, భూటాన్ ప్రాథమిక అభివృద్ధి భాగస్వామిగా భారత్ ఉంది. అక్కడి మౌలిక సదుపాయాలు, జల విద్యుత్ ప్రాజెక్టులు తదితర రంగాల్లో భారత పెట్టుబడులు కొనసాగుతున్నాయి. మాల్దీవులకు ఆర్థిక సాయం రూ.470 కోట్ల నుంచి రూ.600 కోట్లకు పెరిగింది. గతంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోగా భారత్‌తో సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి మాలే ప్రయత్నిస్తున్న సమయంలో ఈ కేటాయింపులు జరిగాయి. అఫ్ఘాన్‌కు సాయం రెట్టింపయింది. గత ఏడాది రూ.50 కోట్లు కేటాయించగా ఈసారి అది రూ.100 కోట్లకు పెరిగింది. మయన్మార్‌కు సాయం ఈసారి తగ్గింది. గత ఏడాది రూ.400 కోట్లు కేటాయించగా ఈసారి రూ.350 కోట్లకు సాయం తగ్గింది. ఇక నేపాల్‌కు రూ.700 కోట్లు, శ్రీలంకకు రూ.300 కోట్లు, బంగ్లాదేశ్‌కు రూ.130 కోట్లను ఈ బడ్జెట్‌లో కేటాయించారు. ఆఫ్రికా దేశాలకు సాయం రూ.225 కోట్లకు పెరిగింది. మంగోలియాకు అత్యల్పంగా రూ.5కోట్లు కేటాయించింది.

# రక్షణకు స్వల్పంగా పెంపు




**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో రక్షణ శాఖకు ఈ ఏడాది కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. గత ఏడాది కేటాయించిన 6.21 లక్షల కోట్ల రూపాయల నిధులకంటే ఈసారి 6.81,210 కోట్ల రూపాయలను కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది కేవలం 60 వేల కోట్ల రూపాయలను మాత్రమే పెంచడం గమనార్హం. పొరుగున వున్న చైనా రక్షణ శాఖకు కేటాయిస్తున్న భారీ నిధులతో పోలిస్తే భారత రక్షణ శాఖకు జరిగిన కేటాయింపులు ఎంతమాత్రం సరిపో వని రక్ష ణ రంగ నిపుణులు అంటున్నారు. బడ్జెట్ కేటాయింపుల సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ రక్షణ రంగ సామర్థ్యాలను పెం చడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించగా అత్తెసరు కేటాయింపులతో ఇది ఎలా సాధ్యమవుతుందని రక్షణ రంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. మొత్తం బడ్జెట్‌లో మూలధన వ్యయం 1.91,387 కోట్ల రూపాయలను

> మొత్తం కేటాయింపు రూ.6.81 లక్షల కోట్లు
>
> గత బడ్జెట్ కంటే రూ. 60 వేల కోట్లు ఎక్కువ

కేటాయించా రు. మూల ధన వ్యయంలో కొత్త ఆయుధాలు, విమానాలు, యుద్ధ విమా నాలు, యుద్ధ నౌకలు, ఇతర సైనిక హార్డ్‌వేర్లలో పెట్టుబడులు పెడతారు. 2024..25 మూలధన వ్యయం 1.72 లక్షల కోట్లు వుండగా ఈ ఏడాది దానిని సవరించి అంచనాలను 1.92.387 కోట్లుగా నిర్ణయించారు. రక్షణ శాఖ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం 4.88,222 కోట్లుగా వుంది. ఇందులో రోజువారి నిర్వహణ ఖర్చులు, జీతభత్యాలు, ఫించన్లు వుంటాయి. సైనిక సిబ్బంది ఫించన్లకు 1.60,795 కోట్ల రూపాయలను కేటాయించారు. రక్షణ శాఖకు పెరిగిన కేటాయింపులతో సైనిక దళాల ఆధునీకరణ చేబట్టనున్నారు. ఇదే సమయంలో సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చు కోవడానికి కూడా తగిన నిధులను వెచ్చించనున్నారు. దీంతో పాటు చైనా, పాక్ సరిహద్దుల్లో గల సైనిక స్థావరాలలో మౌలిక వసతులను మరింత పెంచనున్నారు.

**రక్షణ శాఖకు కేటాయింపులు చాలావంటున్న రక్షణరంగ నిపుణులు**

ఇదిలావుండగా రక్షణ శాఖకు బడ్జెట్‌లో జరిగిన కేటాయిపులు చాలావని రక్షణ రంగ నిపుణులు అం టున్నారు. పొరుగునే వున్న చైనా గత ఏడాది 18.66 లక్షల కోట్ల రూపాయల నిధులను రక్షణ శాఖ కు కేటాయించిందని, అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 7.2 శాతం ఎక్కువని వారు ఉదహ రిస్తున్నారు. ప్రపంచంలో రక్షణ శాఖకు అత్యధికంగా కేటాయింపులు జరుపుతున్న దేశం అమెరికా. అమెరికా రక్షణ శాఖకు 840 బిలియన్ డాలర్లు కేటాయిస్తుండగా ఆ తరువాత ద్వితీయ స్థాన ంలో చైనా నిలిచింది. చైనా మనతో నిత్యం జగడాలకు వస్తున్న నేపథ్యంలో రక్షణ శాఖకు అదనపు కేటాయింపులు జరపాలని వారు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో పాకిస్తాన్ మాత్రమే కాకుండా బంగ్లాదేశ్ సరిహద్దులు కూడా ఉగ్రవాద పీడిత ప్రాంతాలుగా మారే ప్రమాదం వుందని, వీటన్నింటిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే త్రివిద దళాలు మరింత పటిష్టంగా వుండాల్సిన అవసరం వుందిన, ఈ క్రమంలో మరిన్ని కేటాయింపులు వుండాలని వారు కోరుతున్నారు.



# గిగ్‌వర్కర్లకు గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** అసంఘటిత రంగాల ఉద్యోగులు(గిగ్‌వర్కర్లకు) కేంద్రం శుభవార్త చెప్పింది. కేంద్ర బడ్జెట్‌లో వారికి గుర్తింపుతోపాటు ఆరోగ్యబీమా సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. ఈనిర్ణయంతో కోటిమంది గిగ్‌వర్కర్లకు లాభం చేకూరుతుంది. ఈశ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశంతోపాటు ఆరోగ్యబీమా సదుపాయం కల్పించాలని నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌ప్రసంగంలో వివరించారు. ఈనిర్ణయంతో గిగ్‌వర్కర్లకు గుర్తింపుకార్డులు ఇస్తారు. అలాగే ప్రధానమంత్రి ఆరోగ్య యోజనకింద ఉద్యోగి కుటుంబానికి ఏడాదికి ఐదు లక్షలవరకూ ఆరోగ్యబీమా సదుపాయం కల్పిస్తారు. గిగ్‌వర్కర్ల సామాజిక భద్రతకోసం త్వరలోనే ప్రత్యేక పథకం తెస్తామని సీతారామన్ ప్రకటించారు. తాత్కాలికంగా తమకు ఉన్న వీలును బట్టి ఉద్యోగాలుచేసేవారిని గిగ్‌వర్కర్లు అటారు. యాప్‌లద్వారా సేవలందించే ఉద్యోగాల్లో వీరు ఎక్కువమంది ఉన్నారు. డెలివరీ యాప్‌లు, రైడ్ యాప్‌లలోపనిచేసే ఉద్యోగులతోపాటు ఫ్రీలాన్సర్లు, ఆన్‌లైన్ ట్యూటర్లు ఈ విభాగంలోకి వస్తారు. అయితే వీరికి ఉద్యోగభద్రత ఉండదు. అది కల్పించాలని ఉద్యమాలుచేస్తున్నారు. ఇపుడు దేశవ్యాప్తంగా పదికోట్లకుపైగా గిగ్‌వర్కర్లు ఉన్నట్లు అంచనా. 2030 నాటికి ఆసంఖ్య 23 కోట్లకు చేరుతుందని నీతి ఆయోగ్ అంచనావేస్తోంది. గత బడ్జెట్‌లో గిగ్‌వర్కర్లకు ప్రతిపాదనలుచేసినా ఆచరణలోకి రాలేదు. ఈసారి బడ్జెట్‌లో కచ్చితమైన నిర్ణయాలు ప్రకటించారు.

# సీనియర్ సిటిజన్లకు భారీ ఊరట



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మంచి ఊరటనిచ్చారు. వీరికి ఉపయోగపడేలా కీలకమైన పన్ను మినహాయింపులుప్రకటించారు. సీనియర్ సిటిజన్లకు వడ్డీపై పన్ను మినహాయింపు పరిమితిని రూ.50 వేలనుంచి 1.00,000కు పెంచుతున్నట్లు తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. సీనియర్‌సిటిజన్లు ఎంతో స్వాగతిస్తున్నారు. దీనివల్ల మెరుగైన ఆర్థిక ఉపశమనం ఉండటంతోపాటు వారిపై పన్నుభారం తగ్గుతుందని వారు భావిస్తున్నారు. అంతేకాకుండా వారిలో పొదుపును పెంచే లక్ష్యంగా ఈనిర్ణయం ఉన్నట్లు తెలుస్తోంది. పొదుపును ఉపసంహరించుకనే అవకాశం ఉందని వీటిపై ఎలాంటిపనన్నులు విధించబోమని సీతారమన్ చెప్పారు. చాలామంది సీనియర్ మరియు వెరీసీనియర్ సిటిజన్లు చాలా పాత జాతీయ పొదుపుపథకం ఖాతాలతో ఉన్నారు. అలాంటి ఖాతాలపై వడ్డీ ఇకపై చెల్లించడదు కాబట్టి2024 ఆగస్టు 29 లేదా ఆ తర్వాతనుంచి వ్యక్తులు ఎన్ఎస్ఎస్‌నుంచి చేసే ఉపసంహరణలకు కూడా మినహాయింపు ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. సాధారణ ఎన్‌పిఎస్‌ఖాతాలకు అందుబాటులో ఉన్న విధంగానే ఎన్‌పిఎస్ వాత్సల్యఖాతాలకు కూడా పరిమితులకు లోబడి ఇలాగే అనుమతించాలని ప్రతిపాదిస్తున్నట్లుచెప్పారు. ఈచర్యలు సీనియర్ సిటిజన్లకు ఎంతోమేలుచేస్తుందని నిపుణులు చెపుతున్నారు. పొదుపు పెంచడంతోపాటు వినియోగం కూడా పెరుగుతుందని చెపుతున్నారు. టిసిఎస్ పరిమితిని రూ.7 లక్షలనుంచి రూ.10 లక్షలకు పెంచడంసీనియర్ సిటిజన్లకు టిడిఎస్‌పరిమితిని రెట్టింపుచేయడం మంచి ఉపశమనం ఇస్తోంది. సీనియర్ సిటిజన్లకు పన్ను బాధ్యతల్ని తగ్గించడం ద్వారా పదవీ విరమణచేసిన వారికి వృద్ధులకు ఎక్కువ ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తుందని వృద్ధాప్యంలో ఉన్న పొదుపరులు చెపుతున్నారు.

# శ్రీహరికోటలో మూడో ప్రయోగ వేదికకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు



షార్‌లోని రెండో ప్రయోగ వేదిక

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో ఇస్రోకు 13,416.2 కోట్ల బడ్జెట్ కేటాయించారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటిం చారు. గత ఏడాది 13,042.75 కోట్లు కేటాయించగా, ఈ సారి 2.86 శాతం పెరిగింది. ఈ బడ్జెట్‌లో ఇస్రో పాత ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు కూడా ఉండటం విశేషం. ముఖ్యంగా శ్రీహరి కోటలో మూడవ లాంచ్ ప్యాడ్ కోసం నిధులు కేటా యించారు. ఇటీవలే ఈ మేరకు అత్యంత ఆధునిక రీతిలో ఈ థర్డ్ లాంచ్‌ప్యాడ్ నిర్మాణం చేపట్ట నున్నట్లు కేంద్ర ప్రభుత్వం, ఇస్రో కూడా ప్రకటించింది. వీటితో పాటు కొత్తగా ఎస్‌సిఇ-200 ఇంజన్ అభివృద్ధి, ఎల్‌విఎం3 మరింత సాంకేతికత, ఎల్‌ఎంఇ-1100 ఇం జన్ అభివృద్ధి, తమిళ నాడులోని కుల శేఖర పట్టణంలో నాలుగవ లాంచ్ ప్యాడ్ వంటివి కొత్తగా చేర్చారు. అయితే

**చంద్రయాన్-4తోపాటు శుక్రయాన్ కూడా..**

ఇప్పుడు కేటాయించిన నిధులతోనే గతంలో ప్రకటించిన చంద్రయాన్-4, శుక్రయాన్, న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్, భారతీయ అంతరిక్ష స్టేషన్, గగన్‌యాన్ వంటివి ఉండటం విశేషం. దీనితో నిధులు ఎక్కువ కేటాయించినట్లు కనిపిస్తున్నా, ఇంతకుముందు ప్రకటించిన ప్రాజెక్టులతో పాటు నూతన ప్రాజెక్టులను చేర్చడం వలన ఇస్రోకు ఈ నిధులు సరిపో తాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కేంద్ర బడ్జెట్‌లో కొత్త ఉడాన్ పథకం

**4 కోట్ల మందికి విమానప్రయాణం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** తాజా బడ్జెట్‌లో కేంద్ర మంనరతి నిర్మల కొత్త ఉడాన్ పథకం ప్రకటించారు. మరో 120 రూట్లలో విమాన ప్రయాణాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. వచ్చే 10 ఏళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణ సౌకర్యం కల్పించడమే లక్ష్యం అని మంత్రి తెలిపారు. బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా విమానమెక్కాలనుకుంటారు. ఆకాశ మార్గాన విహరించాలని కోరుకుంటారు. అయితే ఈ సంకల్పంతో ప్రారంభించే ఉడాన్ పథకం. 2016లోనే ఈ పథకాన్ని ప్రారంభించింది కేంద్రం. ఆర్భాటంతో ప్రారంభించిన ఈ పథకం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఉడాన్ పథకం అమలు ఆశించిన స్థాయిలో లేదంటూ కేంద్ర ప్రభుత్వానికి కాగ్ అక్షింతలేసింది కూడా.

# వరాలపై నితీష్‌కుమార్ హర్షం

**పాట్నా, ఫిబ్రవరి 1:** కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీహార్‌కు ప్రాధాన్యం కల్పించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ హర్షం వ్యక్తంచేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. బడ్జెట్‌లో బీహార్‌కు ప్రాధాన్యం కల్పించినందుకు ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నా. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కేంద్ర బడ్జెట్ సహాయపడుతుంది అని నితీశ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం బీహార్‌పై వరాలు కురిపించింది. రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మిథిలాంచల్ ప్రాంతంలో 50,000 హెక్టార్లకు ప్రయోజనం ఒచేకూర్చే వెస్టర్న్ కోసి కెనాల్‌కు ఆర్థికసాయం అందిస్తామని పేర్కొంది. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుచేసేందుకు నిర్ణయం తీసుకుంది. దీనిపై స్పందించిన నితీశ్ మోడీ సర్కార్‌పై ప్రశంసలు కురిపించారు. కాగా బీహార్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. త్వరలో రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. కాబట్టే బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యమిచ్చింది అంటూ బిజెపిపై ఆరోపణలు చేశాయి.

# బీహార్‌కు వరాల జల్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఈ యేడాది (2025) చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు జరిగాయి. బిహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమి బిహార్‌లో అధికారంలో ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రకటనలపై బిహార్‌లోని ఎన్‌డీఏ కూటమి నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. తమ రాష్ట్రానికి సముచిత ప్రాధాన్యం దక్కిందని అంటున్నారు. 'బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీని ఏర్పాటు చేయనుండటం సంతోషకరం.

దీనివల్ల రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం బలోపేతం అవుతుంది. దీనివల్ల రైతుల ఆదాయాలు పెరుగుతాయి. పంట ఉత్పత్తుల నాణ్యత పెరుగుతుంది' అని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. 'బిహార్‌లో మఖానా బోర్డ్ ఏర్పాటు మంచి విషయం. దీనివల్ల రాష్ట్రంలోని రైతులు, వ్యాపారులకు కొత్త తలుపులు తెరుచుకుంటాయి. వ్యవసాయ రంగానికి ఊతం లభిస్తుంది. ఫలితంగా ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ ప్రక్రియలు కూడా వేగాన్ని పుంజుకుంటాయి' అని జేడీయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా తెలిపారు. ఈ బడ్జెట్‌లో బిహార్‌కు దక్కినవి ఇవే... బిహార్ పరిధిలో మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం మఖానా బోర్డు ఏర్పాటు,పశ్చిమ(వెస్టర్న్) కోసి కెనాల్ ప్రాజెక్టుకు నిధులను కేటాయించనున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో రాష్ట్రంలోని మిథిలాంచల్ ప్రాంతంలో దాదాపు 50వేల హెక్టార్ల సాగుభూమి ఉంది.

**ఐఐటి పాట్నా విస్తరణకు సహాయ సహకారాలు**

బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు, బీహార్ రాజధాని పాట్నాలో ఉన్న విమానాశ్రయ విస్తరణ,రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సౌకర్యాల కల్పన, బిహార్‌లో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు,ఐఐటీ పాట్నా విస్తరణకు హామీ.

**మధుబని చీరతో నిర్మలాసీతారామన్**

శనివారం బిహార్‌కు చెందిన మధుబని కళా రూపంతో కూడిన చీరను ధరించి పార్లమెంటుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చారు. చీరపై అందమైన చేపల ఆకారాల ప్రింట్స్ కూడా ఉన్నాయి. ఈ చీరను పద్మశ్రీ దులారీ దేవీ 2021 సంవత్సరంలో నిర్మలకు బహుమతిగా ఇచ్చారు. బిహార్‌లోని మధుబని జిల్లాకు నిర్మల వెళ్లినప్పుడు ఈ చీరను దులారీ దేవీ ఇచ్చారు. బడ్జెట్ ప్రసంగం చేసే సమయంలో దీన్ని ధరించాలని కోరారు.

> మఖానా బోర్డు, ఫుడ్ టెక్నాలజీల ఏర్పాటు
>
> కేటాయింపులపై ఎన్నికల ప్రభావం!



**బీహార్‌కు బొనాంజా ఎపికి మొండి చెయ్యి: కాం గ్రెస్**

పార్టీ కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ పెదవి విరిచింది. ఈ బడ్జెట్ బిహార్‌కు బొనాంజా ఇచ్చినట్టుగా కనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి మాత్రమే పెద్దపీట వేశారని ఆయన విమర్శించారు. ఎన్‌డీఏ కూటమికి మరో పునాది లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరీ దారుణంగా ఎందుకు విస్మరించారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. అంగన్‌వాడీ అండ్ పోషణ్ 2.0 స్కీం ద్వారా అంగన్‌వాడీ పాఠశాలల్లో అల్పాహారం, గ్లాసు పాలు ఇవ్వాలనే డిమాండ్‌ను ఆర్థిక మంత్రి నేటికీ పరిగణనలోకి తీసుకోలేదన్నారు. కర్ణాటకలో అమలవుతున్న క్షీర భాగ్య స్కీం ద్వారా ఇవన్నీ మా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోంది. అంగన్‌వాడీ వర్కర్ల గౌరవ వేతనాన్ని కూడా మేం పెంచాం" అని ఆయన పేర్కొన్నారు.

1-2P6.qxd:1-2P6.qxd 1/1/02 6:03 AM Page 1






# బీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రిప్రవేశపెట్టిన 2025–26 సంవత్సర బడ్జెట్‌లో బీమారంగానికి పెట్టుబడుపరిమితిని పెంచారు. విదేశీ ప్రత్యక్షపెట్టుబడులను బీమారంగంలో ప్రస్తుతం ఉన్న 74శాతంనుంచి 100 శాతానికి పెంచాలనినిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈనిర్ణయాన్ని బీమా కంపెనీలు స్వాగతించాయి. అయితే చట్టపరంగా ఉన్న కొన్ని రిస్కులను అధిగమించాల్సి ఉంటుందని అన్నారు. అయితే మొత్తం ప్రీమియం భారత్‌లోనే పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ఇది వరిస్తుంది. ప్రస్తుతంఉన్న నిబంధనలను మరింత పరిశీలించి విదేశీ సంస్థల పెట్టుబడులను సరళీకృతంచేసినట్లు సీతా రామన్ చెప్పారు. ఈపరిమితి నూరుశాతానికి పెంచడంవల్ల భారత్ బీమా మార్కెట్‌లోకి మరిన్ని విదేశీ పెట్టుబడులు, సంస్థలు రాగలవని ఆమె అంచనావేసారు. ఈపరిమితులను సడలించడంవల్ల బీమారంగానికి మరింత వృద్ధి ఇచ్చినట్లవుతుందని నిపుణులు చెపుతున్నారు. కొత్తగా పెట్టుబడులు రాగలవని అచనావేస్తున్నారు.




# చెప్పులు, తోలు పరిశ్రమకు మద్దతు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** చెప్పులు, తోలు పరిశ్రమకు మద్దతు ఇవ్వనున్నట్లు, కేంద్రీకృత ఉత్పత్తుల పథకం తీసుకుని వస్తామని కేంద్రం మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పాదరక్షలు, తోలు పరిశ్రమలో ఉత్పాదకత, నాణ్యత, పోటీతత్వాన్ని పెంపొంచవచ్చని చెప్పారు. ఇందులో భాగంగా సృజనాత్మకత, అధిక నాణ్యత పాదరక్షలను సృష్టించడానికి డిజైన్ సామర్థ్యాలను పెంచుతామన్నారు. అదేవిధంగా కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ ద్వారా నాన్ లెదర్ క్వాలిటీ పాదరక్షలకు అవసర మైన కాంపోనెట్స్ ఉత్పత్తికి మద్దతుని స్తామన్నారు. అదేవిధంగా లెదర్, నాన్ లెదర్ చెప్పుల ఉత్పత్తికి అవసరమైన అధునాతన యంత్రాలకు అనుమతులను సులభతరం చేస్తామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 22 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రూ.400 కోట్లకుపైగా ఆదాయం సమకూరుతుందని, రూ.11 లక్షల కోట్లకుపైగా ఎగుమతులు జరుగుతాయని అంచనా వేశారు. కొన్ని

## బొమ్మల తయారీ రంగానికి ప్రోత్సాహం

ప్రాంతాలను గుర్తించి నైపుణ్యం గల బొమ్మల తయారీని ప్రోత్సహిస్తామన్నారు. దీనికోసం ఒక పథకాన్ని తీసుకువస్తామని, జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని చెప్పారు. బొమ్మల తయారీకి దేశాన్ని ప్రపంచ కేంద్రంగా ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కొత్త పథకాన్ని తీసుకొస్తామన్నారు. దీనివల్ల బొమ్మల ఉత్పత్తిని క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక క్లస్టర్లను సృష్టిస్తామన్నారు.

# 'కిసాన్ క్రెడిట్' కింద రూ.5 లక్షల రుణం

## వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ధన్‌ధాన్య యోజన
## అసోంలో భారీ యూరియా ప్లాంట్ ప్రతిపాదన
## పత్తి సాగును పెంచేందుకు ప్రత్యేక మిషన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికబడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. కిసాన్ క్రెడిట్ కార్డుదారులైన రైతులకు ఇపుడిస్తున్న మూడు లక్షల రుణాలను ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. రైతులకు ఉత్పాదకత, సుస్థిరత, మార్కెట్ సౌలభ్యాన్ని పెంచడంపై బడ్జెట్ దృష్టిపెట్టిందన్నారు. ప్రధానంగా వ్యవసాయంపైనే ఎక్కువ ఫోకస్ పెంచారు. దేశంలో వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకుగాను 100 జిల్లాలను లక్ష్యంగాచేసుకుని ధన్‌ధాన్యకృషియోజనను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్స హించడం ద్వారా రుణసౌలభ్యాన్ని మెరుగుపరచడం వల్ల సుమారు 1.7 కోట్లమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆర్థికమంత్రి ప్రకటించారు. అలాగే వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణల కోసం విజయవంతమైన పరిశోధనలు, వాటి అభివృద్ధి ఫలితాలకోసం ఆర్థికప్రోత్సాహకాలను అందించేందుకు రీసెర్చి లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను బడ్జెట్‌లోప్రవేశపెట్టారు. అధిక దిగుబడి ఇచ్చే వాతావరణం తట్టుకునే పంటల అభివృద్ధిని వేగవంతంచేయడం ఈపథకం లక్ష్యం. అలాగే కిసాన్‌క్రెడిట్‌కార్డు రుణం పెంపుద్వారా దేశంలో 7.7 కోట్లమందిరైతులకు మేలుజరుగుతుందని వెల్లడించారు. యూరియా సరఫరాకోసం అసోంలో భారీ ప్లాంట్ ఏర్పాటుకు కేటాయింపులు, పత్తి ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక మిషన్, బీహార్‌లో మకానాబోర్డు ఏర్పాటుకు బడ్జెట్‌లోప్రతిపాదించారు. చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయల ఉత్పత్తిపెంపుకోసం ప్రత్యేక పథకాలను ప్రకటించారు. విత్తన నమోదుకోసం వన్‌నేషన్ వన్ లైసెన్స్ విధానం ప్రతిపాదించింది. రైతులకు అధిక నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందు బాటులో ఉండేలా చూ సేందుకు ఇది ఎంతో ఉపయోగమని సీతా రామన్ అన్నారు. వ్యవ సాయ పెట్టు బడులకు జీఎస్టీ సరళీకృతం చేసారు. నిత్యావసర వస్తువులు మరింతచౌకగా సుస్థిరంగా మార్చేందుకు బడ్జెట్‌లో సడలింపులు తెచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ విస్తరణలో కీలకంగా ఉన్న ఉద్యానవనవిభాగం, పశుసంపద, చేపల పెంపకం వంటి అధిక విలువల ఆధారిత రంగాల వృద్ధికి బడ్జెట్‌లోప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

# జిల్లా ఆస్పత్రుల్లో 200 డేకేర్ కేన్సర్ కేంద్రాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో పెరుగుతున్న కేన్సర్ మహమ్మారిని నియంత్రించేందుకు కేంద్రబడ్జెట్‌లో కొత్తప్రతిపాదనలు తెచ్చారు. శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా 200 డేకేర్ కేన్సర్‌కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా ఆసుపత్రుల్లోనే ఈడేకేర్ కేన్సర్ కేంద్రాలు పనిచేస్తాయి. ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిననిర్మలా సీతారామన్ కేన్సర్‌రోగుల కోసం కొన్ని ఉపశమనాలు ప్రకటించారు. కేన్సర్‌తోపాటు అత్యంత అరుదైన వ్యాధులు, ఇతర మొండి వ్యాధుల నియంత్రణకోసం ఉద్దీపనలు కూడా ఇచ్చారు. మొత్తం 36 జీవాధార మందులపై సుంకాలను రద్దుచేసారు. ఇతర కొన్ని కీలకమందులపై ఐదుశాతానికి సుంకాలను తగ్గించారు. అలాగే 13 రోగి సహాయక పథకాలుకూడా ప్రకటించారు. వీటిన్ని సుంకాలనుంచి మినహాయించారు. ఫార్మాకంపెనీలు కూడా వీటిని ఉచితంగా పంపిణీచేస్తాయని అన్నారు. ఈ 200 డేకేర్‌కేన్సర్ కేంద్రాల ఏర్పాటువల్ల అందుబాటులోకి కేన్సర్‌వైద్యం వచ్చినట్లవుతుందని, గ్రామీణప్రాంతాల కేన్సర్‌రోగులకు ఈ కేంద్రాలు ఎంతో మేలుచేస్తాయని కేంద్రం చెపుతోంది. ప్రత్యేకించి కేన్సర్ చికిత్స ఆసుపత్రులకు తోడుగా జిల్లా ఆసుపత్రుల్లో ఈ కేన్సర్ చికిత్స కేంద్రాలు ఏర్పాటువల్ల మెట్రోపాలిటన్ ఆసుపత్రులపై భారం కూడా తగ్గించగలిగినవారం అవుతామని ఆర్థికమంత్రి తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ ప్రసంగం గంటా 14 నిమిషాలు

## ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ రికార్డులిలా..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశ ఆర్థిక ప్రగతిలో ఎంతో కీలకమైన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మాలా సీతారామన్ క్రమంటా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే నరేంద్ర మోడీ హయాంలో వరుసగా అత్యధిక బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు.

**2 గంటల 42 నిమిషాలు..**

ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాలపాటు ఆమె ప్రసంగించారు. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్‌లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపట్టిన బడ్జెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

# కొత్తపన్ను శ్లాబ్‌తో కోటి మందికి ఊరట

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు భారీ ఊరటనిస్తూ ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ భారీప్రకటన చేసారు. కొత్తపన్ను విధానంలో రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటిమందికిపైగా ప్రజలకు పన్ను భారంనుంచి ఊరట లభించిందని తెలిపారు. శనివారం బడ్జెట్‌ప్రసంగం తర్వాత ఆమె మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో ఆదాయపన్ను శ్లాబుల సవరణలతోప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకూ రూ.30 వేలు పన్నుకట్టేవారని ఇకపై ఏమీ కట్టనవసరం లేదని అలాగే మిగిలిన శ్లాబ్‌ల్లో ఉన్నవారికి కూడా ఊరటనిచ్చామన్నారు. రూ.12 లక్షలవరకూ ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటిమందికిపైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ తెలిపారు. ఆర్థికవ్యవస్థలోని ప్రతి అంశాన్ని స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించామని ఖర్చుచేసే ప్రతిరూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించామన్నారు. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని విత్తనం నుంచి మార్కెట్‌వరకూ అన్నిరకాల మార్పులకు శ్రీకారంచుట్టామన్నారు. పెట్టుబడిసాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతిస్తున్నామని అన్నారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకులద్వారా రుణసదుపాయాన్ని మరింత మెరుగుపరిచామన్నారు. ఈ బడ్జెట్‌లో విద్యుత్ తయారీ పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుత్ ఉత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చామని అన్నారు. అవసరమైన మూలధన వ్యయం కూడా కేటాయింపులుచేసామని ఆర్థికమంత్రి వివరించారు.

# తాగునీరు, పారిశుద్ధ్యం కోసం రూ.74,226 కోట్లు

## జల్‌జీవన్ మిషన్‌కు అధిక శాతం నిధులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** తాగునీరు, పారిశుద్ధం కోసం కేంద్ర బడ్జెట్‌లో రూ.74,226 కోట్లు కేటాయిపులు చేశారు. గ్రామీణ గృహాలకు తాగు నీటి కనెక్షన్లు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్న జల్ జీవన్ మిషన్‌కు(జెజెఎం) ఇందులో ఎక్కువ నిధులు కేటాయించారు. 2024-25 సంవత్సరానికి సవరించిన అంచనా రూ.29,916 కోట్ల కన్నా గణనీయంగా నిధులు పెరిగాయి. అయితే 2024-25 బడ్జెట్‌లో ఈ శాఖకు మొదట కేటాయించిన రూ.77,390.68 కోట్ల కంటే ఈ నిధులు తక్కువే. కాగా, 15 కోట్ల గ్రామీణ ఇళ్లకు నల్లాలు, నీటి కనెక్షన్లు అందించే లక్ష్యంతో కేంద్రం చేపట్టిన ప్రధాన కార్యక్రమమైన జల్ జీవన్ మిషన్‌కు అత్యధికంగా రూ.67,000 కోట్లు కేటాయించారు. 2024-25లో సవరించిన అంచనాలు రూ.22,694 కోట్లుగా ఉండగా ప్రస్తుతం ఇది గణనీయంగా పెరిగింది. ఈ మిషన్‌ను 2028 వరకు పొడిగించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మరోవైపు జేజేఎం కింద సమాచారం, విద్య, కమ్యూనికేషన్ల కోసం రూ.80 కోట్లు, మిషన్ నిర్వహణకు రూ.13.50 కోట్లు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వాటర్ అండ్ శానిటేషన్‌కు రూ. 89.53 కోట్లు కేటాయించారు. కాగా, జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖకు ఈ బడ్జెట్‌లో రూ. 25,276.83 కోట్లు కేటాయించారు. సవరించిన అంచనాల నుంచి రూ.21,640.88 కోట్లు పెరిగింది. నమామి గంగే మిషన్-2 కింద నదిని శుభ్రపరచడం, పునరుజ్జీవింప చేయడం కోసం రూ.3,400 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ.3,000 కోట్లు పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్ర ప్రదేశ్‌లో తాగునీరు, నీటి పారుదల సౌక ర్యాలకు లక్ష్యంగా పెట్టుకున్న పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్ లో రూ. 5,936 కోట్లు కేటాయించారు. ఇతర కీలక ప్రాజె క్టులలో భూగర్భ జల నిర్వహణ పథకమైన అటల్ భుజల్ యోజనకు రూ.1,780 కోట్లు, భూగర్భ జల నియంత్రణకు రూ.509 కోట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. కాగా, గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) పరిస్థితిని కొనసాగింపు, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థల అమలుకు లక్ష్యంగా పెట్టుకున్న స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)కు గత సంవత్సరం మాదిరిగానే రూ. 7,192 కోట్లు కేటాయింపులు చేశారు. అత్యంత దుర్బల గిరిజన వర్గాలకు నీరు, పారిశుద్ధ్య సౌకర్యాల పథకం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కోసం రూ. 341.70 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు.




# విద్యా రంగంలో ఎఐ.. కొత్త ఐఐటిల విస్తరణ

## కేంద్ర బడ్జెట్‌లో రూ. 1,28,650 కోట్ల కేటాయింపు




**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులను కేటాయిస్తూ.. విద్యారంగంలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించనున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో సాంకేతిక, విద్యా రంగాన్ని బలోపేతం చేసే ప్రయత్నాలలో ఏఐ కోసం రూ. 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో రూ. 1,28,650 కోట్లను కేటాయించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఏఐలో మూడు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈవో) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునిక ఏఐ పరిశోధనను ప్రోత్సహించడం.. విద్యా రంగంలో దాని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కేంద్ర మంత్రి ప్రకటించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, స్కిల్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషనల్ సెక్టార్‌లో ఏఐ ఆధారిత ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వనున్నారు. ఈ ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అధునాతన పరిశోధన, ఏఐ ఎనేబుల్డ్ లెర్నింగ్ టూల్స్, పరిశ్రమ విద్యా సహకారంపై దృష్టి సారించి విద్యార్థులను నైపుణ్యాలతో అభివృద్ధి చెందేలా చేస్తామని ప్రకటించారు. ఆటోమేటెడ్ అసెసమెంట్‌లు, ఏఐ ఆధారిత ట్యుటోరియల్ సిస్టమ్‌లతో సహ విద్యాపరమైన అనువర్తనాల కోసం ఏఐ నమూనాలను అభివృద్ధి చేయడానికి ఈ కేంద్రాలు ప్రముఖ విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, ప్రైవేట్ సంస్థలతో భాగస్వామ్యం అవుతాయన్నారు. సీవోఈతో పాటు 2014 తర్వాత స్థాపించబడిన ఐదు ఐఐటీల్లో మోలిక సదుపాయాల విస్తరణను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 6,500 మంది విద్యార్థులకు అదనపు విద్య, హాస్టల్ సౌకర్యాలను కల్పిస్తుందని, తద్వారా భారతదేశ ఇంజనీరింగ్, సాంకేతిక సామర్థ్యాన్ని పెంచుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. వీటి ద్వారా ఐఐటీ భిలాయ్, ఐఐటీ ధార్వాడ్, ఐఐటీ గోవా, ఐఐటీ జమ్మూ, ఐఐటీ తిరుపతిలు ప్రయోజనం పొంద నున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని సెకెండరీ పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకు రానున్నట్టు కేంద్ర మంత్రి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు.

# ఐదేళ్లలో అదనంగా 75 వేల వైద్యవిద్య సీట్లు

## బడ్జెట్‌లో కేంద్ర మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** వ్యవసాయ రంగంతోపాటు విద్యావైద్యఆరోగ్యరంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చిన కేంద్ర బడ్జెట్‌లో ఈసారి వైద్యసీట్ల పెంపును కూడా ప్రస్తావించారు. ప్రభుత్వం గడచిన దశాబ్దకాలంలో 1.1 లక్షల అండర్ గ్రాడ్యు యేట్ వైద్యవిద్యాసీట్లనుపెంచిందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. వచ్చే ఏడాది మరో పదివేల సీట్లను కేటాయిస్తున్నామని, వైద్య కళాశాలలు, బోధనా సుపత్రుల్లో ఈ సీట్ల కేటాయింపులుం టాయని ఆర్థికమంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో అదనంగా 75 వేల వైద్య విద్యసీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్ ప్రకటించారు. వీటితోపాటే వైద్యపర్యాటకాన్ని కూడా పెంపొందించనున్నట్లు తెలిపారు. ఇందు కోసం ప్రైవేటురంగంతో భాగస్వామ్యం అయి వీసా నిబంధనల్లో కూడా సడలింపులు ఇస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న రోగులు భారత్ లో వైద్య చికిత్సలు పొందేవిధంగా ఆరోగ్య పర్యాటక రంగం వృద్ధికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. గడచిన పదేళ్లలో 23 ఐఐటీల్లో విద్యార్థుల సంఖ్య 100 శాతానికి పైగా పెరిగిందన్నారు. కొత్తగా ఐదు ఐఐటిలను ఏర్పాటు చేస్తున్నామని దీనివల్లమరో 6500 మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుతుందని అన్నా రు. ఐఐటీల్లో అదనపు వసతులనున సమ కూరుస్తున్నామని విద్యారంగంలో కృత్రిమ మేధను వినియోగిస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.






విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 02 ఫిబ్రవరి 2025




# మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట..

## బడ్జెట్ 2025పై ఎంపీ శ్రీభరత్ స్పందన



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :** కేంద్ర బడ్జెట్ 2025లో రూ 12 లక్షల వరకు ఆదాయంపై పూర్తిగా పన్నుమినహాయింపు ప్రకటించడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట కల్పించిందని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ పై ఎంపీ శ్రీ భరత్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది చారిత్రాత్మక నిర్ణయం అని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న ఈ సంచలనాత్మక నిర్ణయం మధ్య తరగతి ప్రజలకు భరోసా

తరువాయి 8లో..



ఆడారి తులసి రావు

## పాడి రైతులకు చేసిన సేవలు మరువలేము..

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

8 లో..

## అరకు చలి ఉత్సవాల్లో.. రెండోరోజు

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**అరకులోయ, పిబ్రవరి1, ప్రభాతవార్త:** అరకు చలి ఉత్సవాలు రెండో రోజైన శనివా ఈరం ప్రధాన వేదిక వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆశాంతం అలరించాయి. విజయనగరం చెక్క భజన బృందం, ఆరకు, చొంపి గిరిజనుల థింసా నృత్యాలు,శ్రీకాకుళం తప్పెట గుడ్లు, పార్వతిపురం మన్యం జిల్లా కందికొట్ల ప్రదర్శిన, దుంబ్రిగుడ సాగరవలసకు చెందిన యువకుల అరకు బ్యాండ్,ప్రకాశం జిల్లా సుగాలి డ్యాన్స్,సూఫీ డ్యాన్స్,జబర్దస్త్ బృందం గెడ్డం నవీన్,హరిత, డా.రాజమౌళి స్కిట్లు వీక్షులను ఉర్రూతలూగించాయి.అనంతరం వందేమాతరం శ్రీనివాస్,సినీ గజల్ గేయాలను

8 లో



## బడ్జెట్ కేటాయింపుల వ్యాఖ్యపై దీటుగా జవాబు ఇచ్చిన జీవీఎల్



వివరాలు 2లో..

## గీతం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు



వివరాలు 2లో..



## ఘనంగా మొదలైన భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు..

4 లో..

## కేంద్ర బడ్జెట్‌పై ఏపీ ఛాంబర్స్ హర్షం



జోన్ చైర్మన్ శ్రీనాథ్ చిట్టూరి



ఏపీఛాంబర్స్ మాజీ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :** వినియోగాన్ని ప్రేరేపించడం, స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించడం తోపాటు వ్యాపార అనుకూల విధానాలను ప్రోత్సహించడం పై దృష్టి సారించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన కేంద్ర బడ్జెట్ 2025ను ఏపీ ఛాంబర్స్-విశాఖపట్నం చాప్టర్ ప్రశంసించింది. శనివారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిన సందర్భంగా విశాఖపట్నం జోన్ చైర్మన్ శ్రీనాథ్ చిట్టూరి మాట్లాడుతూ "వినియోగ ఆధారిత వృద్ధి, సులభతర వ్యాపారం అని వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించినందుకు జోన్ చైర్మన్ శ్రీనాథ్ చిట్టూరి ప్రశంసించారు. 49% ప్రభుత్వ

తరువాయి 8లో..

## కేంద్ర బడ్జెట్‌పై మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశంస

మధ్యతరగతి ,ఉద్యోగులకు ఊరటనివ్వడం పట్ల హర్షం...



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఎనిమిదోసారి ప్రవేశపెట్టడం గర్వించదగిన విషయమాని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా మధ్యతరగతి వారికి, ఉద్యోగులకు ఊరట కల్పించారని కొనియాడారు. బడ్జెట్ "వికసిత్

మిగతా 8లో

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిలుపుదల

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :** జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి, 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడం

తరువాయి 8లో..

ఎన్నో ఏళ్ళుగా ఉన్న పంచగ్రామాల సమస్యకు

# కూటమి ప్రభుత్వంతో విముక్తి

- ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట లనిలబెట్టుకున్న కూటమి నాయకులు.
- 338, 296 జీ వో చంద్రబాబు జారీ చేసిన వైసిపి ప్రభుత్వం తెలివి లేకుండా తొలగించి ప్రజలకు ఇబ్బందులు పెట్టారు.
- 610 ఎకరాలు ను దేవస్థానం కు ఇచ్చి ప్రజలకు పంచ గ్రామాలు సమస్య కు కూటమి ప్రభుత్వం అందిచంది
- న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా ప్రజలకు పట్టాలను, ఇస్తాం.
- ఇల్లు సమస్యలు కాదు, రైతు భూములు, ఖాళీ స్థలం కు కూడా భరోసా ఇస్తున్నాం.



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :** చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను విశాఖ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు నెరవేరుస్తామని మరో చెప్పుతున్నం అని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం జనసేన పార్టీ నగర కార్యాలయం లో ఆయనపై పత్రికలో వచ్చిన కథనాలు పై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో మేము భాగం కావటం సంతొషం అని చెప్పారు. దేవస్థానం, ప్రజలు, రైతులకు భూ సమస్యలు పై కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపించాం అని సంతోషం వ్యక్తం చేశారు. కనీసం మౌలిక వసతులు రూపకల్పన చేసే అవకాశం లేకుండా ఉన్న సమస్యా కు తీర్చే దిశ గా వెళ్తున్నాం అని ఆయన అన్నారు. ఎక్కడ ఏ సమస్యలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీర్చటానికి సిద్దం గా ఉన్నాయని చెప్పారు. విశాఖ నగరం కు పెద్ద పెద్ద పెట్టుబడులు తీసుకు వస్తున్నాం అని, నగరం అభివృద్ది తో దూసుకుపోతుంది ఆయన తెలియజేశారు. మహారాణి పేట లో ఉన్న భూ సమస్యలు పై పరిష్కారం త్వరలో నెరవేరుస్తామన్నారు. ఎన్నో ఏళ్ళు గా ఉన్న భూ సమస్య ను తీర్చిన సీఎం , డిప్యూటీ సీఎం కు ప్రత్యేక

తరువాయి 8లో..

## జోలాపుట్టు రిజర్వాయర్ సమీపంలో మత్స్య గెడ్డలో

# నాటు పడవ బోల్తా

ఇద్దరు విద్యార్థులు గల్లంతు

ప్రాణాలతో బయటపడి మరో విద్యార్థి పరార్

నాటు పడవపై రీల్స్ చేస్తుండగా ఘటన

గల్లంతైన యువకుల ఆచూకీ కోసం

మత్స్య గడ్డలో గాలింపు చేస్తున్న

ఒడిశా అధికారులు.. బంధువులు



**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త :::** ఆంధ్ర ఒడిస్సా రాష్ట్ర సరిహద్దు లో ఉన్న రిజర్వాయర్లో ఆంధ్ర ప్రాంతంలో ఉన్న రిజర్వాయర్ వద్ద మత్స్య గడ్డలో శనివారం సాయంత్రం నాటు పడవ బోల్తా పడి ఇద్దరు విద్యార్థులు గల్లంతు కాగా మరో



ప్రాణాలతో బయటపడి పరారైన విద్యార్థి

తరువాయి 8లో..

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిలుపుదల

7వ పేజీ నుంచి తరువాయి

జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి, 3వ తేదీన జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ మార్చి 8వ తేదీన ముగుస్తుందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయంలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని, దీనిని ప్రజలు గమనించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట..

7వ పేజీ నుంచి తరువాయి

కల్పించడమే కాకుండా, దేశీయ వినియోగాన్ని పెంచి, పెట్టుబడులను ప్రోత్సహించి, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది అని ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం లాంటి అభివృద్ధి చెందుతున్న నగరానికి ఈ పన్ను మినహాయింపు ఎంతో ప్రయోజనకరంగా మారనుందిలిలి. వేతన జీవులు, వ్యాపారవేత్తలు, నూతన వ్యాపార యజమానులు ఎక్కువ ఆదాయం పొందే అవకాశముంటుందని శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. మధ్య తరగతి ప్రజలే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని. వారి అభివృద్ధిని ప్రోత్సహించే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది అని చెప్పారు. ఈ బడ్జెట్ టీవీ ద్వారా పన్ను విధానాన్ని మరింత సౌకర్యవంతం చేయడంతోపాటు, సామాన్య ప్రజల ఆశలను నెరవేర్చేలా చర్యలు తీసుకుంది అని ఆయన తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌పై ఏపీ ఛాంబర్స్ హర్షం

7వ పేజీ నుంచి తరువాయి

సహకారంతో రూ. 25,000 కోట్ల సముద్ర అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయడం వల్ల భారతదేశం యొక్క నౌకానిర్మాణ సామర్థ్యం తో పాటు ప్రపంచ పోటీతత్వం గణనీయంగా పెరుగుతుంది అని చెప్పారు. ఏపీఛాంబర్స్ ఈసీ సభ్యులు సుధీర్ ములగాడ మాట్లాడుతూ గత20 సంవత్సరాలలో మొదటిసారిగా వ్యక్తిగత ఆదాయ పన్ను స్లాబ్‌లలో గణనీయమైన సవరణను సూచిస్తూ, చారిత్రాత్మక బడ్జెట్‌ను సమర్పించినందుకు ఏపీ ఛాంబర్స్ ఈసీ సభ్యుడు సుధీర్ ములగాడ ఆర్థిక మంత్రిని ప్రశంసించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో 8వ కేంద్ర బడ్జెట్‌ను సమర్పించారు అని కొనియాడారు. ఇది మధ్యతరగతికి ఒక పెద్ద ప్రోత్సాహకం అని. ఈ పన్ను ఆదా పౌరులు ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడంలో సహాయ పడటమే కాకుండా కి వారికి ఎక్కువ ఆర్థిక సౌలభ్యాన్ని కూడా ఇస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. చాలా కాపెక్స్ ఖర్చులు మంజూరు చేయబడ తోపాటు అదనంగా, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అనేక ప్రగతిశీల కార్యక్రమాలు ప్రవేశపెట్టింది అని తెలిపారు, ఈ సంస్కరణలు నెమ్మదిగా ఫలితాలను ఇస్తాయి అని ఆర్థిక వ్యవస్థకు మంచివి. అయినా చెప్పారు. ఏపీఛాంబర్స్ మాజీ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ బడ్జెట్‌ను మధ్యతరగతి తోపాటు గ్రామీణాభివృద్ధికి గణనీయమైన ప్రయోజనాలతో కూడిన బడ్జెట్‌గా అభివర్ణించారని కొనియాడారు. కొనుగోలు శక్తిని పెంచే డిమాండ్‌ను ప్రేరేపించే, జీడిపి వృద్ధికి దోహదపడే ఆదాయపు పన్ను తగ్గింపులను ఆయన ప్రశంసించారు. "వ్యవసాయ రంగంలో సంస్కరణలు కాలక్రమేణా స్థిరమైన ప్రయోజనాలను అందించడానికి, గ్రామీణాభివృద్ధి ఉత్పాదకతను పెంచడానికి రూపొందించబడ్డాయి అని తెలిపారు.వృద్ధి సామర్థ్యాన్ని పెంచడానికి, ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ ల కోసం పెట్టుబడి టర్నోవర్ పరిమితులను వరుసగా 2.5 రెట్లు 2 రెట్లు పెంచడం . ఈ చర్య ఎస్ఎంఈ లను స్కేల్ చేయడానికి, ఆవిష్కరణలు చేయడానికి మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టించడానికి, ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి దోహదం చేస్తుందని భావిస్తున్నాము అని చెప్పారు. అదనంగా, బీమా రంగంలో ఎఫ్‌డిఐని 100 శాతానికి పెంచడం వల్ల మరిన్ని విదేశీ కంపెనీలను ఆకర్షిస్తుంది, పోటీ పెరుగుతుంది మ, బీమా ప్రజలకు మరింత అందుబాటులోకి సరసమైన గా మారుతుంది అని వివరించారు.

## అరకు చలి ఉత్సవాల్లో రెండో రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:



7వ పేజీ నుంచి తరువాయి

అలపించారు. ఈ సభావేదిక జిల్లా కలెక్టర్, పీఓ,జెసి క్యాట్ వాక్ చేస్తూ డ్యాన్స్ చేస్తూ అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్,జెసి డా.ఎం.జే.అభిషేక్ గౌడ, రంప చోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ ,పాడేరు ఐ టి డి ఎ పీ. ఓ వై.అభిషేక్,పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్,దంపతులు,విశాఖ జిల్లా జడ్జి ఎం.గిరిధర్ దంపతులు,రాష్ట్ర చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎస్ ఆర్ ఐ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు కార్యక్రమాలను వీక్షించాడు.

## ఎన్నో ఏళ్ళుగా ఉన్న పంచగ్రామాల సమస్యకు కూటమి ప్రభుత్వంతో విముక్తి

7వ పేజీ నుంచి తరువాయి

ధన్యవాదాలు ఆయన తెలియజేశారు. చిన్న చూపు ఉన్న సమయం లో రాజకీయాల్లో పోటీ పడ్డామని చెప్పారు. జగన్ ఆహ్వానం తో వైసిపి లో కి చేరానని అవినీతి చక్రవర్తి నా పై ఆరోపణలు చేసిన నాయకుడు జగన్ అని ఆయన తీయబట్టారు. నన్ను రాజకీయం గా చంపిన పార్టీ వైసిపి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మళ్ళీ రాజకీయ జీవితం ఇచ్చింది పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఓ పత్రికలో తన పై తప్పుడు కథనాలు వేయటం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు కోసం 6 ఎకరాలు సిటి లో భూమి అమ్ముకున్నను అని అవినీతి చేసి సంపందించే స్థాయి కి నేను దిగజరలేదు అని చెప్పారు. కథనాలు రాసే వారు ఓ సారి ఆలోచన చెయ్యాలి అని హితవు పలికారు. కథనాలు రాసిన వారు 30000 షాప్ నుండి కాదు కనీసం తానుటీ తగిను అని నిరూపిస్తే నా రాజకీయం వదిలేస్తాను అని సవాల్ విసిరారు. తప్పుడు కథనాలు రాసే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాను అని తెలియజేశారు. పబ్ లు , లిక్కర్, షాప్ నుండి లంచాలు లాంటి కథనాలు అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నోరు విప్పితే మీ అవినీతి చిట్టా విప్పుతా అని జనసేన పార్టీ నా సొంతఇల్లు అని అన్నారు. రాజకీయాలలోకి రావడానికి కారణం నా అభిమాన నటుడు చిరంజీవి జగన్ నా రాజకీయ జీవితానికి సమాధి చేస్తే, పవన్ కళ్యాణ్ గారు నాకు జీవం పోశారు అని తెలిపారు. పార్టీ మారిన నాటి నుంచి తనపై దుష్ప్రచారం చేస్తుంది పవన్ కళ్యాణ్ తాను చేస్తున్న పార్టీ కార్యక్రమాలకు, నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్న కృషికి అభినందించారు అని చెప్పారు.

## జోలాపుట్టు రిజర్వాయర్ సమీపంలో మత్స్య గెడ్డలో నాటు పడవ బోల్తా

7వ పేజీ నుంచి తరువాయి

యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్టు జిల్లా బిల్లా పుట్టు పంచాయితీ ఒడిస్సా జోలా పుట్టు ఆర్ ఎప్ ప్రాంతంలో నివాసం ఉంటూ ఒడిస్సా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అమిత్ వంతాల్(15), శివ వంతల్ (15), గౌతమ్ కిముడు (15) అనే ముగ్గురు విద్యార్థులు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న రిజర్వాయర్ సమీపంలో ఉన్న మత్స్య గడ్డలో నాటు పడవపై వెళుతూ రీల్స్ చేస్తూ సెల్ఫీలు తీసుకుంటున్న క్రమంలో మార్గమధ్యలో నాటు పడవ ఒక్కసారిగా బోల్తాపడడంతో నాటు పడవలో ప్రయాణం చేస్తున్న ముగ్గురు యువకులు నాటు పడవ తో సహా ముగ్గురు యువకులు గడ్డలో మునిగిపోయారు. ఇది గమనించిన రిజర్వాయర్ గార్డులు కేకలు వేసుకుంటూ ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లే లోపు పడవ ప్రమాదంలో మునిగిపోయిన యువకుల్లో ఒకడు గడ్డలోంచి ఈత కొట్టుకుంటూ వచ్చి సమీప కొండపైకి పారిపోయినట్లు అక్కడివారు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు , ఆర్ఎఫ్, ఎల్ఎప్ గ్రామస్తులు ఒడిశా పోలీసులు, ఫైర్ సిబ్బంది , జలాశయ సిబ్బంది, సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపడుతున్నారు. రాత్రి 9 గంటలైనా గల్లంతైన యువకులు ఆచూకీ లభ్యం కాకపోవడంతో పాటు చిమ్మటి చీకటి కావడంతో టార్చ్ లైట్ వెలుగుల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా ప్రాణాలతో బయటపడి పరారైన మరో విద్యార్థి ఆచూకీ తెలిస్తే గాని మునిగిపోయిన ఇద్దరు విద్యార్థులు ఎవరనేది తెలుస్తుంది. అయితే రాత్రి కావడంతో గాలింపును నిలుపుదల చేసి ఆదివారం ఉదయం గాలింపు చర్యలు చేపడతామని ఒడిస్సా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన ముగ్గురు విద్యార్థులు ఒడిస్సా జోలా పుట్టు హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్నారని, వీరు ఎప్పటికప్పుడు ఇనిస్టా గ్రామ్ వీల్స్ చేస్తూ ఉంటారని ఈ రీల్స్ పిచ్చే వీరి ప్రాణాల మీదకు తెచ్చిందని స్థానికులు అంటున్నారు.

## గీతం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :

ప్రజలలో ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, విపత్కర పరిస్థితులలో మానసిక ఆందోళనలకు గురి కాకుండా వ్యవహరించాల్సిన పద్ధతులపై భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటి రెజిలెన్స్ రిసోర్స్ సెంటర్ (సిఆర్ఆర్‌సి) లను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో ఏర్పాటు చేసిందని గీతం ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్ డాక్టర్ స్వాతి చిక్కాల తెలిపారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం పరిధిలో గల గడబూరు, కోనం, కుండెంపూడి గ్రామాలలో శనివారం న ఏర్పాటు చేసిన మెగా వైద్య శిభిరంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కోవిడ్ అనంతరం ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి డిఎస్‌టి నిపుణులు డాక్టర్ కొంగ గోపి కృష్ణ పర్యవేక్షణలో దేశ వ్యాప్తంగా కమ్యూనిటి రెజిలెన్స్ రిసోర్స్ సెంటర్ (సిఆర్ఆర్‌సి)లు ఏర్పాటు అవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. శనివారం జరిగిన వైద్య శిభిరంలో దాదాపు 850 మంది గిరిజనులు హాజరయ్యారని అమె తెలిపారు. కాగా వైద్య శిభిరంతో పాటు స్థానికలకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల అభ్యున్నతికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ అభిప్రాయ పడ్డారు. గిరిజన గ్రామాలలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన వాతావరణం పట్ల అవగాహన కలిగించడంతో పాటు ఉచిత వైద్య శిభిరం ద్వారా ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో పాటు అరోహన్ ట్రైబల్ సొసైటి, కృషి విజ్ఞాన కేంద్ర, రోటరీ విశాఖ పెరల్ సిటి సంయుక్తంగా జిమ్‌సర్ ఆసుపత్రి వైద్యులతో కలసి ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించి ఉచిత మందులు అందించాయి అని చెప్పారు. అదేవిధంగా స్థానిక గిరిజనులకు తాగు నీటిని శుభ్ర పరుచుకునే విధానం, స్థానికంగా లభించే ఉత్పత్తులతో ఉపాధిని పెంచుకొనే పద్దతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు సోకకుండా రక్షించుకొనే పద్ధతులను వివరించారు. అలాగే గ్రామాలలోని యుక్త వయస్సుల్కెన బాలికలకు రుతుస్రావం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తులను వివరించారు. పోషకాహర లోపాల వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. వైద్య శిభిరం ఏర్పాటు పట్ల జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి సహకారం అందించారు.

## ఘనంగా మొదలైన భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు

భీమిలి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు శనివారం హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వందేళ్ల చరిత్రకు గుర్తుగా నిర్మించిన పైలాన్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు సహా స్కూల్ లో చదువుకున్న అనేకమంది దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చారు. జార?ండ్ రాష్ట్రంలో ఐజీగా పనిచేస్తున్న పూర్వ విద్యార్థి క్రాంతికుమార్ మాట్లాడుతూ ఏడవ తరగతిలో జిల్లాలో 3 వ ర్యాంకు వచ్చినా ప్రభుత్వ స్కూల్ వైపే మొగ్గు చూపించడానికి ఇదే స్కూల్లో టీచర్ గా పని చేసిన తన తండ్రే కారణమని చెప్పారు. స్వతంత్రంగా ఆలోచించడానికి, ఎదగడానికి ప్రభుత్వ స్కూల్లో విద్యాభ్యాసమే సరైన ఎంపికని అన్నారు. విద్యార్థులకు స్కూల్ అనేది రెండో ఇంటి లాంటిదని తెలిపారు. స్కూల్ అంటే చదువు ఒకటే కాదని, ప్రతి విద్యార్థిది స్కూల్ తో విడదీయలేని అనుబంధమని పేర్కొన్నారు. మరో పూర్వ విద్యార్థి, ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ మహీధర్ తాను చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ భీమిలి హైస్కూల్ ను మోడల్ స్కూల్ గా ప్రకటించాలని, విద్యార్థుల కోసం భీమిలిలోని ఇండోర్ స్టేడియం, అవుట్ డోర్ స్టేడియంలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శతాబ్ది ఉత్సవాల సావనీర్ ను గంటా శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు పట్నాల జగన్మోహన్ రావును, ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా గంటా సన్మానించారు. పూర్వ విద్యార్థుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మైలపల్లి లక్ష్మణరావు, పార్వతీశం, షణ్ముఖరావు, పాపయ్యశెట్టి, కె.ఎస్.ఎన్. మూర్తి, బసవ కృష్ణమూర్తి, కాళిదాసు, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపుల వ్యాఖ్యపై దీటుగా జవాబు ఇచ్చిన జీవీఎల్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :

బడ్జెట్ కేటాయింపుల వ్యాఖ్యపై కాంగ్రెస్ ఎంపీ జయరాం రమేష్ వ్యాఖ్యలకు మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దీటుగా జవాబు ఇచ్చారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు సరైన కేటాయింపులు చేయలేదని ఉద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎంపీ జయరాం రమేష్ వ్యాఖ్యలకు తీవ్రంగా ఆయన ఖండించారు. సీనియర్ బీజేపీ నేత, మాజీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఎక్స్ ద్వారా ఘాటైన జవాబు ఇచ్చారు. ఈ సందర్భంగా జయరాం రమేష్ ను ఉద్దేశించి మొసలి కన్నీళ్ళు ప్రజలను ఆకట్టుకోవు అంటూ బుయ్యబట్టారు. ఏపీ ప్రజలు బడ్జెట్ కంటే ముందు కేంద్రంచే భారీ బొనాంజా అందుకున్నారని, మోడీ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ.11,442 కోట్ల ప్యాకేజీ, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రో ప్రాజెక్ట్ కు 2 లక్షల కోట్ల పెట్టుబడులు, తోపాటు రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ కు 15,154 కోట్ల కేటాయింపులు, పోలవరం ప్రాజెక్టుకు చేసిన కేటాయింపులు, ఇంకా మారెన్నో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని సీనియర్ బీజేపీ నేత, మాజీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తెలియ చేసారు.

## ఆడారి తులసి రావు పాడి రైతులకు చేసిన సేవలు మరువలేము.. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

విశాఖ డైరీ చైర్మన్ కీర్తిశేషులు ఆడారి తులసీరావ్ రెండవ జయంతి సందర్భంగా స్వర్గీయ తులసి రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పి ంచిన సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పాడి రైతుల కోసం ఎనలేని సేవలు చేశారని ఆయన సేవలు మరువలేమని ఉత్తరాంధ్రలోనే కాకుండా రాష్ట్రంలో విశాఖ డైరీ డైరీ ని అభివృద్ధి బాటలోనికి తీసుకెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ చైర్మన్ తులసి రావు కుమారుడు ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ రామాకుమారి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశంస

### మధ్యతరగతి ,ఉద్యోగులకు ఊరటనివ్వడం పట్ల హర్షం...

7వ పేజీ నుంచి తరువాయి

భారత్" లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగే విధంగా ఆదాయపు పన్ను మినహాయింపు రూ.12 లక్షల వరకు పెంచడంతో పాటు, పన్ను స్లాబుల సంఖ్య తగ్గించడం మంచి పరిణామం గా అభివర్ణించారు. వ్యవసాయం , రైతుల కోసం 100 జిల్లాల్లో "ధన్ ధాన్య కృషి యోజన" ప్రవేశపెట్టి, 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చారన్నారు అని చెప్పారు. ఎమ్ ఎస్ ఎమ్ ఈస్ స్టార్టప్‌లకు మద్దతుగా సూక్ష్మ పరిశ్రమలకు రూ.10 కోట్లు, స్టార్టప్‌లకు రూ.20 కోట్లు కేటాయింపు ద్వారా యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించారన్నారు. అలాగే మహిళా సాధికారత సాధన కోసం మహిళల ఆర్థిక స్వావలంబన, ఆరోగ్య భద్రత కోసం కొత్త పథకాలు, పన్ను రాయితీలు, అదనపు నిధుల కేటాయింపు జరిగిందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కోసం మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్" ద్వారా నౌకాయాన అభివృద్ధి , "అర్బన్ చాలెంజ్ ఫండ్" ద్వారా నగరాల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రాంతీయ వైమానిక కనెక్టివిటీ పెంచేందుకు వెనుకబడిన ప్రాంతాలకు అనుసంధానం చేసేందుకు విమాన ప్రయాణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. "జల్ జీవన్ మిషన్" పొడిగింపు ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు లక్ష్యంగా 2028 వరకు దీన్ని కొనసాగింపు చర్యగా తీసుకున్నారన్నారు. రైతులకు ఇచ్చే వడ్డీ రాయితీ రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచి రైతన్నను ప్రోత్సహించారని తెలిపారు. ఈ బడ్జెట్ సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహిస్తూ, ఉత్పాదకతను పెంచేలా, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఉన్న ఈ బడ్జెట్ చారిత్రాత్మక బడ్జెట్ గా మాధవ్ అభివర్ణించారు. ప్రభుత్వం తీసుకున్న నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు. ప్రజలకు మంచి బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు ప్రధాని నరేంద్రమోడీకు,ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కు మాధవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## బీచ్‌లో వ్యక్తిని కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డులు

విశాఖపట్నం జీవీఎంసీ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:




అనారోగ్య కారణంగా ఆర్కే బీచ్ లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ కాపాడారని జివిఎంసి స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వద్ద మత్స్యదర్శిని సమీప బీచ్ లో విశాఖపట్నం ఎన్.ఎ.డి ప్రాంతానికి చెందిన నున్న చిట్టిబాబు (వయసు 72 సంవత్సరాలు) అనే వ్యక్తి అనారోగ్య రీత్యా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని, అక్కడే విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీ లైఫ్ గార్డు ఆనంద్, ధనరాజ్, అరవింద్, పోలిరాజు ఆయన ను కాపాడి సిపిఆర్ చేసి పోలీసుల సహాయంతో చికిత్స కొరకు అంబులెన్స్ లో కేజీహెచ్ కు తరలించడం జరిగినదని స్పోర్ట్స్ డైరెక్టర్ తెలిపారు

## దేవాలయాలలో వివాహల టెండర్లు రద్దు చేయాలి

### విస్మరిస్తే నిరాహర దీక్ష

### సనాతన హిందూధర్మ పరిరక్షణ సమితి జేఏసీ



సింహాచలం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త..

దక్షిణ భారతదేశంలో ప్రముఖ దేవాలయాల్లో ఒకటేనా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అధికారులు ఇక్కడి విచ్చేయు భక్తులనుండి వివిధ రకాలుగా నిలువు దోపిడీ చేస్తున్నారని అందులో భాగంగా శ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి కొండపైన నిరుపేద భక్తులు వివాహములు చేసుకునేందుకు దేవస్థానం అధికారులు టెండర్లు వేసి పెళ్లి చేసుకునేందుకు గుత్తే దారుడి ద్వారా అధిక మొత్తం లో వసూళ్లు చేస్తున్నారు. ఇదివరకు ఎన్నాడూ లేని ఆచారాన్ని రెండు సంవత్సరాలుగా నడుపుతున్నారు. ఈ విషయం పై మా సంస్థ ద్వారా పలుమార్లు అధికారులకు వినతులు సమర్పించినా ఉపయోగం లేదు. దేవస్థానాలలో ఉద్యోగాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్న అధికారులు హిందూ దేవాదాయ ధర్మాన్ని, సంస్కృతిని తుంగలో త్రోక్కుతున్నారు అనటానికి ఇదే తార్కనం. జనవరి 22 న కొండపైన పెళ్లి మండపాల కోసం టెండర్లు పిలిచి అర్ధాంతరంగా నిలిపివేయటం హర్షనీయం. అయినను కొండపైన వివాహములు జరుపుకునేందుకు అనువైన ప్రదేశములు వసతిగాని, మంచినీటి సదుపాయం కానీ, పెళ్లి భోజనాలు చేయుటకు అనువైన సత్రములు గానీ లేకుండా ఇక్కడే మ్రోక్కుకున్న పాపానికి భక్తులను ఆర్థిక వనరుగా బావించి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, హిందూ సాంప్రదాయం లో వివాహం అనేది అతి ముఖ్యమైనది. అటువంటి ప్రధానమైన గట్టాన్ని ఆర్థిక వనరుగా దేవస్థానం మలచుకోవడం దుర్భరం. దీనికి మా సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ద్వారా పది నుండి 15, ముత్యాల మండపాలను వాటికి సంబందించిన అలంకరణ, ఉచితముగా ఏర్పాటు చేస్తామని సింహాచలం దేవస్థానం కార్యనిర్వాహనాధికారి లిఖిత పూర్వకముగా తెలియజేయడం జరిగిందని . కోట్లకు కోట్లు డబ్బులు ఇస్తామంటే దేవున్ని కూడా వేలం వేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. ఈనిర్ణయాన్ని వెనుకకు తీసుకోకుంటే నిరాహర దీక్ష చెపకడతామని జేఏసీ కన్వీనర్ తెలియజేస్తిన్నాము.ఈ సమావేశంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి జేఏసీ కన్వీనర్ పూడిపెద్ది శర్మ, తెలిపారు. సెక్రటరీ శ్రీసాల రవీంద్ర, బిజెపి, ఎస్సీ మోర్చా స్టేట్ మెంబెర్ మాధవీ లత, బిజెపి దార్మిక సెల్ కో కన్వీనర్ ఫణి, వి. హెచ్ పి 98 వార్డ్ ప్రకండ అధ్యక్షుడు నాగబూషణం తదితరులు పాల్గొన్నారు.

## ముగింపు దశకు చేరుకుని 18వ సిఎంఆర్ అయిస్ట టెన్నిస్ టోర్నమెంట్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :




18వ సీఎంఆర్ అయిస్ట టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్ దశకు చేరుకుంది ఈరోజు ఉదయం నుంచి ఆఫీసెస్ క్లబ్లో అన్ని కేటగిరిలో సెమి ఫైనల్స్ మ్యాచ్ జరిగాయి ముఖ్యంగా 55 ప్లస్ సింగిల్స్ మ్యాచ్లో తమిళనాడు కు చెందిన మణికన (6-1, 6-1 ) బెంగళూరు కు చెందిన రావత్ గెలిచి పైన చేరారు 45 ప్లస్ డబుల్స్ మ్యాచ్లో కే బాబ్జి, ఎం వి ఎల్ న్ రాజు జోడి ( 6-1, 6-2 ) తో రఘు రామ్ రాజు, మధు జోడి పై గెలిచి ఫైనల్స్ కు చేరారు ఫైనల్స్ మ్యాచలన్నీ రేపు ఉదయం ప్రారంభమవుతాయి తదుపరి విజేతలకు బహుమతి ప్రధానం జరుగుతుంది చిల్డ్రన్స్ టోర్నమెంట్ కూడా సెమీఫైనల్స్ పోటీలు జరిగాయి అండర్ 14 బాలుర లో రేవంత్ ( 7-4 ) స్కోర్ తో దత్రెష్ అండర్ 14 లో బాలికలో వి పరిణిత ( 7-3) తో కావ్య పై గెలిచారు అండర్ 12 బాలుర లో కార్తిక్ నరిసింహ (7- 6) తో మనివి పై గెలిచారు బాలికల మ్యాచ్ లో జి సురక్షన్ (7-5) స్కోర్ తో ఆయుష్మీమ్ పై గెలుపొందింది వీరికి కూడా రేపు ఉదయం ఫైనల్స్ మ్యాచులు ఆఫీసర్ క్లబ్ లో జరుగుతాయి అని చిల్డ్రన్స్ టోర్నమెంట్ ఆర్గనైజర్ నడింపల్లి కృష్ణంరాజు తెలిపారు ఈ టోర్నమెంట్ డైరెక్టర్ కే సతీష్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డీ ఎస్ ఎన్ రాజు అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్.

## డ్రగ్స్ వినియోగంతో భవిష్యత్తు నాశనం

ఆనందపురం, జనవరి 1, ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల వినియోగం వలన విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని సీఐ చింతా వాసు నాయుడు చెప్పారు. మండలంలోని గుడిలో ఉన్న ఏక్యూజె కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా మాదిగ ద్రవ్యాల వినియోగం-నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వాసు నాయుడు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగం వలన ఆరోగ్యం పాడవడంతోపాటు మనుషులు మానసిక రోగులుగా మారిపోతారని చెప్పారు. దీని వలన విచక్షణా జ్ఞానం కోల్పోతారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను నేర్చుకుని భారత దేశ భవిష్యత్తుకు వారధిగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.సుధారాణి, ఎన్ఎస్ఎస్ పీవో పవన్ కుమార్ పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలి

### అగనంపూడి కె.ఎస్.ఎన్.రెడ్డి నగర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



అగనంపూడి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.

చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గాజువాక మండలం అగనంపూడి కె.ఎస్.ఎన్. రెడ్డి నగర్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహార ప్యాకెట్లు, పాలు, గుడ్లను పరిశీలించారు. పిల్లల హాజరు శాతాన్ని, ఉద్యోగుల హాజరు పట్టీలను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. క్రమం తప్పకుండా చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ అక్కడి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కుశల ప్రశ్నలు వేశారు. ఆయన వెంట స్థానిక జడ్పీ, ప్రశాంతినగర్ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలీసు అదుపులో క్రికెట్ బెట్టింగ్ ప్రధాన ముద్దాయి

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :

క్రికెట్ బెట్టింగ్ కేసులో ప్రధాన ముద్దాయును చాకచక్యంగా విశాఖ పోలీసులు పట్టుకున్నారు. క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాలు వైజాగ్ సిటీలో నిర్వహిస్తున్నారు. అను సమాచారం మేరకు విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో సిటీ టాస్క్ ఫోర్స్ , సైబర్ క్రైమ్ పోలీస్ సమిష్టిగా పెదవాల్తేరు, డాక్టర్స్ కాలనీ లో గాయత్రి టవర్స్ వద్ద ఒక ఇంటిపై రైడ్ నిర్వహించారు. అక్కడ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఒక నిందితున్ని గుర్తించారు . అతని వద్దనుండి ఒక లాప్టాప్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. వాటిని పరిశీలించి బెట్టింగ్ కోసం ఉపయోగిస్తున్న 80 బ్యాంకు ఎకౌంటులను గుర్తించి . వాటిలో ఉన్నటువంటి సుమారు 45 లక్షలు రూపాయలు ఫ్రీజ్ చేశారు. అందులో బ్యాంకు నుంచి సమాచారం అందుకున్న కొన్ని అకౌంట్లను పరిశీలించగా సుమారు 178 కోట్లు ట్రాన్సాక్షన్ జరిగినట్లు కనుగొన్నారు. ఇంకా కొన్ని అకౌంట్ యొక్క సమాచారం రావలసి ఉన్నట్లు సమాచారం. ఈ అక్కౌంట్స్లో చాలా వరకు మ్యూల్ అక్కౌంట్స్ ఉన్నట్టు గుర్తించారు.అరెస్టు చేసి ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగింది. బ్యాంకు కరెంటు అకౌంట్స్ ను అతనికి తెలిసిన వ్యక్తిల పేర్ల మీద ఓపెన్ చేసి వాటిని బెట్టింగ్ నిమితం వాడుతువుంటాడు. ఈ ముద్దాయి ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీ ల గురుంచి సమాచారం వెలుగులోకి వచ్చింది, వారిని బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాలను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని తెలిపారు.

## ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకున్న విశాఖ డైరీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :




భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా ఇచీవర్స్ అవార్డును విశాఖ డైరీ ఎండి ఎస్వీ రమణ అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన సిఎంఎ హెచ్ వర్సెస్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వ్యాపార రంగంలో రోల్ మోడల్ గా ఉన్నందుకు ఈ అవార్డును ఆయనకు వరించింది

## 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

### ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు చేయాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖ పట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 08.00 నుంచి సాయంత్రం 04.00గంటల వరకు జరగనుందని, ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 29వ తేదీ నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమాలు కచ్చితంగా అమలు చేయుటకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాల్ని కచ్చితంగా అమలు చేయుటకు కమిటీలను నియమించినట్లు ఆయన తెలిపారు. అనకాపల్లి డివిజనల్ డెవలప్మెంట్ అధికారిని జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులను డివిజన్ స్థాయి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు అధికారులుగా నియమించడం అయినది అని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో పర్యవేక్షణ అధికారులు గా నియమించినట్లు తెలిపారు. డిసెంబర్ 30, 2024న వెలువరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 2802 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు చర్యలు తీసుకున్నామని, దానిలో భాగంగా వివిధ స్థాయి అధికారులతో కూడిన 27 ఎంసీసీ బృందాలను నియమించామని చెప్పారు. అలాగే మండలానికి ఒకటి చొప్పున 24 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారులు షేక్ ఆయిషా, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ వాసు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బొలిశెట్టి శ్రీనివాసరావు, బిజెపి పార్టీ ప్రతినిధి వి రమేష్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి జి చిన్నారావు, ఐ ఎన్ సి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మీసాల సుబ్బన్న, వైఎస్సార్ సీపీ పార్టీ ప్రతినిధి టి షణ్ముఖ, ఆప్ పార్టీ ప్రతినిధి కె హరినాథ్ బాబు, సిపిఐఎం ప్రతినిధి బి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా పించన్లు పంపిణీ..!

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సూచన మేరకు అన్ని గ్రామాల్లో పింఛన్దారులకు పింఛన్లు అందజేసేందుకు తెల్లవారుజామున 5:00కి అధికారులు వారి ఇళ్ల ముందు ప్రత్యక్షమయ్యారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మొట్టమొదటిగా ఉపమాక పంచాయతీ పరిధిలో వృద్ధులకు తెల్లవారుజామున ఐదు గంటలకే పింఛన్ అందజేశారు. అనంతరం అన్ని గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ప్రారంభమైంది. ఇది ఇలా ఉండగా మండల పరిషత్ కార్యాలయం నుంచి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇన్ఛార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, లతోపాటు కార్యదర్శులు మూర్తి, పివిపి రాజశేఖర్, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ మూర్తి, తదితరులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పింఛన్లు పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనేది ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. సాయంత్రానికి సుమారు 90 శాతం మొదటిరోజు పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. అన్ని గ్రామాల్లో అన్ని విభాగాలకు చెందిన అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది సంయుక్తంగా పింఛన్లు అందేటట్లు చొరవ చూపడం పట్ల ఎండిఓ దెందుకూరు సీతారామరాజు అభినందించారు. మిగతా వారికి మూడో తేదీ వరకు సమయం ఉండడం వలన అందజేస్తామని, ప్రధానంగా వారు అందుబాటులో లేకపోవడం వలన తప్ప లేకపోతే నూటికి నూరు శాతం పూర్తి చేసే వాళ్లమని చెప్పారు. ఆయనతోపాటు ఉప్మాక పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



## పేకాట శిబిరంపై దాడి..!

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామ శివారులో గుత్తి చప్పుడుగా పేకాట ఆడుతున్న ఒక శిబిరంపై సీఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో దాడి చేశారు. శనివారం సాయంత్రం పేకాట శిబిరం జరిపిన దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొనగా వారిపై కేసు నమోదు చేసి వారి వద్దనున్న 6340 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై సన్నీ బాబు తెలిపారు. హెచ్ సి లు వెంకట్రావు ,కానిస్టేబుల్ సత్యనారాయణ, హొంగార్డ్ రాజు ఉన్నారు.

## పలు సమస్యల పరిష్కారం..!

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నెలలో చివరి శనివారం మండల స్థాయిలో ప్రత్యేక అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో పలు సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారు. ఎండిఓ దెందు కూరి సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తి, ఎస్సై సన్నీబాబు తదితరులు కలిసి మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక గ్రామంలో ఉన్న భూ సమస్యకు సంబంధించి ఇరు పక్షాలతో సమావేశం అయ్యారు. ఇదే కాకుండా ఉపమాక గ్రామానికి సంబంధించిన కొన్ని విషయాలు పై చర్చించి పరిష్కరించే దిశగా పనిచేశారు.

## విద్యార్థిని లలితకు అభినందనలు..!

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అక్కడ ఏర్పాటుచేసిన పెరేడ్లో భాగస్వాములైన నక్కపల్లి గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని లలిత ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా లలితను అభినందిస్తూ మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ వేడుకల్లో రాష్ట్ర స్థాయిలో ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు ఒక్కొక్క పాఠశాల నుంచి ఒక్కొక్కరు హాజరయ్యారని వారిలో లలితకు ప్రథమ స్థానం వచ్చిందని ప్రిన్సిపల్ సువర్ణ కుమారి అభినందిస్తూ చెప్పారు. ఇటువంటి గొప్ప అవకాశం మా పాఠశాల గ్రామం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

## జాతీయ రహదారిపై భారీ వాహనం.!

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త




నక్కపల్లి జాతీయ రహదారిపై ఒక భారీ వాహనం కనిపించింది కాకినాడ నుంచి ఒరిస్సా రాష్ట్రం గోపాలపురం వెళ్లేందుకు ఈ వాహనం గత నెల 24న బయలుదేరింది.! రోజుకి 20 కిలోమీటర్లు మాత్రమే వెళుతుంది శనివారం టోల్ ప్లాజా వద్ద వాహనం ఆగింది. జాతీయ రహదారిపై ఈ భారీ లారీ వెళుతున్నంతసేపు కొంతసేపు ట్రాఫిక్ ఎక్కడకక్కడ నిలిచిపోయినప్పటికీ హైవే పోలీసులు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

## ఈనెల3న సామూహిక అక్షరాభ్యాసం

చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



చోడవరం ఉషోదయ పబ్లిక్ స్కూల్లో జర్రిపోతుల రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా నెల మూడో తేదీన ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్టు రమణాజి తెలిపారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ కావలసిన పూజ సామాగ్రి ఉషోదయ స్కూల్ యాజమాన్యం వారే సమకూర్చుతారన్నారు. కాబట్టి చిన్నారుల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ చిన్నారులను అక్షరాభ్యాసం చేయించుకోవాల్సిందిగా కోరుతూ విజ్ఞప్తి చేసారు. ఉషోదయ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్, డీన్ వెంకట వాసు పాల్గొన్నారు. తల్లితండ్రులు ముందుగా వారి పేరునుఈ ఫోన్ నెంబర్ 8121417970 నమోదు చేసుకోవాలన్నారు.

## అవంతిలో ముగిసిన జాతీయ సాంకేతిక సమావేశం

మాకవరపాలెం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త




అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 31 ఫిబ్రవరి 1 తేదీల్లో జరిగిన రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సమావేశం ముగిసింది. అవంతి విద్యాసంస్థల చైర్మన్ మాజీ మంత్రి ముత్యం శెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన హిందుస్థాన్ షిప్ యార్డ్ జనరల్ మేనేజర్ డి శ్రీనివాసరావు (విశాఖపట్నం) విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. నైతిక విలువలతో కూడిన విద్య నేర్చుకున్నప్పుడే నేర్చుకున్న విద్య సమాజానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు నిరంతరం జ్ఞానం సంపాదించాలని, ఇప్పుడే నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలరని అన్నారు. కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల అధినేత వచ్చు శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశానికి యువత విలువైన ఆస్తిగా పరిగణిస్తూ భారతదేశ గొప్పతనాన్ని స్వామి వివేకానంద ప్రపంచానికి చాటి చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండు రోజుల ఎనర్జీ 2025లో పోటీలలో గెలుపొందిన విజేతలకు అందిస్తూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. జేఎన్టీయూ డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ కే.బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సాంకేతిక విజ్ఞానంతో పాటు మేనేజ్మెంట్ నైపుణ్యం కూడా అభివృద్ధి అవుతుందన్నారు. ఇంజనీరింగ్ అనుకున్నవారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి ఉపాధి సంపాదించాలంటే ప్రతిరోజు తరగతి గదిలో కష్టపడి పాఠాలు చదువుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ ఫోన్లు వాడకం తగ్గించాలన్నారు. అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి. మోహన్ రావు మాట్లాడుతూ వంతి కళాశాల తో పాటు వివిధ కళాశాలలకు చెందిన 54 సాంకేతిక నమూనాలు, 230 పేపర్ ప్రజెంటేషన్, 86 పోస్టల్ ప్రజెంటేషన్, 170 గ్రూపులు టెక్నికల్ క్విజ్, కోడ్ హట్లో పాల్గొన్నట్లు తెలిపారు. శుభాకాంక్షలు గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా పదివేల రూపాయలు ద్వితీయ బహుమతిగా 5000 నగదు ప్రకటించారు. ప్రథమ బహుమతిగా భాస్కర్ నిరంజన్ రెడ్డి(ఈఈఈ నర్సీపట్నం) సూర్య రష్మీ ఆధారిత పాడైన రాలు పట్టాను గుర్తించు నమూనాకు, ద్వితీయ బహుమతిగా ఉదయ్ సిహెచ్ అజయ్ కుమార్ సాయి సతీష్ వర్ధన్( ఎన్ఎస్ఆర్ఐటి విశాఖపట్నం) నదులు చెరువులలో చెత్త సేకరించే పడవ నమూనా, పేపర్ ప్రజెంటేషన్లో ప్రథమ బహుమతిగా సంజయ్ కుమార్ (అవంతి), ద్వితీయ బహుమతి మోహన్, సత్య గణేష్ భాగాలలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస పినిశెట్టి( ఐఐటి భువనేశ్వర్) డా.జి.రవి కిరణ్ శాస్త్రి (ఎన్ఐటి మెకానికల్ ఇంజనీర్) పీహెచ్ రాములు (ఎన్ఐటి వరంగల్) బి వల్లభరావు (పైతాటెక్ ఎండి) కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు చైర్మన్ శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ మోహన్రావు కాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం అవంతి ఇంజనీరింగ్ విద్యార్థులు అలరించిన సాంస్కృతిక నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి పెద్ద పీట

అనకాపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కి భారీ కేటాయింపులు చేశారని, అత్యధికంగా పోలవరం ప్రాజెక్టు కోసం 5936 ఓట్లు కేటాయించారని, గతంలో కంటే అధికంగా ప్రాధాన్యత ఇచ్చారని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంట్గా 12,157 కోట్లు ఇచ్చారని, వీటితోపాటు స్టీల్ ప్లాంట్కి 3295, విశాఖపట్నం పోర్టుకు 730 కోట్లు, రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి 122 కోట్లు, రాష్ట్రంలో రోడ్లు బ్రిడ్జిలు నిర్మాణానికి 240 కోట్లు, ఏపీ ఇరిగేషన్ లెవ్లీహుడ్ ఇంప్రూవ్ మెంట్ ప్రాజెక్టు రెండవ దశకు 242.50 కోట్లు కేటాయించారని తెలిపారు. గత ఏడు నెలలలో ప్రకటించిన మూడు లక్షల కోట్లు కాకుండా అదనంగా కేటాయించినందుకు ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాంకు అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్లో ఆదివాసీ అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త



పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా ఆదివాసీ అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసీగిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ఆరోపించారు. వికసితభారత్ అంటూ ప్రచార్బాటం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదివాసులకు మరింత పేదరికంలో దిగజార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. దేశ మొత్తం బడ్జెట్ కేటాయింపులు 50,65,345 కోట్ల రూపాయలో దేశ ఆదివాసీ జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా 8.8 శాతం నిధులు కేటాయించాలి ఆదివాసీ సబ్ ప్లాన్కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేశారని ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని ఆదివాసీ అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు, బడా కాంట్రాక్టర్ల ప్రయోజనాలకు లబ్ది చేకూర్చే రంగాల్లో గణనీయమైన కేటాయింపులు చేసారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఎడాది ఏకంగా 2000 కోట్లకు పెంచారని ఆదివాసీ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఐటిడిఎలకు నిధులు కేటాయింపు లేకపోవడంతో నేటికీ డొలిమోతలే శరణ్యమౌతున్నాయని ఆదివాసీ ప్రాంతంలో రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాడానికి ఆదివాసీల బడ్జెట్ కేటాయింపులు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజాప్రతినిధులు పార్లమెంట్లో వొత్తిడి చెసి ఆదివాసీ ప్రాంతంలో అభివృద్ధికి కృషి చెయ్యాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు

## ఫించన్ల పంపిణీ పకడ్బందీగా నిర్వహించండి .. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

అరకులోయ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



ఫించన్ల పంపిణీని అత్యంత పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఫించన్ పంపిణీ సిబ్బంది, అధికారులను ఆదే శించారు. శనివారం అరకులోయ మండలం ఆర్ డుంబ్రిగుడ గ్రామంలో కలెక్టర్ స్వయంగా ఫించన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్దిదారుల సంతృప్తే ముఖ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి లబ్దిదారునికి వారి ఇంటివద్దే ఫించన్ పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేసారు. మొదటి రోజైన శనివారం సాయంత్రం 4గంటల సమయానికి 78 శాతం పైగా ఫించన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 1,23,361 మంది ఫించన్ లబ్దిదారులకు రూ. 51,74,02,500లు ప్రభుత్వం విడుదల చేసిందని, సాయంత్రం 05.00 గంటలకు 1,15,342 మంది లబ్దిదారులకు రూ.48,25,58, 000లు పంపిణీ చేయడం జరిగిందని అంటే 93.5 శాతం పంపిణీ జరిగిందని, మిగిలిన వారికి సోమవారం పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. కుటుంబంలో పింఛను తీసుకునే భర్త చనిపోతే ఆ పింఛను మొత్తాన్ని అతని భార్యకు వితంతువు కేటగిరీ కింద వెంటనే ఇచ్చే కార్యక్రమా న్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, అదేవిధంగా మూడు నెలలుగా పింఛన్ తీసుకోని లబ్దిదారులకు కూడా రెండు, మూడు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి ఇదే నెలలో ఒకేసారి అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇంటివద్దే పింఛన్లు అనే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. డిఆర్డిఎ పిడి వి. మురళి, ఎంపిడిఓ లవరాజు , ఎపిడి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతితో సుస్థిరమైన పర్యాటక అభివృద్ధి చేస్తాం

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

అరకులోయ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ఆంధ్రా ఊటీలో గిరిజన సంస్కృతితో సుస్థిరమైన పర్యాటక అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. అందాల అరకలోయ పూల బొకేలను రాష్ట్రా నికి తొలి పరిచయం చేస్తామని చెప్పారు. చలి అరకు ఉత్సవం రెండవ రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శనివార ము ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పార్కుకు విళుదగల్ అని నామకరణం చేశారు. జిల్లా కలెక్టర్ అమ్మ షణ్ముగ వల్లి పేరిట మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు ప్రాంతంలో పూల పెంపకానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. బొకెల తయారీలో నైపుణ్యం వున్నవారిని తీసుకు రావడం జరిగిందని అన్నారు.వారితో గిరిజనులకు తగిన శిక్షణ అందిస్తామని చెప్పారు. బొర్రా నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు సైకిల్ తొక్కడం పోటీని ప్రారంభించామని చెప్పారు.సైకిల్ రైడ్లో 20 మంది పాల్గొన్నారని తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మొట్టమొదటిసారిగా సైకిల్ రైడ్ నిర్వహించామని పేర్కొన్నారు. అరకు అబ్బాయి ద్వితీయ స్థానంలో నిలిచారని అన్నారు.అరకు బ్రాండ్ సైకిలిస్ట్గా తయారై రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ఆయన ఏజెన్సీకి మంచి పేరుతెస్తాడ న్నారు. అయకు ఐటిడిఎ నుండి రైడ్ సైకిల్ స్పాన్సర్ చేస్తామని ప్రకటించారు. 2వ తేదీన సుంకర మెట్ట నుండి గాలికొండ వ్యూ పాయింట్ వరకు ట్రెక్కింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఫ్యాషన్ షో నిర్వహిస్తామని చెప్పారు.మూడవరోజు వివిధ సంస్కృతి కార్యక్రమాలు,ఫోక్ సింగర్ మంగ్లీ పాటలు పాడతారని తెలిపారు. సైకిల్ రైడ్ విజేతలకు బహుమతులు అందజేశారు. మధ్య ప్రదేశ్ కు చెందిన ఓ.పి. అగర్వాల్ (66) మొదటి స్థానం, అరకు లోయ మండలం దండబాడు గ్రామానికి చెందిన పాంగీ అజయ్ (13)ద్వితీయ, విశాఖకు చెందిన ప్రియదర్శిని తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డీ.ఎఫ్ ఓ ఉమా మహేశ్వరి, ఎం.పి.డి.ఓ లవరాజు, డిఎల్ పి వో పి.ఎస్.కుమార్,పి.ఆర్. డి.ఈ రామం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల పోటీలో బహుమతులు గెలుచుకున్న చింతపల్లి పాలిటెక్నిక్ విద్యార్థులు

చింతపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త




నంద్యాల జిల్లా మహానంది వ్యవసాయ కళాశాల ఆవరణలో ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు చింతపల్లి ప్రాంతీయ పరిశోధనా స్థానం సేంద్రి య వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు రెండు బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వామి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన వంతల అమృత సోలో సింగింగ్ కేటగిరిలో మొదటి బహుమతి గెలుచుకోగా, గ్రూప్ డాన్స్లో ఇదే కళాశాలకు చెందిన విద్యార్థినిలు చేసిన దింసా నృత్యానికి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు, డాక్టర్ బాలకృష్ణ రెడ్డి, డాక్టర్ బయ్యపురెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొని బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసీలకు కేంద్ర బడ్జెట్లో అన్యాయం

### సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులు న్నాయని విమర్శించారు. పి.ఎం జన్మాన్ పథకంలో పి.వి.టి.జిలకు ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు పెంచాలని కోరిన పెన్చకపోవడం దారుణ మన్నారు. ఇల్లు నిర్మాణానికి భారంగా మారిందని అన్నారు. పి వి టి.జిలాపై సవతి తల్లి ప్రేమ మాత్రమే చూపిస్తున్న మోడీ పాలనన్నారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 8 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం (2.36) శాతం 1,29,249 మాత్రమే కేటాయించారు. 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలని జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస ప్రశ్నించారు.

## అరకు చలి ఉత్సవాలను తిలకించిన మంత్రి శ్రీనివాస్

### హెలికాప్టర్ రైడ్ మధురానుభూతినిస్తుంది

అరకులోయ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



అరకులోయలో జరుగుతున్న అరకు చలి ఉత్సవాలను శనివారం రాష్ట్ర చిన్న తరహా మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మరియు సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా తిలకిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ అరకు చలి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అరకు చలి ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలను తిలకించెందుకు ఇతర రాష్ట్రాల నుండి కూడా సందర్శకులు తరలివస్తున్నారన్నారు. కాగా కేంద్రం ప్రకటించిన బడ్జెట్ మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలంగా ఉందన్నారు. ముఖ్యంగా రైతాంగంకు ఉపయోగకరంగా ఉంటుందని, అలాగే విద్యకు పెద్దపీట వేశారని చెప్పారు. రాష్ట్రంలో టాయం పరిశ్రమ ఏర్పాటు కి కేంద్రం మద్దతు తెలియజేస్తుందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మద్దతు ఉందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం కలిసి పయనిస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం హట్టగూడ గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలికాప్టర్ రైట్ను మంత్రి కుటుంబ సమేతంగా తిలకించారు. హెలికాప్టర్లో మంత్రి కుటుంబ సభ్యులు విహరించి అరుకు అందాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. సర్పంచ్ దాసుబాబు, టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబూరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి...!

కూనవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



పాఠశాల విద్యలో సంస్కరణలు పేరుతో తీసుకొచ్చిన జీవోలు వల్ల ప్రాథమిక పాఠశాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని యుటిఎఫ్ కూనవరం మండలం కమిటీ డిమాండ్ చేసింది. అల్లూరి జిల్లా కూనవరం మండల కేంద్రంలోని జిపిఎస్ టేకులబోరు పాఠశాలలో యుటిఎఫ్ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ సబ్ కమిటీ జిల్లా కన్వీనర్ యు వెంకటనారాయణ మాట్లాడారు. పాఠశాల విద్యలో సంస్కరణలు పేరుతో తీసుకుని వచ్చిన జీవోలు వల్ల ప్రాథమిక పాఠశాల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని అన్నారు. విద్యా పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా వాటి నియమాకం జరగాలన్నారు. ఉపాధ్యాయ పోస్టులు తగ్గించుకోవడానికి పాఠశాల విద్యను విధ్వంసం చేసిన జీవో నెంబర్ 117 పై అనేక సందేహాలు ఉన్నాయన్నారు. 1 నుంచి 8 వరకు ఉండే అత్యధిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించడం వల్ల ప్రాథమికోన్నత పాఠశాలలు దాదాపు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో యు.టి.యఫ్. మండల అధ్యక్షులు, ప్రదానకార్యదర్సులు ఎ. నాగేశ్వరరావు, పి. కన్నారావు, కోశాధికారి యం. రాంబాబు, ధనలక్ష్మి, మహతి, శాంతి, గౌతమీ, కుమారి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు కళ్ళకలక వేగంగా వ్యాప్తి చెందుతుంది .. డా.అచ్యుత్

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



కళ్ళకలక వ్యాప్తి వేగంగా చిన్నపిల్లలకు సోకుతుందని జీకేవీధి వైద్యధికారి అచ్యుత్ అన్నారు. శనివారం నక్కబంధ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. కళ్లకలక కారణంగా బాధపడుతున్న చిన్నారులకు వైద్య సేవలు అందించారు.కళ్ళకలక వేగంగా వ్యాప్తి చెందుతుందని ఆ ప్రభావంతో చిన్నపిల్లలకు జ్వరాలు వచ్చే అవకాశాలుంటాయన్నారు. కళ్ళకలక ప్రారంభ దశలో కంటి దురద ఎర్రగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. సీజనల్ వ్యాధుల మాదిరిగా కళ్లకలక వర్షా కాలంలో ఎక్కువగా ప్రభలే అవకాశాలుంటాయన్నారు. కంటి దురద వచ్చినప్పుడు కళ్ళను రుద్దడం ఒత్తడం చేయకూడదన్నారు.కంటి సున్నిత ప్రదేశం కావడంతో రుద్దడం ఒత్తడం చేస్తే ఇన్ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉందని కళ కలక లక్షణాలు కనిపిస్తే అధికంగా గాలి ఉండే ప్రదేశాలలో తిరగరాదని ఎదుటివారిని అధికంగా చూడడం వంటివి చేయరాదని అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ఆకస్మిక తనిఖీలు

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పాడేరు మండలం లోని సుండ్రు పుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష పిఓ డా.వి ఏ స్వామి నాయుడు సందర్శించారు.భోజన సమయంలో విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం భోజనం చేసారు మెనూ పరిశీలించగా పదార్థాలు మెనూ ప్రకారం అమలవడం లేదన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు తగు సూచనలు చేసారు. పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్ సరిగ్గా పనిచేయడం లేదని తెలుసుకుని వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. వాటర్ మోటారుకు సంబంధించిన విద్యుత్ తీగ కాలిబాట దగ్గర నుంచి వెళ్లి ఉండటం ప్రమాదకరమని ఉపాధ్యాయులకు తెలియజేసి దానిని విద్యార్థులకు అందనంత ఎత్తులో వేలాడేలాగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అయన సూచించారు అనంతరం గుడివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల భవనాలు పరిశీలించారు. మనబడి మన భవిష్యత్తుకు సంబంధించి సిపిఎం మెటీరియల్ అన్ని వచ్చిందా లేదా అనే విషయాన్ని తనిఖీ చేసారు.పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న భవిత సెంటర్‌ను సందర్శించారు.సందర్శన సమయంలో భవిత సెంటర్లో ఉన్న ఐఈఆర్‌పిలు ఒక్కరు కూడా విధుల్లో లేరు. విద్యార్థులు ఎవరు అందుబాటులో లేరు. గత జనవరి 10 నుంచి నాయుడు అనే ఐఆర్పి సంతకాలు లేకుండా గైర్హాజరవడం, ఫేషియల్ అటెండెన్స్ యాప్‌లో కూడా రిజిస్ట్రేషన్ అవడం లేదని తెలుసుకొని ఎంఈఓ లపై అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. సంబంధిత ఐఈఆర్‌పిలకు సో కాజ్ నోటీసులను జారీ చెయ్యమని ఆదేశించారు. ఈ సందర్శనలో భాగంగా జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్స్ ,పాడేరు మండల ఎంఈఓ-2 సిఆర్‌పిలు హాజరయ్యారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త

భారత దేశ ప్రథమ పౌరురాలు మన దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరం చాలా దురదృష్టకరం అల్లూరి సీతారామరాజు జిల్లా భారత జనతా పార్టీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ పేర్కొన్నారు. 65 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఇదేనా మీ పార్టీ నేర్పిన సంస్కారం.. ఒక గిరిజన మహిళను, దేశ ప్రథమ పౌరురాలని అవమానించడం దేశంలో మొట్టమొదటిసారిగా చూస్తున్నామని ఈ వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ రామకృష్ణ అన్నారు.

## వేగవంతంగా పింఛన్లు పంపిణీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త




శనివారం రాజవొమ్మంగి మండలంలో పింఛన్లు పంపిణీ వేగవంతంగా సాగిందని ఎంపిడిఓ లోకుల యాద గిరేశ్వరరావు తెలిపారు. ఆరు గంటలకు 94 శాతం పంపిణీ జరిగిం దన్నారు. మండలంలో 6,315 పింఛన్లకు 5,937 పింఛన్ల సొమ్ము లను లబ్ధిదారులకు 144 మంది పంచాయితీ కార్యదర్శులు, సచివాల య ఉద్యోగులు అందించారని వివరించారు. కింద్ర, శరభవరం, రాజవొమ్మంగి లో పింఛన్ల పంపిణీని ఎంపిడిఓ పరిశీలించారు. ఐదు గంటలకే లోదొడ్డి పంచాయితీలో 159 కు 159 పింఛన్లు, అమినాబాద్ పంచాయితీలో 278 కు 277 పింఛన్లు పంపిణీ చేసారని ఎంపిడిఓ వెల్లడించారు.

## ఎన్. సి. సి.18 ఏ బెటాలియన్ అర్మీ వింగ్ విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి. 18 ఏ బెటాలియన్ అర్మీ వింగ్ కాకినాడ వారి ఆధ్వర్యంలో 2023..24 సం. కు విద్యార్థులు ఈ ఏడాది రెండో సంవత్సరంలో కొనసాగుతున్న రీత్యా శనివారం వారికి పాఠశాలలో సామర్థ్యం, వ్రాత పరీక్షలను నిర్వహించడం జరిగిందని ఇన్ ఛార్జ్ హెచ్. యం. శివకృష్ణ తెలిపారు. 2023-24 బ్యాచ్‌కి ప్రాక్టికల్‌కు మొత్తం 47 మంది లో జెడి కు 24, జెడబ్ల్యూ 23లో డ్రిల్ పరీక్షకు జెడి 21మంది, జెడబ్ల్యూ 23 మంది హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు డి వి గోపాల కృష్ణ అన్నారు. ఈ సామర్థ్య పరీక్ష లెఫ్టినెంట్ ఎం.అనిల్ కుమార్, జేశ్విర్ సింగ్, గంగాధర్, ఎన్ఓ సిహెచ్ శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగింది.

## సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక

పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు,శనివారం పాడేరు 274 వార్డు ఐటీడీఏ రేకుల కాలనీలో బీజేపీ, జనసేన, టీడీపీ ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో రవికుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి సంక్షేమానికి పెద్దపీట వేసింది. అధికారం చేపట్టిన 7 నెలల్లోనే అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాల తో ముందడుగు వేస్తోంది. వృద్ధాప్య పెన్షన్ ను రూ 3 వేల నుంచి రూ 4వేలకు పెంచింది. దివ్యాంగుల పెన్షన్ ను రెట్టింపు చేసి రూ 6 వేలు చెల్లిస్తోంది. దీపం -2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తోంది. మెగా డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపింది. డిఎస్సీ ఎన్నికల కోడ్ తరువాత డిఎస్సీ అమలు చేస్తామని , గీత కార్మికులకు 10% మద్యం షాపులను కేటాయించింది. అర్చకుల వేతనాన్ని రూ 10 వేల నుంచి రూ 15 వేలకు పెంచింది. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 5 వేల నుంచి రూ 10 వేలకు పెంచింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు చేసింది. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తోంది. డ్వాక్రాకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 10 లక్షల కు పెంచింది. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టింది. రూ 5 లకే భోజనాన్ని అందిస్తూ అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తోంది. ఇలా అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందుతోంది బీజేపీ,జనసేన, టీడీపీ కూటమి ఎన్డీఏ ప్రభుత్వం అని తెలిపారు.

## ఏఐ ఆధారిత ఈ జెడ్ బుకింగ్‌ను పరిచయం చేసిన ఎయిర్ ఇండియా

విశాఖపట్నంఫిబ్రవరి1, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ప్రపంచ విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఫీచర్ ఈ జెడ్ బుకింగ్‌ను ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు ఏఐ ఏజెంట్‌తోతమ వివరణాత్మక ప్రయాణ ప్రయాణ ప్రణాళికకు టెక్స్ట్ చేయడం లేదా మాట్లాడటం ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న దానికంటే తక్కువ దశల్లో దాని వెబ్‌సైట్‌లో వారి రిజర్వేషన్‌ను పూర్తి చేయవచ్చు. ప్రస్తుతం ఎయిర్ ఇండియా లాయల్టీ ప్రోగ్రామ్ అయిన మహారాజా క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంది, ఈ ఆవిష్కరణ బహుళ స్క్రీన్‌లను నావిగేట్ చేయాల్సిన అవసరం లేకుండా ఎయిర్ ఇండియా వెబ్‌సైట్ ఎయిర్ ఇండియా డాట్ కాంలో తమ టిక్కెట్‌ను బుక్ చేసుకోవడానికి సహాయపడుతుంది.తమ కస్టమర్లకు మెరుగైన మరియు సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించడానికి ఎయిర్ ఇండియా చేస్తోన్న ప్రయత్నంలో మరొక ముందడుగు ఈ జెడ్ బుకింగ్. "కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు వారికి సజావుగా, తెలివైన డిజిటల్ ఇంటర్‌ఫేస్‌ను అందించడానికి సాంకేతికతలను అభివృద్ధి చేయాలనే ప్రయత్నంలో, తీసుకువచ్చామని శాస్త్ర ప్రతినిధి చెప్పారు.

## 1/70 చట్టం జోలికొస్తే ఖబడ్దార్

### కూటమి ప్రభుత్వానికి హెచ్చరించిన వైసిపి నాయకులు

డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త



గిరిజన టెండుల్కర్ గిరిజనులకు కావచంగా ఉన్న 1/70 చట్టం జోలికొస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ సీనియర్ నాయకులు బాకా సింహాచలం, కృష్ణారావు శని వారం హెచ్చరించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 97న రద్దు చేస్తూ బ్యాక్ సైడ్‌ను పూర్తిగా రద్దు చేస్తు న్నామని ప్రకటించారు. మా ప్రభుత్వం ప్రకటించినట్టు కూటమి ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని వారు అన్నారు. స్పీకర్ అయిన పాత్రుడు గిరిజన ప్రాంతం కోసం అనుచిత్య వాక్యాలు చేయడం సరికాదని వారు అన్నారు. గిరిజన ప్రాంతంలో పెసా కమిటీ ముసుగులో గిరిజన ప్రాంతం ఆస్తులను కులగొట్టడానికే డ్రామా ఆడుతున్నారని వారు తీవ్రంగా ఖండించారు. ఖనిజ సంపదమే కన్ను పెడితే ఖబర్దార్ అని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మా నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ బిబి సొర్రు,సీనియర్ వైసీపీ నాయకుడు పి.అశోక్ కుమార్, నాయకులు దాసు, కుల్దర్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలలో 52 కేజీల గంజాయి పెట్టివేత

### ఇద్దరి అరెస్ట్, కారు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలో ప్రధాన కూడలి వద్ద వాహనాలు తనిఖీలు చేపడుతుండగా సీలేరు వైపు నుంచి వస్తున్న కారులో 52 కేజీల గంజాయిని గుర్తించి సీలేరు ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగిందని జీకేవీది సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలిపారు. అత్యాశకులోనై సులభంగా డబ్బు సంపాదించాలనే నెపంతో ఒరిస్సా రాసబెడ ప్రాంతంలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి మైదాన ప్రాంతానికి తరలి స్తున్నట్లు విచారణలో తేలిందని సిఐ వర ప్రసాద్ అన్నారు. పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. గిరిజన ప్రాంతాలలో గంజాయి నివారణ లక్ష్యంగా అనేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ వాటి దుష్ఫలితాలపై ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు తీసుకు వెళ్తున్న అవగాహన లోపంతో కొంత మంది వ్యక్తులు గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని అటువంటివారిని ఉపేక్షించేది లేదన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పట్టుబడ్డ వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అస్తిత్వంపై దెబ్బ కొట్టే వాక్యాలు అర్థరహితం

హుకుంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త




మండల కేంద్రంలో శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో 1/70 చట్టం సవరణ చేయాలని, స్పీకర్ వ్యాఖ్యాలకు నిరసనగా అఖిలపక్షం గిరిజన సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో హుకుం పేట మండల కేంద్రం సంతలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, గిరి జన సంఘం మండల అధ్యక్షుడు తాపుల కృష్ణా రావు మాట్లాడుతూ, గిరిజనుల అస్తిత్వం పై దాడి జరిగేలా వ్యాఖ్యలు చేయడం ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తగదని, ఏజెన్సీ లో 1/70 చట్టం సవరణ చేస్తే పెట్టుబడులు వస్తాయన్న,వ్యాఖ్యలు అర్థరహితమని అన్నారు. ఏజెన్సీలో టూరిజం ద్వారానే అభివృద్ధి జరుగుతుందనే తప్పుడు మాటలు మానుకోవాలన్నారు. 1/70చట్టం సవరణ చేసి,ఏజెన్సీ అడవుల్లో ఉన్న బాక్సైట్,కా ల్సైట్,లేటరైట్,మైకా, వజ్రాలు వంటి ఖనిజాలు, బహుళజాతి కంపెనీలకు కారుచౌకగా అమ్మి,వచ్చే డబ్బులు దోచుకోవలనే కుట్రదాగి ఉందన్నారు. గిరిజనుల అస్తిత్వం పై దాడి చేసేలా చేసిన మాటల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నారనే అనుమానం వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలోని టీడీపీ కూటమి నాయకులు వెంటనే స్పందించి, 1/70చట్టం రక్షణకు పూనుకోవాలని లేకుంటే, గిరిజనులు తగిన శాస్తి చేస్తారని హెచ్చరిం చారు. హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ,సీపీఎం నాయకులు సూడిపల్లి కొండలరావు, సీపీఐ పార్టీ లీడర్, గిరిజన సమైక్య నాయకులు కూడ రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాచిపెంట చిన్న స్వామి, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నేతల పెనుమల కాంతి రాజు, వైసీపీ నాయకులు, సోషల్ మీడియా విభాగం తేడా బారికి సురేష్ కుమార్, జిల్లా రైతు విభాగం మాజీ నాయకులు విష్వేశ్వర రావు, జిల్లా నాయకులు గండేరు చిన సత్యం,డీ ఎల్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు, భగత్ సింగ్ అవార్డ్ గ్రహీత,సర్పంచ్ పెనుమల రంజీత్ కుమార్,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ వలసనైని లక్ష్మణ్ రావు,గిరిజన సంఘం మండల నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చింతపల్లి ఏపీడీగా లాలం సీతయ్య


చింతపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



స్థానిక క్లస్టర్ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా లాలం సీతయ్య నియమి తులయ్యారు. క్లస్టర్ ఏపీడీ పోస్టు ఏడాది కాలంగా ఖాళీగా వున్నది. దీంతో స్థానిక ఎస్ఎంఐ ఏఈఈ లోకేశ్ కుమారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్ఎంఐ ఏఈఈ తనకు పనిభారం పెరిగిపోయిందని, ఏపీడీ విధుల్లో కొనసాగలేనని డ్వామా పీడీకి లేఖ ఇచ్చారు. దీంతో అనంత గిరి ఈవోఆర్డీ (పీఆర్)గా పనిచేస్తున్న లాలం సీతయ్యను చింతపల్లి క్లస్టర్ ఏపీ డీగా జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ నియమిస్తూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు బుధవారం పాడేరు డ్వామా కార్యాలయంలో ఆయన రిపోర్టు చేశారు. సోమవారం నుంచి చింతపల్లి క్లస్టర్ కార్యాలయంలో అందుబా టులోవుంటానని ఆయన తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్న కేంద్ర బడ్జెట్


మాధవధార, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త



ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ అన్నీ వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా ఉందని విశాఖ డెయిరీ డిప్యూటీ మేనేజర్ ఎండా మాధవ స్వామి అన్నారు.నిరలమ్మ కేంద్ర ఆర్థిక మంత్రిగా రూపకల్పన చేసి 8 వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అఖండ భారతావని అభివృద్ధికి అష్టదళ కమల వికాసంతో యావత్ భారత దేశంలో అన్నీ వర్గాల ప్రజలను ఆకట్టుకుందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం మీద ప్రజల పెట్టుకున్న ఆశలను సజీవంగా నిలిపి కోట్లాది మంది వేతన జీవులకు ఆదాయపు పన్ను కనీస ఆదాయ పరిమితి 12 లక్షల వరకు పెంచడం అనేది ప్రజలకు ఊరట కలిగించిన విషయం అన్నారు.టీడీఎస్ స్లాబ్స్ మరింత సరళీకృతంగా మార్చడం సగటు వేతన జీవులకు జీవితాల్లో ఆనందాన్ని నింపింది.మరోవైపు కిసాన్ యోజన లాంటి అధితమైన పథకంతో రైతుల జీవన స్రవంతికి ఊపిరి పోసారు.మందులపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించి మందుల ధరలు సామాన్యులకు అందుబాటులో వచ్చేలా చేసి ఆరోగ్యా సంజీవనిలా మలచారు.కిసాన్ క్రెడిట్ కార్డులు పరిధిని పెంచి రైతు భారతావనికి జీవం పోశారు.ఇంకా పీపీపీ విధానికి దారులు తెరిచి అనేక కొత్త ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చేలా భాటలు వేశారు. ప్రపంచ విఫణిలో భారత్ ఉనికిని చాటేలా అన్ని ప్రాధాన్యత రంగాలకు భారీ నిధులు కేటాయించి భారత దేశ వృద్ధి రేటు పెంచేలా జీవం పోశారని బడ్జెట్ లో,అన్నీ రంగాల్లో ఉద్యోగాల రూపకల్పన తో భారత నైపుణ్య యువ శక్తి యావత్ ప్రపంచాన్ని శాసించే దిశగా అడుగులు వేసేలా ఆదర్శంగా నిలిచారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్ అఖండ భారతావని అభివృద్ధికి అష్ట దళ వ్యూహం అని అనడం అతిశయోక్తి కాదని విశాఖ డెయిరీ డిప్యూటీ మేనేజర్ ఎండా మాధవ స్వామి అన్నారు.

## పి.ఎ.సి.ఎస్. సి.ఈ.ఒ.ఆంజనేయులను సన్మానించిన డి.సి.సి.బి.సిబ్బంది

పద్మనాభం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండలంలో బాందేవుపురం పి.ఎ.సి. ఎస్. సి.ఈ.ఒ.గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎ.ఆర్.ఎల్. ఆంజనే యులను శనివారం పద్మనాభం డి.సి. సి.బి.కార్యాలయంలో డి.సి.సి.బి., పి.ఎ. సి.ఎస్.సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ అప్పారావుతో పాటు సిబ్బంది కూడా శాలువాలు,బహుమతులతో ఘనంగా సత్కరించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ అప్పారావు మాట్లాడుతూ బాందేవుపురం పి.ఎ.సి.ఎస్.లో సి.ఈ.ఓ. 23 సంవత్సరాలు బ్యాంకు, రైతుల అభివృద్ధికి ఆంజనేయులు అందించిన సేవలను కొనియాడారు.

## నాన్ ఆదివాసి పార్టీలన్నీ 1/70 చట్టానికి వ్యతిరేకమే

### ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు

చింతపల్లి ఫిబ్రవరి 1ప్రభాతవార్త



నాన్ ఆదివాసి పార్టీలన్నీ 1/70 చట్టానికి వ్యతిరేకమైనని భారత ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార మార్పిడి జరిగినప్పుడల్లా అధికార పక్షం ప్రతిపక్షంగాను, ప్రతిపక్షం అధికార పక్షంగా మారినప్పుడు అధికారంలో ఉన్నవారు అధికార దురహం కారంతో ఆదివాసీల మీద రకరకాల ప్రయోగాలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షం ప్రజల పక్షమని అప్పటివరకు చేసిన పాపాలన్నీ కడిగేసుకుందామని ఆదివాసీలను రక్షించేం దుకు ఎంతకైనా సిద్ధమని ప్రగల్భాలు పలుకుతారు అన్నారు. ఓట్ల పండుగలు కుడి ఎడమ, ఎడమకుడి అయి అధికార మార్పిడి జరిగినప్పుడు అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలోకి, ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారంలోకి రాగానే అధికార దాహంతో ఆదివాసీల మీద దాడులు చేస్తుంటారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ఇలాంటి పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులకు గృహ నిర్మాణం కోసం ఒకటిన్నర సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని, అలాగే బోయ వాల్మీకులను, బొంతు కోరియాలను గిరిజన జాబితాలో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు జీవో నెం.3ని రద్దు చేస్తే సమయానికి స్పందించలేదన్నారు. అప్పటి ప్రభుత్వంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు ఎవరు కూడా ఈ విషయాలపై నోరు మెదపలేద న్నారు. ప్రస్తుత రాజకీయాలలో ఒక్కరు కూడా సచ్చీలూరులేరన్నారు. అధికార మదంతోఒకరు, అధికార దాహంతో మరొకరు ఉన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఎదుటి పక్షానికి విమర్శ చేయడానికి అర్హతలు ఉంటేనే విమర్శ చేయాలన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలోని తెదేపా నేత అసెంబ్లీ స్పీకర్ తన నోటికి అదుపు లేకుండా అధికార మదంతో ఆదివాసీల చట్టమైన 1/70 చట్టాన్ని సడలించాలంటే కూటమి ఆదివాసీ నేతలు నోరు మెదపరెందుకని ఆయన ప్రశ్నించారు. అయ్యన్నపాత్రుడు నియోజకవర్గంలో కూడా ఆదివాసులు ఎక్కువగానే ఉన్నారని తేడా వస్తే పాడేరు, అరకు, నియోజకవర్గంలోగా నర్సీపట్నంలో తె.దే.పా.ని ఓడించడానికి ఆదివాసీలు కంకణం కట్టుకుంటారని ఆయన హెచ్చరించారు.

## బీటి రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త



పాడేరు మండలం ఐనాడ పంచా యితీ మారుమూల గ్రామం రాయి పాలెం నుండీ గాతపనుకు వరకు ఉపాధి నిధులతో రూ.6 కోట్లతో నాలుగున్నరా కిలోమీటర్లు మేరకు రోడ్డు నిర్మాణ పనులకు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు శనివారం శంకుస్థాపన చేసి పనుల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ మండలంలో కొన్ని గ్రామాలకు రోడ్లు, త్రాగునీటి సమస్యలు చాలా ఉన్నాయనీ ఎమ్మెల్యేగా నా వంతు తప్పకుండా మీ సమస్యలు పరిష్కరిస్తానని అయన హామీ ఇచ్చారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మారుమూల గ్రామాల్లో చాలా వరకు రోడ్లు మంజూరు చేసి చాలా అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారం కోసం అడ్డగోలు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలకు అడ్డంగా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా,మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, వైస్ ఎంపీపీ కుంతురు కనకలమ్మా, స్థానిక సర్పంచ్ తూపురు ఎర్రయమ్మ, స్థానిక ఎంపీటీసీ జిరుగు బోయిన భిమలమ్మ, మాజీ ఏఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, నియోజకవర్గ గ్రీవెన్ సెల్ అధ్యక్షులు దూసురు గంగరాజు, సలుగు ఎంపీటీసీ చిప్పడ మీనాక్షి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, సర్పంచులు పాంగి రాంబాబు, వంతాల రాంబాబు, సోమేలి లక్ష్మణరావు, గొల్లోరి నీలకంఠం, వంతల బొంజుబాబు, గొల్లోరి లింగమూర్తి, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, సల్ల చిట్టమ్మ దూసురు సన్యాసయ్య, మాజీ సర్పంచులు, పాంగి నాగరాజు, మినుముల కన్న పాత్రుడు, పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్ ధన్నేటి పలాసి రాంబాబు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్‌కు ఘన సత్కారం

జగదాంబ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



విశాఖ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమింపబడిన సనపల రవీంద్ర భరత్, మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్ ను శనివారం వైసిపి నగర కార్యాలయం లో గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ విశాఖ జిల్లా లో బీసీల అభివృద్ధి కోసం సనపల రవీంద్ర భరత్ నిరంతరం కృషి చేస్తారని నమ్మి ఈ అవకాశం కల్పించామన్నారు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి తిరిగి అధికారం చేపట్టేలా పని చేయాలని భరత్ కు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి,రాష్ట్ర క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ, జిల్లా వివిధ విభాగాల అధ్యక్షులు పేడాడ రమణికుమారి, బోణి శివ రామక్రిష్ణ, దొడ్డి కిరణ్, కార్పొరేటర్ చెన్నై జానకిరామ్,కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ షరీఫ్,29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగి మానవత్వం - అడవి బిడ్డలకు సహాయం

గూడెంకొత్తవిధి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలో రెవెన్యూ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న దుమంతి సత్య నారాయణ మానవత్వం చాటుకు న్నారు. ఆదివాసి అడవి బిడ్డలకు సేవలు చేస్తూ అమోఘం అనిపి స్తున్నారు. శనివారం మండలంలో పలుచోట్ల విద్యా ర్థులకు విద్యాసామగ్రిని అందించి శభాష్ అనిపించు కున్నారు. వీలు కుదిరినప్పుడల్లా అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తూ అడవి బిడ్డలకు ఆసరాగా ఆయనే బాసటగా నిలుస్తున్నారు.మారుమూల ప్రాంతాల ను సందర్శిస్తూ నిరుపేద గిరిజనులకు రగ్గులు దుప్పట్లు వస్త్రాలు తరచూ పంపిణీ చేస్తూ మనషుల మదిలో మానవత్వాన్ని గుర్తు చేస్తున్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో ఉన్న తృప్తి మనసును ఉత్సాహపరుస్తుందని దానికి మించిన ఆనందం మరెక్కడ ఉండదని ఆయన మాటలు తెలిపారు. సాధ్యమైనంత వరకు పేదలకు సహాయం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయనన్నారు.సాధారణ సాదాసీదా ఉద్యోగి తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదివాసీలకు అండగా నిలుస్తుండడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీమతి గౌరక లక్ష్మి, భర్త: జి.ధనరాజు, డి.నెం.16-19-13/1/2, జాలరిపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001.
2. శ్రీ గౌరక ధనరాజు, డి.నెం.16-19-13/1/2, జాలరిపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, మహారాణిపేట బ్రాంచ్, యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ 1) శ్రీమతి గౌరక లక్ష్మి, భర్త: జి.ధనరాజు, 2) శ్రీ గౌరక ధనరాజు, తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) బకాయి రూ. 27,12,034.30/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల పన్నెండు వేల ముప్పై నాలుగు రూపాయలు మరియు ముప్పై పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది 20-11-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 27-01-2025న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును వార్త (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీషు) వార్తాపత్రికలలో తేది.30-01-2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు బకాయి రూ. 27,12,034.30/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల పన్నెండు వేల ముప్పై నాలుగు రూపాయలు మరియు ముప్పై పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) అటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తుల ను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం సందు/అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరములు

అసెట్ ఐడి: 200038597791, యస్ఐడి: 400038664107. విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా యొక్క లిమిట్స్, విశాఖపట్నం రూరల్ మండలం, మధురవాడ గ్రామము, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం. 1086053055, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 116615C011002369, డోర్ నెం.4-25/31, సర్వే నెం.176/13 నందు ప్లాట్ నెం. 7, 8 మరియు 9 నందు నిర్మించిన భారత్ ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్ లో 1030 చ॥అ॥ (కామన్ ఏరియా కలుపుకొని) విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.104 మరియు మొత్తం 715.23 చ॥గ॥ ఖాళీస్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 34 చ॥గ॥ (28.42 చ॥మీ॥) విస్తీర్ణము స్థలముతో సహా యావదాస్తి. దీనికి హద్దులు మరియు కొలతలు: స్థలమునకు హద్దులు: తూర్పు: రోడ్డు విస్తరణ నిమిత్తం నల్లసామి రామసామి పళనిసామి మరియు ఇతరులు gvmc కి ఇచ్చిన ఖాళీ స్థలం దాటి 20 అడుగుల వెడల్పు రోడ్డు; దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు; పడమర: పిల్ల అచ్చన్న పాత్రుడు మరియు ఇతరులకు చెందిన స్థలము; ఉత్తరం: రోడ్డు విస్తరణ నిమిత్తం నల్లసామి రామసామి పళనిసామి మరియు ఇతరులు gvmc కి ఇచ్చిన ఖాళీ స్థలం దాటి 20 అడుగుల వెడల్పు రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.104 కు హద్దులు: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: శూన్యాకాశము; పడమర: వరండా నుండి కొంతమేరకు, ఫ్లాట్ నెం.103 విస్తీర్ణము; ఉత్తరం: శూన్యాకాశము. టైటిల్ హోల్డర్ యొక్క పేరు: గౌరక లక్ష్మి.

తేది: 30-01-2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ఫిబ్రవరి 5న సీతంపేట వైటీసీలో జాబ్‌మేళా

సీతంపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ నెల 5న సీతం పేట వైటీసీలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ ఆపరేటర్, బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ ఉద్యోగాలకు పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ తరగతులు పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపు యువతీ యువకులు అర్హులన్నారు. ఈ జాబ్‌మేళాలో 6 కంపెనీల్లో 400 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నం, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు వివరాలను 9985210162, 9154662567, 9515167024 నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## రోడ్డు పనులను వేగవంతం చేయాలి

సీతంపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో చేపడుతున్న రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం గిరిజన సంక్షేమశాఖ, పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించరాదని అన్నారు. అదే విధంగా పనుల్లో నాణ్యత లోపించకూడదని అన్నారు. పనుల ప్రారంభానికి ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్కరించుకుని పనులు ప్రారంభించాలని సూచించారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి మంజూరైన అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రమాదేవి, పంచాయతీరాజ్ ఈఈ రవి, డీఈలు సింహాచలం, రాధారాణి లోకనాథం ఏఈలు, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమికి రాగి లడ్డూలు వితరణ



సీతంపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఆర్ట్స్ సంస్థ సౌజన్యంతో పెదరామలో ఉన్న మన్యం సహజ వీడివికే సభ్యులు శ్రీకాకుళంలో జరగనున్న రథసప్తమి మహోత్సవ వేడుకలకు పది వేల రాగి లడ్డూలు, పులిహోర పొట్లాలను తయారు చేసి ప్రసాదంగా ఇస్తున్నారు. వీటికి సంబంధించిన వాహనాన్ని శనివారం ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని వీడీవీకే సభ్యులు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ డైరెక్టర్ సన్యాసిరావు, ఆర్ట్స్ ప్రతినిధులు శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

**నాణ్యమైన బంగారాన్ని అందజేయాలి -జిఎన్‌వి జువెలర్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గొండు శంకర్, కింజరాపు వరప్రసాదరావు -రథసప్తమి ఏర్పాట్లుకు జిఎన్‌వి అధినేత పృథ్వి రూ.50వేలు అందజేత**

శ్రీకాకుళం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త






ప్రజలకు నాణ్యమైన బంగారాన్ని అందజేసి వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని జీటీరోడ్‌లో జిఎన్‌వి జ్యువెలర్స్‌ను ఎమ్మెల్యే శంకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు మించి లోకల్ బ్రాండ్లు ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో బంగారం వ్యాపారం మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జి.ఎన్.వి సంస్థ వ్యాపార రంగంలోనే కాక సేవలోనూ ముందంజలో ఉందన్నారు. ఈ సందర్భంగా రథసప్తమి వేడుకల నిర్వహణకు 50వేల రూపాయల చెక్కును జి.ఎన్.వి జ్యువెలర్స్ అధినేత పృథ్వి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, జిఎన్‌వి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలి

**నిందితులను కఠినంగా శిక్షిస్తున్నాం -విద్యార్థినులు సమన్వయం పాటించాలి : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలని, తమ లక్ష్యాలను సాధించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జనవరి 30న విద్యార్థినిపై జరిగిన దాడిని గురించి ఎమ్మెల్యే శనివారం ఆరా తీశారు. ఈ సందర్భంగా వార్డెన్‌కు మద్దతుగా విద్యార్థినులు ర్యాలీకి సిద్ధమవుతుండడంతో ఇటువంటి చర్యలకు విద్యార్థినులు పాల్పడవద్దని, సమన్వయం పాటించాలని హితవు పలికారు. విద్యార్థినులతో మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమని, నిందితులపై కఠినచర్యలు తీసుకుంటామని వివరించారు. పోలీసు దర్యాప్తు కొనసాగుతుందని త్వరలోనే నిందితులను పట్టుకుంటారని చెప్పారు. కళాశాల మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సరికాదని, నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావుతో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం జూనియర్ కళాశాలలతో పాటు ఆరు హాస్టల్స్‌ను పరిశీలించారు. విద్యార్థినులకు రక్షణ కల్పిస్తామని త్వరలోనే కేంద్ర, రాష్ట్ర మంత్రులతో జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి హాస్టల్‌లో ప్రహరీ గోడ నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కళాశాల సిబ్బంది ఉన్నారు.

## సెమీ ఫైనల్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్

టెక్కలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ సెమీ ఫైనల్ హైదరాబాద్ సూపర్‌స్టార్స్ అడుగు పెట్టింది. ఈ ప్రారంభ ఎడిషన్‌లో చెన్నై సూపర్ చాంప్స్‌తో 2-3 తేడాతో ఓడిపోయినప్పటికీ హైదరాబాద్ సూపర్‌స్టార్స్ సెమీ ఫైనల్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంది. అయితే, ఈ పోటీలో నిలవడానికి చెన్నైకి భారీ ఆధిక్యం అవసరం ఉంది. ఆ ఆధిక్యాన్ని అందుకోలేకపోయింది. దీంతో హైదరాబాద్‌కు సెమీ ఫైనల్స్ లైన్ ఖరారైంది. పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన బెంగుళూరు జవాన్స్ సెమీ ఫైనల్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్‌తో పోటీ పడనుంది. మరో సెమీ ఫైనల్‌లో ముంబై పికిల్ పవర్, పూణే యునైటెడ్ తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లు ఫిబ్రవరి 1న జరగనున్నాయి.

## భూసారం కోసం గోవులను పెంచాలి

పాలకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



భూసారం కోసం గోవులను పెంచవల్సిన అవసరం ఎంతైనా ఉందని అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరూ బాధ్యత అని ఆదర్శ రైతు ఖండాపు ప్రసాదరావు అన్నారు. ఆవుపేడ మనకు ఉచితంగా లభిస్తున్నప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని అన్నారు. విదేశాల్లో ఆవు పేడకు ఎంతో డిమాండ్ ఉందన్నారు. ఇక్కడ నుంచి అక్కడకు దిగుమతి చేసుకుని తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని, ఇది గమనించని మనం ఆవుపేడను ముట్టడానికి కూడా ఇష్టపడడం లేదని అన్నారు. భారతదేశంలో రోజుకు సుమారుగా 300మిలియన్ల పశువులు ద్వారా దాదాపు 30మిలియన్ల టన్నుల పేడ ఉత్పత్తి అవుతుంది. దీన్ని ఎండబెట్టి వివిధ దేశాలకు ఎగుమతి అవుతుంది. మరికొన్ని దేశాలు ఆడుపేడను ఇంధనం తయారు చేయడానికి వినియోగిస్తున్నారు. ఆవుపేడ ప్రస్తుతం కిలో 30 నుంచి 50 రూపాయలు పలుకుతుంది. భవిష్యత్తులో వీటి ధర ఇంకా పెరిగే అవకాశాలున్నాయని, అందుకు దేశంలో పశువులను పెంచడానికి కూటమి ప్రభుత్వం మినీ గోశాలల నిర్మాణాన్ని చేపడుతుంది. రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడటం వల్ల భూమి సారవంతం కోల్పోతుంది. ఇప్పుడు ఆరోగ్యకరమైన పంటలు పండించాలంటే సేంద్రీయ వ్యవసాయం ముఖ్యం. అందుకే ఎరువులకు ఎంతో ప్రాధాన్యత నిస్తుందన్నారు.

## వార్డుల్లో కమిషనర్ పర్యటన



పాలకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం నగర పంచాయతీ కమిషనర్ సామంచి సర్వేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గారమ్మ కాలనీ, కస్పావీధి వాంగ్రంగివీధి, యాలం వీధుల్లో పర్యటించి పింఛన్ల పంపిణీ పర్యవేక్షించారు. అలాగేతాగునీటి పైపులైన్ పరిశీలించారు. లీకేజీ లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడ కూడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా వీధుల్లో చెత్తని ఎప్పటికప్పుడు తరలించాలని పారిశుధ్య పనులు చేపట్టాని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.

## పెన్షన్ పంపిణీ పరిశీలించిన ఎంపీడీఓ

కంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కంచిలి మండలంలో గల అంపురం, ఎంఎస్‌పల్లి, కొల్లూరు, నారాయణబట్టి, రేఖాదేవిపురం, ముండల, సవరగోవిందపురం, జె.జిల్లుండ గ్రామాల్లో శనివారం ఎంపీడీఓ తిరుమలరావు సందర్శించి పెన్షన్ పంపిణీని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ నెల నుంచి పెన్షన్‌దారుల ఇళ్ల యొక్క జియో కోర్డినెట్స్ (అక్షాంశాలు, రేఖాంశాలు) సరిపోతే మాత్రమే పెన్షన్ పంపిణీ జరుగుతుందని దీనిని జీవనోపాధిపై ఇతర ప్రాంతాలలో నివశిస్తూ ప్రతి నెల సొంత ఇళ్లలో పెన్షన్ పొందుతున్న పెన్షన్‌దారులు ఈ విషయం గమనించాలని, అందువలన ఈ రోజు ఉదయం కాస్త నెమ్మదిగా పెన్షన్ పంపిణీ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

కవిటి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



చక్కని బోధనా సేవలు అందించే ఉపాధ్యాయులకు గ్రామం నుంచి తప్పనిసరిగా గౌరవం దక్కుతుందని వారు అందించిన సేవలే వారికి గుర్తింపు తెస్తాయని మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆర్.బల్లిపుట్టుగలో సుమారు పది సంవత్సరాలు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా సేవలందించిన పర్రి సాయిరాజ్‌ను ఆర్.బల్లిపుట్టుగ గ్రామస్తులు,పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం ఎస్.వెంకటరావు, సహోపాధ్యాయుడు బల్ల దర్మారావు, పర్రి సాయిరాజ్ సాంకేతికత ఉపయోగించి విద్యార్థుల మనసులను రంజింపజేసే విధంగా బోధించిన తీరును కొనియాడారు. తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు ఈశ్వరరావు, గ్రామపెద్ద తాతారావు, మండల ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మణరావు, మండల ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మణమూర్తి, కొత్తపల్లి రంగారావు, మొర్రి గోపి, శ్రీరామ్మూర్తి, కొత్తపల్లి రంగారావు, మొర్రి గోపి, శ్రీరామ్మూర్తి బిసాయి, జానకిరావు, హిమకుమార్, రవి గ్రామ యువకులు, యువజన సంఘం సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయగౌరిని విజయ తీరాలకు చేర్చాలంటూ యుటిఎఫ్ ముమ్మర ప్రచారం



కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఈ నెల 27న జరగన్ను శాసనమండలి ఎన్నికల్లో పీడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశరావు అన్నారు. శనివారం కోరెడ్ల విజయగౌరికి మద్దతుగా కడుము, కురిగాం, మాతల, నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు నివగాం జూనియర్ కళాశాల పర్యటనల్లో ఆయన ప్రసంగించారు. నిస్వార్థమైన సేవలతో, నిరంతర పోరాటాలతో, నిష్కల్మషమైన కృషితో న్యాయమైన డిమాండ్‌ల సాధనకై శ్రమించే కుటుంబ నేపథ్యమున్న కోరెడ్ల విజయగౌరిని గెలిపించి, శాసనమండలికి పంపాలని ఆయన కోరారు. జిల్లా కార్యదర్శి బోడ శ్రీను, జిల్లా కౌన్సిలర్లు కుదమ తిరుమలరావు, తూతిక సురేష్, బి.సంతోష్, యు.ఉమామహేశ్వరరావు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి వి.మధుసూదనరావు, బి.వీరభద్రయ్య, కె.బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో శ్రమిస్తున్న ఐక్య ఉపాధ్యాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో శ్రమిస్తున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపర్చిన పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని కోరుతూ వారంతా ప్రసంగించారు. ఇప్పటి వరకు శాసనమండలికి డి.రామిరెడ్డి, చుక్కా రామయ్య, వి.బాలసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ఎం.వి.ఎస్ శర్మ, డాక్టర్ ఎం.గేయానంద్, కె.జార్జివిక్టర్, వై.శ్రీనివాసులురెడ్డి, బి.నాగేశ్వరరావు, రాము, సూర్యారావు, షేక్ సాబ్జీ, కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, బొర్రా గోపిమూర్తిలచే పద్నాలుగు మందిని పీడీఎఫ్ తరపున శాసనమండలికి ఎంపిక చేయడం జరిగిందని వారి వారి ప్రసంగాలలో గుర్తు చేశారు. నిజాయితీ నిబద్ధతలతో కూడిన సేవలందించి సత్ఫలితాలను అందజేయుటకై తపిస్తున్న కోరెడ్ల విజయగౌరిని పెద్ద మెజార్టీతో గెలిపించాలని యుటిఎఫ్ నేతలంతా ఈ సందర్భంగా కోరారు.

## గ్రంథాలయానికి అన్ని వసతులు కల్పిస్తాం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కోటబొమ్మాళి గ్రంథాలయానికి అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి పూర్వపు వైభవం తీసుకు వస్తానని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్ రాజు అన్నారు. ఆయన శనివారం కోటబొమ్మాళి శాఖా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పని చేసిన గ్రంథాలయ అధికారి మృతి చెందడంతో ఆ స్థానంలో సంతబొమ్మాళి గ్రంథాలయ అధికారి కె.రామకృష్ణను నియమించడం జరిగిందని ఆయన ఆదివారం, గురువారం రెండు రోజులు ఇక్కడ ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించనున్నారన్నారు. గ్రేడ్ వన్ డిప్యూటీ లైబ్రరీ వివిజీఎస్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## భార్యే సూత్రధారి..!

**పథకం ప్రకారమే చంద్రయ్య హత్య -కిరాతకంగా కొట్టి చంపారు -పది మందిపై కేసు నమోదు -డీఎస్పీ సిహెచ్ వివేకానంద**

ఆముదాలవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సంచలనం సృష్టించిన ఆముదాలవలస మండలం బొబ్బిలిపేట గురుగుబెల్లి చంద్రయ్య హత్యకేసులో భార్య ప్రధాన సూత్రధారిగా దర్యాప్తులో తేలినట్లు డిఎస్పీ సి.హెచ్.వివేకానంద తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ భార్య ఈశ్వరమ్మ పథకం ప్రకారమే చంద్రయ్యను హత్య చేసేందుకు చింతాడ బాల మురళీకృష్ణ, గొల్లపల్లి వంశీ, సపలాపురం గణేష్, చరణ్‌తేజ్, ప్రవీణ్, బొమ్మాళి శ్రీవర్ధన్, ఉమామహేశ్వరరావు, ఎర్లెంకి కృష్ణ, గురుగుబెల్లి అరవిందులను ఉప్పినివలస గ్రామంలో వి.ఆర్.ఫ్యాషన్ క్లాత్ స్టోర్ వద్ద కొందరిని భార్య ఈశ్వరమ్మ చింతాడ బాలమురళిలను బొబ్బిలిపేట గ్రామంలో అదుపులో తీసుకుని విచారించగా బాల మురళీకృష్ణ తన స్నేహితులతో పథకం ప్రకారమే 25వ తేదీ శనివారం రాత్రి ఆరున్నర, ఏడున్నర గంటల మధ్య ప్రాంతంలో బొబ్బిలిపేట నుంచి ఆముదాలవలస వెల్లు రోడ్డు జగ్గువాని చెరువు వద్ద మాటు వేసి కర్రలతో చంద్రయ్యను కొట్టి చంపినట్లు ఒప్పుకున్నారని డీఎస్పీ వివరించారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం హత్య జరగడానికి ముందు రెండు రోజులు రెక్కి నిర్వహించారని తెలిపారు. దాబాల్లో మద్యం, బిర్యానీలు ఇచ్చి తన స్నేహితులను బాలమురళీకృష్ణ హత్యకు ప్రేరేపించాడని తెలిపారు. జగ్గువాని చెరువు వద్ద మొదటిరోజు హతమార్చేందుకు యత్నించగా ఆ మార్గంలో కొంత మంది ప్రయాణీకులు రావడంతో ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు వివరించారు. 25వ తేదీ శనివారం కళాశాల నుంచి వచ్చే కుమార్తెను తీసుకు వచ్చేందుకు చంద్రయ్య బయలుదేరారు. ఈ సమాచారాన్ని భార్య బాలమురళీకి చేరవేసింది. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం హంతకులు స్కూటీపై వెళ్తున్న చంద్రయ్యను తలపై బీరు బాటిల్‌తో గాయపరిచారు. దీంతో స్కూటీ స్కిడ్ అయిన ఆనవాళ్లు గుర్తించారు. అక్కడి నుంచి తప్పించుకుని పరిగెత్తే సమయంలో ప్లాస్టిక్ గోనెసంచితో తలకు చుట్టి పక్కనే ఉన్న చెరువు గట్టు వద్దకు లాక్కుపోయారు. అదే సమయంలో ఒకే చోటుకు చేరుకున్న అందరూ కర్రలతో అతి కిరాతకంగా మోది చనిపోయారని తెలిసిన తర్వాత మర్మాంగాలపైన కూడా కర్రలతో కొట్టినట్టు ఆనవాళ్లు గుర్తించారు. చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత ఆమె ప్రియుడు ఈశ్వరమ్మకు బంగారం చంపేసాం అంతూ మనకు ఇక తిరుగులేదని సందేశాన్ని పంపారు. కేవలం వివాహేతర సంబంధం కారణంగానే బాలమురళి తన సన్నిహితులకు హతమార్చిన తర్వాత కొంత మొత్తంలో సుఫారి అందజేస్తామని వారితో బేరం కుదుర్చుకుని హతమార్చినట్లు తెలిపారు. గత కొంత కాలంగా వీరిరువురు మధ్య సంబంధం ఉన్నట్లు తెలుసుకున్న భర్త ఆమెను కట్టడి చేశారని దీంతో వీరు ప్రత్యేక చరవాణి ద్వారా సంభాషణ చేస్తూ హత్యకు పథకం పన్నినట్లు తెలుస్తోంది. భర్తపై బాలమురళితో తనకు బకాయి పడ్డ నాలుగు లక్షల కోసం కోర్టులో కేసు కూడా వేశారని తెలిపారు. వారి మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల కారణంగా ఆమెతో సన్నిహితమై శారీరక సంబంధాన్ని పెంచుకున్నట్లు ధృవీకరించారు. హత్య సమయంలో నిందితులు ఒక మోటార్ బైకు, రెండు స్కూటీలు, ఒక కారు వినియోగించినట్లు పోలీసులు గుర్తించి వాటిని కూడా సీజ్ చేశారు. అలాగే హత్య సమయంలో వారికి ఖర్చు చేసిన మొత్తాన్ని బ్యాంకు లావాదేవీలు పరిశీలించి వాటిని కూడా సీజ్ చేశారు. ఈ హత్య కేసులో వినియోగించిన కర్రలు, సామాగ్రిని పోలీసులు సీజ్ చేశారు. గతంలో కూడా చంద్రయ్యను చంపడానికి రెండుసార్లు స్కెచ్ కూడా వేశారని పోలీసుల విచారణలో వెల్లడైంది. సీఐ సత్యనారాయణ, ఎస్సైలు బాలరాజు, హైమావతి, ప్రవల్లిక, పోలీస్ సిబ్బంది అత్యంత చాకచక్యంగా కేసును దర్యాప్తు నిర్వహించి నిందితులను గుర్తించారు. వెంటనే శనివారం డిఎస్‌పి ఆధ్వర్యంలో నిందితులను ఆముదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచారు.

# శ్రీకాకుళం వార్త



## మేధో సంపత్తి హక్కుల వెబినార్

సోంపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధో సంపత్తి హక్కుల పరిరక్షణపై ఆన్‌లైన్ రాష్ట్రస్థాయి వెబినార్‌ను ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీ నోట్ స్పీకర్‌గా ఐపి పేషెంట్ అటార్నీ ప్రతీక్ శ్రీవాత్సవ కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.పాండురంగారావు మాట్లాడుతూ మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ పేషెంట్ పొందే విధానం, వాటి ఆవశ్యకత గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బారువ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రామారావు మాట్లాడుతూ మేధోసంపత్తి హక్కుల పొందే విధానాల కోసం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామకృష్ణ, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ రాంబాబు, ఎన్ఎస్ఎస్ పీఓ స్నేహలత, టి.రాజేంద్రప్రసాద్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ తేజేశ్వరరావు, కళాశాల ఇతర అధ్యాపక బృందం మరియు టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాష్ట్రంలోని ఇతర అధ్యాపక బృందం మరియు టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, రాష్ట్రంలోని ఇతర కళాశాలల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను కీనోట్ స్పీకర్‌తో మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## నౌపడ బ్యాంకు మేనేజర్ వివాహేతర సంబంధం

**బ్యాంకులో నిలదీసిన ఓ వెలుగు సీఎఫ్ భర్త, కుమార్తె**

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త




అవసరాన్ని ఆసరాగా చేసుకుని తన వద్దకు వచ్చే మహిళల లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బ్యాంక్ మేనేజర్ వికృత చేష్టలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. మండలం నౌపడ స్టేట్‌బ్యాంక్ మేనేజర్ రాసలీలలు ఆలస్యంగా వెలుగు చూశాయి. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఉదయం నౌపడ స్టేట్‌బ్యాంకులో అధిక సంఖ్యలో వచ్చిన ఖాతాదారులతో బ్యాంకు సిబ్బంది తమ పనుల్లో బిజీగా ఉన్నారు. ఒక్కసారిగా బ్యాంక్ మేనేజర్ క్యాబిన్‌లో అరుపులు,కేకలతో పెద్ద శబ్ధం వినిపించింది. బ్యాంకులో ఉన్న ఖాతాదారులకు, ఇతర బ్యాంకు సిబ్బందికి ఏమైందని కొద్ది సేపటి వరకు అర్థం కాలేదు. ఓ వెలుగు సిఎఫ్ భర్త, ఆమె కుమార్తె కలిసి బ్యాంక్ మేనేజర్‌ను పెద్ద పెద్ద కేకలు వేసి నిలదీసి అడుగుతున్నారు. ఎంత మంది సిఎఫ్‌ల జీవితాలతో నువ్వు ఆడుకుంటావు, సెల్‌ఫోన్‌లో చాటింగులు చేస్తున్నావేంటి అంటూ ప్రశ్నించారు. మరోపక్క నువ్వు మా అమ్మతో ఇలాంటి పనులు చేయడం వల్ల నా భవిష్యత్తు ఏమవుతుందో అర్థం కావడం లేదు అంటూ సీఎఫ్ కుమార్తె బ్యాంక్ మేనేజర్‌ను గట్టిగా నిలదీసింది. ఈ గొడవ జరుగుతున్న సమయంలో బ్యాంకు పని మీద పోలీస్ కానిస్టేబుల్ రావడంతో జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు పని వేళల్లో ఇలాంటి గొడవలు చేయడం వల్ల ఖాతాదారులకు, బ్యాంకు సిబ్బందికి ఇబ్బంది కలుగుతుందని, ఏమైనా సమస్య ఉంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసుకోవాలని నచ్చజెప్పి సిఎఫ్ బర్తను, కుమార్తెను బయటకు పంపివేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బ్యాంకు పని వేళల్లో ఇంత గొడవ జరిగిన బ్యాంక్ సిబ్బంది ఎవరు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం కొసమెరుపు.

## ఒరియా పాఠశాలల విలీనం విరమించుకోవాలి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం జీఓ 117 రద్దు చేసి పాఠశాల సంస్కరణల పేరుతో ఒరియా పాఠశాలలను తెలుగు మీడియం పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియ మానుకోవాలని రాష్ట్ర ఒరియా భాష మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యన్నారాయణ పాడి అన్నారు. ఇరు రాష్ట్రాలు విద్యాపరంగా కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఒడిశాలో తెలుగు మీడియం, ఆంధ్రాలో ఒడియా మీడియం అందిస్తున్నారని చెప్పారు. చీకటిలో ఒడియా డైట్ కళాశాలను ఏర్పాటు చేశారని అన్నారు. ద్వితీయ భాషగా తెలుగును తప్పనిసరి చేసి జాతీయ భాష హిందీని దూరం చేశారని అన్నారు. గత ప్రభుత్వం జీఓ నెంబర్ ప్రకటించినప్పటికీ ఒరియా విద్యార్థులకు మాతృభాషలో చదువుకునే అవకాశం కల్పించిందని అన్నారు. 13 నెలల నుంచి విద్యార్థులు మాతృభాషలో చదువుతున్నారని అన్నారు. 110 మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నారని అన్నారు. ఒరియా విద్యార్థులకు మాతృభాష ఒరియాలోనే కొనసాగించాలని ఒరియాభాషాభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.లేని యెడల ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సంఘం అధ్యక్షులు రఘునాథ్ గౌడో, శివప్రసాద్ పండా, రాజేంద్రపండా, బిద్యాధర బెహరా, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారాం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అందుకు ప్రధాని నరేంద్రమోడీకి మండల బిజెపి అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏపీకి ఎప్పుడు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఇక్కడ ప్రజలకు న్యాయం చేస్తున్నారని అందులో భాగంగానే ఈ బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు రూ.31వేల కోట్లు నిధులు కేటాయించిందని, అలాగే వివిధ పథకాల రూపంలో అధిక మొత్తంలో నిధులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఏపీ ప్రజల తరపున దేశ ప్రధానికి నరంద్రమోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత'లు: శ్రీ రోణంకి గౌరీపతి (ఋణగ్రహీత), తండ్రి : రామమూర్తి (లేటు), ఇంటి నెం.6-28, రైల్వే స్టేషన్ రోడ్డు, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532201. శ్రీ రోణంకి రమేష్ (సహ-ఋణగ్రహీత), తండ్రి : రోణంకి గౌరీపతి, ఇంటి నెం.6-28, రైల్వే స్టేషన్ రోడ్డు, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532201. శ్రీ రోణంకి సతీష్ (సహ-ఋణగ్రహీత), తండ్రి : రోణంకి గౌరీపతి, ఇంటి నెం.6-28, రైల్వే స్టేషన్ రోడ్డు, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532201.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్ మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - టెర్మ్‌లోన్ (బరోడా హోమ్ లోన్) - 59350600000130, 59350600000229 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా **తేది.15-11-2024న** మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.24-02-2023** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.09.11.2024** నాటికి **రూ.14,42,741.28** పై (అక్షరాల పద్నాలుగు లక్షల నలభై రెండు వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.10-11-2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి (ఈ మొత్తంలో శ్రీ రోణంకి సతీష్ గారి బకాయి **తేది.09.11.2024** నాటికి **రూ.4,07,261.34** పై + వర్తించని వడ్డీ **రూ.62,589.18** పై మరియు **తేది.10.11.2024** నుండి వర్తించని వడ్డీ, లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి) మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, టెక్కలి మండలం, టెక్కలి పంచాయితీ, రఘునాథపురం గ్రామం, 1వ వార్డు, శ్రీనివాస నగర్, 0.06 సెంట్లు దీనిలో సర్వే నెం.531/10 లోని 0.03 సెంట్లు, సర్వే నెం.531/12 లోని 0.03 సెంట్లు, మొత్తం 0.06 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు అందు గల భవనం యావత్తు ఆస్తి. **కొలతలు: తూర్పు నుండి పడమర** - 17 అ॥లు లేదా 5.181 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం** - 90 అ॥లు లేదా 27.432 మీ॥లు., **మొత్తం విస్తీర్ణం - 170 చ॥గ॥లు., హద్దులు : తూర్పు :** డ్రైనేజీ, **దక్షిణం :** డ్రైనేజీ, **పడమర:** హక్కుదారుని ఖాళీ భూమి, **ఉత్తరం :** బమ్మిడి కృష్ణమూర్తి మొ॥ వారి ఆర్‌సిసి ఇల్లు.

**దాక్యుమెంట్ నెం.1194/2017, తేది.22.06.2017 మరియు రెక్టిఫైడ్ రెక్టిఫికేషన్ డీడ్ నెం.2267/2017, తేది.20.10.2017 ప్రకారం శ్రీ రోణంకి గౌరీపతి, తండ్రి: రోణంకి రామమూర్తి (లేటు) గారి పేరున కలదు.**

తేది : 01-02-2025
ప్రదేశం : టెక్కలి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



## ట్రాక్టర్ నుంచి జారి పడి వ్యక్తి మృతి

**మెరకముడిదాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

మండలంలో బాలి గౌరినాయుడు అనే వ్యక్తి తన గ్రామంలో మంత్రి సత్యం గడ్డిని ట్రాక్టర్ లోడ్ చేయడానికి వెళ్ళాడు. మెరకముడిదాం గ్రామం రెవెన్యూ పరిధిలో గల బంద పొలంలో ట్రాక్టర్ లోకి గడ్డిని ఎక్కిస్తున్న సందర్భంలో ట్రాక్టర్ నుంచి జారి పడి మృతి చెందాడు. బుదరాయివలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్‌డ్యాంను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

**పాచిపెంట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



ఏజెన్సీ గిరిజన గ్రామాలైన కొండమోసూరు, గుమ్మివలస, మూలపాడు, దొరలుద్దండి గ్రామాలలో సాగు చేస్తున్న పంటలను చెక్‌డ్యాం స్థితిగతులను వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు పరిశీలించారు. ఈ నాలుగు గ్రామాలలో చెక్‌డ్యాంలకు చిన్న చిన్న మరమ్మతులు అవసరమని జడ్పీవైస్ చైర్మన్ జన్ని సింహాచలం, క్యారంగి సర్పంచ్ సోమల లచ్చయ్య అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ విషయాలను జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒ, జిల్లా వ్యవసాయశాఖాధికారి ద్వారా తెలియపరుస్తామని తెలిపారు. అనంతరం డ్యామ్‌ల కింద సాగుతున్న వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటకు ఆశించిన కత్తెర పురుగు నివారణ చర్యలను సూచించారు. కత్తెర పురుగ ఉనివారణకు తప్పనిసిరగా గుడ్లను నివారించే వేప మందు లేదా వేప కషాయం పిచికారి చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా తక్కువ నీటితో మూడు పంటలు పండించుకోవచ్చని కాబట్టి రైతులు ఎక్కువ నీటిని తీసుకునే వరి మొక్కజొన్న పంటలను విడనాడి తక్కువ నీటితో అధిక ఆదాయాన్నిచ్చే కొర్రలు రాగులు గంటెలు, తెల్లజొన్న వంటి పంటల సాగు చేపట్టాలని కత్తెర పురుగు మొక్కజొన్న లేని సమయంలో ఇతర వంద రకాల పంటలను తినివేస్తుందని కాబట్టి మొక్కజొన్న సాగు చేపట్టి కొండలపై కత్తెర పురుగును అభివృద్ధి చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## 1/70 చట్టంపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

**కురుపాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలని సిపిఐ జిలా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. శనివారం కురుపాం మండలంలోని పోరాడడం గూడలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కుండంగి లింగరాజు అధ్యక్షతన జరగాలంటే 1/70 చట్టాన్ని సవరించాలని శాసనసభ స్వీపకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించడాన్ని సిపిఐ గిరిజనులందరూ తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఆదివాసీ భూములకు రక్షణ కల్పించే ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 27న విశాఖపట్నంల జాతీయ టూరిజం ఇన్వెస్టర్ల సమిట్ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ చేసిన వ్యాఖ్యలు ఆదవాసీల్లో తీవ్రమైన ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాలోని ఏజెన్సీలో రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ కిందకు వస్తుందని తెలిపారు. దీని ఉధిక్కరించే అధికారం ఏ ప్రభుత్వానికి కూడా లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్ల కార్యవర్గ సభ్యుడు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యుడు పువ్వుల ప్రసాదు, మండంగి సింగన్న, పతికి మోహనరావు, పత్తు తదతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి : మాజీ ఎమ్మెల్యే బొత్స

**గజపతినగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలోకి తొక్కిందని, ప్రజలను నయవంచన చేసిందని, ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో 28 విభాగాలకు సంబందించిన నూతనంగా నియమించిన కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనర్సయ్య మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటి అమలుకు చంద్రబాబునాయుడు కుంటిసాకులు చెబుతున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఘరానా మోసాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పైన అధికార ప్రభుత్వం దాడులకు తెగబడుతుందన్నారు. వీటిని సమర్థవంతంగా ఎదర్కొవాలన్నారు. ప్రభుత్వంపై పోరాటాలకు సిద్దం కావాల్సిన అవసరం అసన్నమైందన్నారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను, అంగన్వాడీలను అన్యాయంగా తొలగిస్తూ ఆ పోస్టులను డబ్బులకు అమ్ముకుంటున్నారని విమర్శించారు. సంపద దృష్టి లేకపోగా ఆ సంపద మాత్రం దోచుకుంటున్నారని విమర్శించారు. లక్ష 12 వేల కోట్లు అప్పులు చేసి ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. మాజీ ఎంపి చంద్రశేఖర్ మాటాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాద్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించి తద్వారా పార్టీ బలోపేతం కృషి చేయాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వ ఏడు నెలల పాలన అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరావు, మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు, కరణం ఆదినారాయణ, పిఎసిఎస్ మూర్తి, ప్రసాదు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ చీపురుపల్లికి వర్తించదా

**చీపురుపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఎన్నికల నియమావళి చీపురుపల్లి పట్టణానికి వర్తించదా అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ రాజకీయ పక్షాలు విచ్చలవిడిగా తమ పోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల నిబందనలు ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఇటువటంటి రాజకీయ ప్రచార ఫెక్సీలు సమావేశాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి, అయినప్పటికీ అధికారులు నామమాత్రపు చర్యలు కరాణంగా చీపురుపల్లి పట్టణంలో అధికారుల కార్యాలయాలకు దగ్గరలోనే ప్రదాన రహదారికి ఆనుకుని వచ్చిలవిడిగా ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. రాజకీయవర్గాల పోటా పోటీగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలకు సంబందిత అధికారులు కూడా వత్తాసు పలకడంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఏ ఒక్క ఫ్లెక్సీని తొలగించ లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. చిన్న చితక నాయకలు ప్రచారాలను ఫెక్సీలను తొలగించిన అధికారులు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల ప్రత్యేక మాత్రం చూసి చూడనట్లు వదలేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చీపురుపల్లి ప్రదాన కేంద్రంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఉన్నప్పటికీ సంబందిత రెవెన్యూ అదికారులకు ఆ ఫ్లెక్సీలు కానరావడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఎన్నికల నియమావళి కొంత మందికేనా కొంత మందికి ఎన్నికలు నియమావళి వర్తించదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చీపురుపల్లి పట్టణంలో వెలసిన రాజకీయ ఫ్లెక్సీలుపై దృష్టి సారించి తొలగించాలంటూ పలువురు కోరుతున్నారు.

## కార్యకర్తలు నాయకులతో సమావేశమైన బొత్స

**గరివిడి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



శాసనమండలి వివక్ష నేత బొత్స సత్యనారాయణ శనివారం చీపురుపల్లి నియోజకవర్గ నాయకులు కార్య కర్తలతో గరివిడిలో గల బొత్స క్యాంప్ కార్యాలయం లో సమావేశమయ్యారు. నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై చర్చించారు. యోగ క్షేమాలు అడిగ తెలుసుకున్నారు. దేవాడ గ్రామ స్తులు తోటపలి కాలువ వల్ల కలుగుతున్న ఇబ్బందు లను బొత్స దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యకర్తలుకి పార్టీ అండగా ఉంటుందన్నారు. నెలలో ఒక శనివారం నియోజకవర్గానికి వచ్చేస్తానని బొత్స పేర్కొన్నారు. మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ వైకాపా నాయకులు కె.వి.సూర్యనారా యణ, రమణరాజు, ఇప్పిలి అనంత్, మీసాల విశ్వేశ్వరరావు, వాకాడ శ్రీనివాసరావు, వలిరెడ్డి శ్రీనివాసరావు, కొణిశి కృష్ణంనాయుడు, పి.కుమార్ ముల్లు రాంబాబు, మీసాల వరహాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లతో ఒకరు అరెస్టు

**గజపతినగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో ఎక్సైజ్ సిఐ జె.జనార్ధనరావు ఆధ్వర్యంలో నిరన్వహించిన దాడుల్లో శనివారం పది మద్యం సీసాలతో కొంకి సత్యం అనే వ్యక్తి పట్టుబడ్డాడు. ఈ మేరకు మద్యం బాటిల్ స్వాదీనం చేసుకుని, సత్యంపై కేసు నమోదు చేసినట్లు సిఐ జనార్ధనరావు విలేకర్లకు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐ పి.సురేంద్రకుమార్, హెడ్ కానిస్టేబుల్ జె.భాషా, కానిస్టేబుళ్లు అప్పారావు, ఫాతిమా బేగం పాల్గొన్నారు.

## నిర్మలమ్మది ప్రజల బడ్జెట్ : గురాన అయ్యలు

**విజయనగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపికి సముచిత స్థానం కల్పించారన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింబించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. మహిళలు, పేదలు, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. జాతీయ సౌబాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారు. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్ ఈ బడ్జెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనమని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని, ఇది చారిత్రత్మక నిర్ణయమన్నారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపికి ప్రయోజనం కల్పించారన్నారు.

## నేడు కొండ దాబాయాత్ర

**కొత్తవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మండలంలోని గొల్లలపాలెం వద్ద కొండపై యాత్ర నిర్వహించేందుకు ప్రకృతి సోయగాలు నడుమ, వ్యాకులమాత యాత్రకు ఉత్తరాంధ్రతో పాటు అంతర్ రాష్ట్రాల నుంచి భక్తులరు అరాధ్య దైవంగా బావిస్తారు. 130 సంవత్సరాలగల యాత్రకు చరిత్ర ఉంది. ఆదివారం జరిగే యాత్రకు అనిన ఏర్పాట్లు చేశారు. 1937లో ఈ చర్చిని కొండపై నిర్మించి 130 సంవత్సరాలు అవుతందని జి.రాజు చెప్పారు. ఈ మేరీను చూసేందుకు ఫిబ్రవరి మొదటి ఇఆరంలో ధరించేందుకు ఉత్తరా ంరధలో పలు ఉభయ గోదావరి ఒడిశా, తమిళనాడు, కేరళ, తదితర అంతరాష్ట్రాల భక్తులు కూడా ఈ యాత్రను చూసి మొక్కులు చెలి ంచడం ఇక్కడ ప్రత్యేకత. విశాఖపట్నం నుంచి గొల్లలపాలెం వరకు పాదయాత్ర చేసి మొక్కులు చెల్లించడం ప్రతిసంవత్సరం ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం జరిగే దివ్యబలి పూజతో ఈ పండుగ ముగుస్తుంది. శాంతిభద్రతతో పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గిరిశిఖర గ్రామాల గిరిజనులకు రక్షణ కల్పించాలి

**సాలూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



సాలూరు మండలంలో ఉన్న దిగుసెంబి గ్రామంలో శనివారం ఉదయం గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో గిరిజనులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొట్టియా సరిహద్దు సమస్యను స్వతంత్రం వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు పరిష్కారం చేయడంలో పాలకులు చిత్తశుద్ది చూపడం విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఒడిశా అధికారులు ఆంధ్రప్రదేశ్ ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలోకి అక్రమంగా చొరబడి వస్తువులు తీసుకెళ్ళడం తిరిగి ఇవ్వకపోవడం సరికాదని తెలిపారు. అంతేకాకుండా ఆందోళన చేపట్టి పోరాటం చేస్తామని హెచ్చరించారు.



## 7311 పింఛన్లు పంపిణీ

**రామభద్రపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ప్రతి నెల ల్లాగాఏ జిల్లా కలెక్టర , డిఆర్‌డి పిడి ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఉదయం 5.30 గంటలం నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టారు. మన మండలంలో 22 గ్రామ పంచాయతీలలో 7641 పెన్షన్‌కు గాఉ 7311 పెన్షన్లస్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో గొల్లలపేటల్లో ఎంపిడివో రత్నం పెన్షన్ పంపిణీ చేశారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలోగా 97 శాతం పంపిణీ పూర్తవుతుందని ఎంపిడిఒ రత్నం తెలియజేశారు.

## ఘనంగా జనసేన నాయకుడు చనమల్లు జన్మ దిన వేడుకలు

### పేదలకు చీరలు,దుప్పట్లు పంపిణీ

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



జనసేన నాయకుడు, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ జన్మదినోత్సవ వేడుకలు నెల్లిమర్లలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చనమల్లు అభిమానులు, జనసేన పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు కరుమజ్జి గోవిందరావు,పతివాడ గోవిందరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చనమలు వెంకటరమణ చేతుల మీదుగా పేదలకు ,మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చనమల్లు మాట్లాడుతూ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో కరుమజ్జి గోవిందరావు, పతివాడ గోవిందరావు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా నిలిచిన చనమల్లు గతంలో ఎంతో మంది పేదలను ఆదుకుని వారికి భరోసా గా నిలిచారని అన్నారు. ఉదారత కలిగిన నాయకుడుగా పేరు సాధించిన చనమల్లు భవిష్యత్తులో రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు, గిరిజనులు జోలికి ఎవరొచ్చిన సహించేది లేదు

**పార్వతీపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



దళితుల, గిరిజనుల జోలికి ఎవరొచ్చినా సహించేది లేదని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. మండలంల పెదబొండపల్లి, ఎమ్మార్‌నగర్ గ్రామంలో దళిత భూముల అక్రమణ విషయంలో ఆయన తీవ్రంగా స్పందించారు. 1980లో గ్రామానికి చంఎదిన కొంతమంది దళితులకు ప్రభుత్వం ఎకరా చొప్పున భూమి ఇచ్చిందన్నారు. ఈ భూమి 2019 వరకు వరిసాగు బడిలోనే ఉన్నాయని వైఎస్సార్ పాలనలో అ్కమాలకు తెర తీశారని ఆరోపించారు. వైఎస్సార్‌సిపి అండదండలతో జోగారావు సహకారంతో దుక్క శ్రీదేవి దళితుల భూముల్లోల్లి రోడ్లు వేయడం హద్దులు వేయడం చేశారని ఇది ఏ మాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే అనాఉ. రెవెన్యూ అధికారులు ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు. దశాబ్దాలుగా భూమిని నమ్ముకున్న దళితులకు అన్యాయం చేప్తే వారిని చూస్తూ ఊరుకోమని తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన శ్రీరామచారిటబుల్‌ట్రస్టు

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చంఎదిన శ్రీరామ చారిటబుల్‌ట్రస్టు గంగుబూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఉదయం బూట్లు పంపిణీ చేసింది. ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, సెట్లర్ వడ్లమాని శేషావతారం, వ్యవస్థాపకులు, కోశాధికారి వేదుల సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సంస్థ ప్రధాన కార్యదర్శి వేదుల మధురవాని పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు శారదకు వంద మంద విద్యార్థులకు గాను బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ శ్రీరామ చారిటబుల్ ట్రస్టు గత 20ఏళ్ళుగా జిల్లాలో విద్యార్థుల కోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మధురవాణి మాట్లాడుతూ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభా పాటవాలను వెలికి తీసి ప్రోత్సహించాలని లక్ష్యంతో శ్రీరామ చారిటబుల్ ట్రస్టు సేవలందిస్తుందని పేర్కొన్నారు.

## అట్టహాసంగా కార్పెంటర్స్ యూనియన్ ప్రమాణ స్వీకారం



**గజపతినగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండల కార్పెంటర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో అట్టహాసంగా చేపట్టారు. ఈ కార్యక్మమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ కార్యవర్గ సభ్యలకు నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షులుగా బొద్దూరు వీరన్న, గౌరవాధ్యక్షుడుగా కొమ్మాజు అప్పలాచారి, ఉపాధ్యక్షుడు కనితి విచారి, సెక్రటరీ ఎ.గణేష్, జాయంట్ సెక్రటరీ పారిది సూరిబాబు, కోశాధికారి మోసూరు శివాజీ, ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా కార్యవర్గం సభ్యుడు వీర్రాజు సుందరరావు, ముసివాన సాంబమూర్తి పాల్గొన్నారు

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## ఆక్రమణ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**నెల్లిమర్ల,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మండలంలోని తంగుడుబిల్లి పంచాయితీ ఎన్.ఆల్తిపాలెం గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో తహసీల్దార్ బి.సుదర్శనరావు ఆదేశాల మేరకు విఆర్ఒ రవికుమార్ శనివారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుదర్శనరావు తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రజానుకూల ప్రగతిశీల బడ్జెట్ ఇది



**చీపురుపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా అనుకూల ప్రగతిశీల బడ్జెట్ అని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున అభివర్ణించారు. శనివారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మహిళలు, పేదలు, మధ్య తరగతి యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం ఉద్యోగుల పట్ల చారిత్రాత్మక నిర్ణయమని కేంద్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ నిర్ణయం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆహ్వానించాల్సిందేనన్నారు. ప్రత్యేకించి రాష్ట్రానికి ఊపిరి పోసే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,255 కోట్లు నిధులు కేటాయించడంతో పాటు పోలవరం, విశాఖపోర్టుకు నిధులు మంజూరు చేయడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. రాష్ట్రంలో రోడ్డు, వంతెనల నిర్మాణాలకు నిధులు ఇవ్వడం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రైతులకు మరింత భరోసా నిచ్చేలా కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తూ ముందుకు వెళుతున్న సంగతి ఈ సందర్భంగా నాగార్జున గుర్తు చేశారు.

## ఎం.ఎస్.ఎం.ఈ.ల అభివృద్ధికి శుభ పరిణామం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభివర్ణించారు. కేంద్ర బడ్జెట్‌లో ఎం.ఎస్.ఎం.ఈ.ల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం శుభ పరిణామమని ఆయన పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పెద్దపీట వేయడం, పోలవరం ప్రాజెక్టుకు,విశాఖ స్టీల్‌కు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే పది సూత్రాల్లో ఎం.ఎస్.ఎం.ఈ. రంగం ప్రధానమైనదని పేర్కొంటూ దేశ ఎగుమతుల్లో 45 శాతం వరకూ ఎం.ఎస్.ఎం.ఈ.ల భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించినందుకు ఆయన ఈ సందర్భంగా ప్రధానికి, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## పెద్దయామలపేటలో పూరిల్లు దగ్ధం

**రణస్థలం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మండలంలోని యర్రవరం పంచాయతీ పరిధిలో గల పెద్దయామలపేట గ్రామంలో సంబవించిన ఆగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. గ్రామంలో బోనెల సోములుకు చెందిన పూరింట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా శనివారం సాయంత్రం మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో సోములు కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీసి ప్రాణాలు దక్కించుకున్నారు. త్వరలో జరుగనున్న శుభకార్యం కొరకు ఇంట్లో ఉంచిన రూ.1.50లక్షలు నగదు, కొద్దిపాటి బంగారం, దాన్యం, దుస్తులు ఈ ప్రమాదంలో కాలి బూడిదవడంతో బాధితుని కుటుంబం కట్టుబట్టలతో మిగిపోయింది. స్థానికులు రణస్థలం ఆగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు మంటలను అదుపులోకి తెచ్చారు.

## కార్మికుడు రమేష్‌ను పరామర్శించిన సిఐటియు

**రణస్థలం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



పారిశ్రామికవాడ పైడిభీమవరం ఎపిటోరియా ఫార్మాలో ఇటీవల కూలింగ్ టవర్ ఫ్యాన్‌కు మరమ్మత్తులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో గాయపడి విజయనగరం తిరుమల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పసుమూర్తి రమేష్‌ను శనివారం సిఐటియు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రధాన కార్యదర్శులు పి తేజేశ్వరరావు, కె సురేష్‌లు పరామర్శించారు. గాయపడి చికిత్స పొందుతున్న కార్మికుడు రమేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని పరిశ్రమ యాజమాన్యాన్ని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే పరిశ్రమలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, పరిశ్రమలో కార్మికుల భద్రతకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కేరళ పర్యటనకు 36 మంది గిరిజన రైతులు

**సీతంపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



కేరళ రాష్ట్రంలో సాగుచేస్తున్న మారిషస్ ఫైనాపిల్ పంటపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు సీతంపేట, భామిని మండలాలకు చెందిన 36 మంది గిరిజన రైతులు శనివారం కేరళ పయనమయ్యారని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రైతులు పయనమయ్యే బస్సును ప్రాజెక్టు అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ మారిషస్ ఫైనాపిల్ పంట యొక్క విధానాలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఫైనాపిల్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణపై అవగాహన కల్పిస్తామని అన్నారు. వీటితో పాటు ఇతర హార్టికల్చర్‌కు సంబంధించిన పంటల సాగు విధానాలపై క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా అవగాహన కలుగుతుందన్నారు. ఈ పర్యటనలలో పిహెచ్‌ఓ వెంకట గణేష్, హెచ్‌ఓ జయశ్రీ, హార్టికల్చర్ అసిస్టెంట్లు దివాకర్, కావ్య తదితరులు కేరళ వెళ్లనున్నట్లు పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు, డిడి అన్నదొర, తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం 3న

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

స్థానిక సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఈ నెల 3న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నటు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు, కమిటి సభ్యులు తెలిపారు. సకల విద్యలకు ఆది దేవత అయిన సరస్వతి దేవి ఆవిర్భవించిన పవిత్ర దినం మాఘ పంచమి ని పురస్కరించుకుని 3న ఉదయం 9.45 గంటలకు విఘ్నేశ్వర పూజ, గాయత్రి హోమం, పూర్ణాహుతి, సరస్వతి అష్టోత్తర పూజ, అక్షర స్వీకారం కార్యక్రమలు జరిపిస్తామని అన్నారు. అక్షరాభ్యాసానికి అవసరమైన సామగ్రిని తల్లిదండ్రులు తెచ్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు సూచించారు

BEFORE THE HON'BLE LAND ACQUISITION REHABILIATION AND RESETTLEMENT AUTHORITY AT VISAKHAPATNAM
LAOP No.12/2019
Between
Competent Authority(L.A) GFA,Bhogapuram & Revenue Divisional Officer, Viziangaram ..... Referal Authority
And
Mudunuru Manikanta and 8 others ..Claimants
And
Sagiraju Swathi and another ..Rival Claimants
To
L.R.9 : ముదునూరు రామకృష్ణరాజు S/o Late సత్యన్నారాయణరాజు, వయస్సు 58 సం. సవరవల్లి గ్రామం, భోగాపురం మండలం, విజయనగరం జిల్లా.
ఇందలి పిటీషనర్/క్లైమెంటు నెం.9 శ్రీ కోర్టు వారి వద్ద తనకు ముదునూరు పరవశంమ్మ గారి లీగల్ హెర్ పిటీషన్‌లో మీరు హాజరుకావాలని మరియు అభ్యంతరాలు దాఖలు చేయుటకు తే.12-2-2025 దిన ఉదయం 10-30 గం.లకు మీరు గాని మీ తరపు లాయరు ద్వారా శ్రీ కోర్టువారి ముందు దాఖలు చేయవలెను, అట్లుకానిచో ఉన్న ఆధారాలతో మీ పరోక్షమున తీర్మానం చేయడమగునని ఇందు మూలంగా తెలియచేయడమైనది.
Competent Authority, (L.A)
International Green Field Airport,
Bhogapuram & R.D.O,
VIZIANAGARAM

2-02Pg8exHMNWJQE.qxdo/p:2-02Pg8exHMNWJQE.qxd 1/1/02 7:30 AM Page 1





# కేంద్ర బడ్జెట్ 2025-26

# 'హోం'కు రూ. 2.33 లక్షల కోట్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో హోం శాఖకు ఈ సారి రెండు లక్షల 33 వేల 211 కోట్ల రూపాయలను కేటాయించారు. గత ఏడాదితో పోలి స్తే ఇది సుమారు 40 వేల కోట్ల రూపాయలు అదనం కావడం గమనార్హం. ఇందులో ప్రముఖుల భద్రత వ్యవహారాల పర్యవేక్షణకు 3481 కోట్ల రూపాయలను కేటా యించగా జైళ్ల ఆధునీకరణకు 300 కోట్ల రూపాయలను కేటాయించారు. కేంద్ర హోం శాఖ పరిధిలో పారా మిలటరీ బలగాలు రావడం తెలిసిందే. సిఐఎస్‌ఎఫ్, బిఎస్ ఎఫ్, ఐటిబిపి, సహస్ర సీమా బల్ (ఎస్‌ఎస్‌బి),

## రూ. 40 వేల కోట్లు పెరిగిన కేటాయింపులు

సిఆర్‌పిఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌ఎస్‌జి విభాగాలు వుండడం తెలిసిందే. ఈ విభాగాలలో 11 లక్షల మంది సిబ్బంది వు న్నారు. వీటి లో అత్యధికం గా వున్నది సిఆర్‌పిఎఫ్‌లో కావడం గమనార్హం. దేశ అంతర్గత భద్రతలో ఈ విభాగానికి ప్రధాన పాత్ర. దాదాపు అన్ని రాష్ట్రాలలో సిఆర్ పిఎఫ్ బెటాలి యన్లు వుండడం విశేషం. ఆయా రాష్ట్రాలలో ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే రంగంలో దిగేది సిఆర్‌పిఎఫ్ బలగాలే కావడం గమ నార్హం. ఈ విభా గానికి అనుబంధంగా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, కమెండో విభాగాలు వున్నాయి.

ఆ తరువాత బిఎస్‌ఎఫ్. దేశ సరిహద్దుల భద్రతలో ఈ విభాగానికి కీల క పాత్ర. పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా సరిహద్దుల్లో ఈ మిలటరీ సిబ్బందితో కలిసి పహారా కాస్తుంటుంది. దీని తరువాత దేశ సరిహద్దుల్లో పహరా కాసే మరో విభాగం ఎస్‌ఎస్‌బి. దీని తరువాత దేశ సరిహద్దుల్లో కీలకంగా వుండే మరో విభాగం ఐటిబిపి.

ఇక ఎన్‌ఎస్‌జిలో అన్ని విభాగాలకు చెందిన వారు తాత్కాలికంగా వస్తుంటారు. విపత్తుల సమయంలో పనిచేసే విభాగం ఎన్‌డిఆర్‌ఎఫ్. కేంద్ర హోం శాఖ పరిధిలో వున్న ఇన్ని పారా మిలటరీ బలగాలలో 11 లక్షల మంది సిబ్బంది వున్నారు. వీ రి జీతభత్యాలతో పాటు మౌలిక వసతుల కల్పన, ఆధునిక ఆయుధాల కొనుగోలు, టెక్నాలజిని పెంచడం వంటి వాటి కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. దీంతో పాటు జైళ్ల శాఖ ఆధునీకరణకు ఈసారి 300 కోట్ల రూపాయలను కేటాయించారు. జైళ్లలో టెక్నాలజిని వాడి భద్రతను పెంచడం, ఖైదీల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకునేందుకు పెరిగిన నిధులను వాడతారు.

# కొత్త రైల్వే ప్రాజెక్టులు ఏవీ?

## తగినంతగా పెరగని కేటాయింపులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వేల గురించి ప్రస్తావించకపోవడం ఆశ్చర్యపరిచింది. 2026 ఆర్థికసంవత్సరానికి బడ్జెట్‌లో భారత రైల్వేలకు రూ.2.55 లక్షలకోట్లుకేటాయించారు. ఈసారి ఎలాంటి కొత్తప్రాజెక్టుల జోలికి వెళ్లకుండా గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంపైనే దృష్టిసారించారు. ఆర్థికమంత్రి 2024 సాధారణబడ్జెట్‌లో రైల్వేకు 2,55,200 కోట్లుకేటాయించగా అంతకుముందు బడ్జెట్ 2023-24 బడ్జెట్‌లో 2,40,200 కోట్లు కేటాయింపులు జరిపారు. ఈసారి బడ్జెట్‌లో కొత్త ప్రాజెక్టుల ప్రస్తావనే లేకుండాపోయింది. దేశంలో మూడు ప్రధానరైల్వే కారిడార్‌లనునిర్మిస్తామని చెప్పారు. ఈసారి బడ్జెట్‌లో రైల్వేలకు రూ.2,55,445 కోట్లుకేటాయించామని చెపుతూ వీటిలో రెవెన్యూ వ్యయం 3445కోట్లుకాగా రూ.2.52 లక్షలకోట్లు మూలధన వ్యయం కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు. ఇక పింఛన్‌ఫండ్‌లో రూ.66 వేలకోట్లు, కొత్తలైన్లు వేయడానికి రూ.32,235కోట్లు కేంద్రం ఖర్చుచేస్తున్నది. రైల్వేలైన్ల డబ్లింగ్‌కోసం రూ.32వేలకోట్లు, గేజ్‌లైన్లుగా మార్చేందుకు రూ.4550 కోట్లు కేటాయించారు. అలాగే రైల్వే సిగ్నలింగ్ టెలికాంకోసం 6800 కోట్లు విద్యుత్ లైన్లకు రూ.6150 కోట్లు సిబ్బంది సంక్షేమానికి రూ.833 కోట్లు సాధారణ బడ్జెట్‌లోనే కేటాయించారు. అలాగేరైల్వే సిబ్బంది శిక్షణకోసం రూ.301కోట్లు ఖర్చుచేస్తామని రూ.45వేల కోట్లు రైల్వేభద్రతా నిధికి బదలీ చేయనున్నట్లు ప్రకటించారు. రైలుప్రమాదాలు తగ్గించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రధానరైల్వేల్లో కవచ్‌అప్‌గ్రేడ్ వెర్షన్ 4.0ని ఇన్‌స్టాల్‌చేసేపనివేగంగా ఉందని రైల్వేశాఖ ప్రకటించింది. అయితే బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి వీటిపై ఎలాంటి కొత్త ప్రకటనలు చేయలేదు. సరికదా ఈసారి బడ్జెట్‌కే టాయింపుల్లో గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకే ప్రాధాన్యం ఇచ్చినట్లుగా ఉందని రైల్వే వర్గాలేపేర్కొంటున్నాయి.



## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్‌పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిదని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి వేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వద్ద ఆలోచనలు కరువయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది అంటూ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఒకవైపు ఈ బడ్జెట్‌పై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బీహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించారు. మరోవైపు ఈ బడ్జెట్‌పై ప్రధాని మోడీ సహా బిజెపి నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు.

# తెలంగాణ సాగునీటిని మరిచారా?

## వరంగల్లు విమానాశ్రయ అభివృద్ధి ప్రస్తావనే లేదు

## బడ్జెట్‌లో కార్యాచరణ శూన్యం : డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కేంద్రబడ్జెట్ 2025-26పై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తి గా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాల ఆదాయ వాటా తగ్గించే చర్యలు చేపట్టిందని, నిధుల కేటాయింపులో వివక్ష, రాష్ట్ర సాగు నీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహించిందన్నారు. కేంద్ర బడ్జెట్ 2025-26 మళ్లీ ఒకసారి తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్రాల ప్రత్యేక అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యతలను విస్మరించి, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు.(1) సెస్ పెంపు: రాష్ట్రాల ఆదాయ వాటా తగ్గించే చర్యలు కేంద్ర బడ్జెట్ 2025-26లో కొన్ని వస్తువుల కస్టమ్స్ సుంకాలను తగ్గించినప్పటికీ, సెస్‌లను పెంచడం ద్వారా రాష్ట్రాలకు వెళ్లాల్సి న ఆదాయపు వాటాను మరింత తగ్గించింది. ఈ విధానం కేంద్రం రాష్ట్రాల ఆర్థిక సంబంధాల్లో రాష్ట్రాల న్యాయమైన వాటాను దెబ్బతీసేలా ఉంది.(2) ఆర్థిక సమాఖ్య ప్రాతిపదికను క్షీణింపజేస్తున్న కేంద్ర సహాయ పథకాలు (సిఎస్‌ఎస్) పెరుగుదల.కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర సహాయ పథకాలకు (సిఎస్‌ఎస్) కేటాయింపు గతేడాది రూ. 4,15,356 కోట్ల నుంచి రూ.5,41,850 కోట్లకు (30.5 శాతం వృద్ధి) పెంచబడింది. రాష్ట్రాల ఆర్థిక స్వతంత్రతను పెంచాలనే రాష్ట్రాల డిమాండ్‌ను పరిగణించకుండా, సిఎస్‌ఎస్ పై ఆధారపడే విధానాన్ని మరింత పెంచడం ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం.(3) వివక్షపూరిత నిధుల కేటాయింపు ఈసారి కేంద్ర బడ్జెట్‌లో బీహార్ రాష్ట్రానికి వివిధ



పథకాల ద్వారా అధిక నిధులు కేటాయించబడినప్పటికీ, గతంలో ఆ రాష్ట్రం ఆదాయంలో ప్రాశస్త్యాన్ని చూపింది, ఆర్థిక లోటు అనుమతించిన పరిమితికి తక్కువగా ఉంది. అయితే, సమర్థవంతమైన వనరుల వినియోగ సామర్థ్యం ఉన్న తెలంగాణ వంటి రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయడం కేవలం తెలంగాణకే కాకుండా, దేశ అభివృద్ధికి కూడా నష్టం కలిగించే అంశం.(4) తెలంగాణ సాగు ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం తెలంగాణ రాష్ట్రం సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతగా భావిస్తూ నిరంతరం పనిచేస్తుంది. కానీ, ఈ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర సాగు ప్రాజెక్టులకు గణనీయమైన నిధులు కేటాయించలేదు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో ఈ బడ్జెట్ వైఫల్యం చెందింది. కేంద్రం వ్యవసాయ అభివృద్ధి గురించి గొప్పగా మాట్లాడుతున్నా, తెలంగాణలోని సాగు ప్రాజెక్టులను పక్కనపెట్టడం దారుణం.(5) వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి మద్దతు ఏదికేంద్ర బడ్జెట్‌లో బీహార్‌లో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు కేటాయించబడింది. అయితే, తెలంగాణలోని వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి ఎలాంటి ప్రస్తావన లేదు. హైదరాబాద్‌లో ఉన్న ఒకే ఒక ప్రధాన విమానాశ్రయంపై మోదీ సర్కారు ఆధారపడటం వల్ల రాష్ట్రీయ వృద్ధికి ఆటంకం కలుగుతోంది. వరంగల్ విమానాశ్రయ అభివృద్ధి ద్వారా ప్రాంతీయ సంయోగాన్ని మెరుగుపరచి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే అవకాశం ఏర్పడేది.(6) తెలంగాణలో కృత్రిమ మేధస్సు కేంద్రాల స్థాపన పట్ల కేంద్రం నిర్లక్ష్యంతెలంగాణ, దేశంలో కృత్రిమ మేధస్సు (ఎఐ) రంగంలో అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌విఐడిఐఏ, ఇంటెల్, అడోబ్ వంటి గ్లోబల్ సంస్థల భాగస్వామ్యంతో 'తెలంగాణ ఎఐ మిషన్' (టి-ఎఐఎం) విజయవంతంగా అమలవుతోంది. (7) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్) పట్టించుకోలేదు. ఈ బడ్జెట్ ప్రసంగంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రస్తావన లేదు. కార్యాచరణ పథకం లేకుండా ఇచ్చిన హామీలు ప్రజలకు ఒరిగేలా ఉండవు. కేంద్ర బడ్జెట్ 202526 మళ్లీ ఒకసారి రాష్ట్రాల హక్కులను విస్మరించింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, కేంద్రం సముచితంగా స్పందించాలని కోరారు.

# తెలంగాణను దగా చేసిన కేంద్ర బడ్జెట్

## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి పాలకులు ప్రవేశపెట్టి బడ్జెట్‌తో తెలంగాణను మరోసారి దగా చేసిందని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టి బడ్జెట్ పేదలకు,వ్యవసాయదారులకు వ్యతిరేకమైన బడ్జెట్ అన్నారు. బీహార్,ఢిల్లీ రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ అంకెలు కూర్పుచేశారని ఆయన అన్నారు.దేశమంటే మట్టికాదోయ్ అంటూనే నిర్మలాసీతారామన్ బిజెపి పార్టీ రాజకీయ ప్రేరేపిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టినది ఆయన అన్నారు.బయ్యారం స్టీల్‌ప్లాంట్ కాజిపేట్ రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటి, పాలమూరు రంగారెడ్డి, ఐటిఐఆర్ వంటి దశాబ్దాలుగా కోరుకుంటున్నామని అయినప్పటికి బిజెపి ప్రభుత్వం హ్రస్వదృష్టితో చూస్తున్నదని ఆవేదన చెందారు. బీహార్ ఎన్నికల కోసం మక్కన్‌బోర్డు ఫుడ్ టెక్నాలోజి ఇనిస్టిట్యూట్, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు ఇచ్చారు. దేశజిడిపిలో 4.5శాతం తెలంగాణ నుంచి వస్తున్నా ప్రధానమంత్రి సబ్‌కా సాత్‌సబ్‌కా వికాస్ నినాదంను పక్కనబెట్టి విస్మరించారని ఆవేదన చెందారు. కాని కేంద్ర పన్ను పంపిణీలో 2.10 మాత్రమే లభిస్తుంది, ఇది కేటాయింపులో అసమతుల్యతను హైలైట్ చేస్తుంది. 'దక్షి ణాది రాష్ట్రాలు సమిష్టిగా భారత దేశ జిడిపికి 30 పైగా సహకరిస్తున్నాయి, అయిన ప్పటికీ కేంద్ర పన్నులో వారి వాటా పద కొండవ ఫైనాన్స్ కమిషన్ కింద 21.07 నుండి పడిపోయింది . ఎఫ్‌వై 24లో తెలంగాణ వృద్ధి రేటు 9.2 టాప్ 10 రాష్ట్రాలలో అత్యధికం కేంద్ర వనరులలో సరసమైన వాటాగా అను వదించ బడలేదు' అని ఆయన ఎత్తి చూపారు. ుమభారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మెట్రోలలో ఒకటైన హైదరాబాద్ పట్టణ అభివృద్ధి నిధులను తిరస్కరించారు. దీర్ఘకాలంగా పెండింగ్ హైద రాబాద్ ఐటిఐఆర్ ప్రాజెక్ట్, లక్షలాది ఉద్యోగాలను సృష్టించగలదు, పూర్తిగా రద్దు చేయబడింది' అని ఆయన అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (పిడిఎస్) మరియు సంక్షేమ పథకాలకు నిధులు లేకపోవడాన్ని మంత్రి విమర్శించారు. 'ఆహార భద్రతా కార్యక్రమాలను బలోపేతం చేయడానికి లేదా సబ్సిడీతో కూడిన ఆహార పంపిణీకి మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ ఏమీ చేయదు. పేదలకు ప్రయోజనం చేకూర్చే సంక్షేమ పథకాలను కేంద్రం క్రమపద్ధతిలో కూల్చి వేస్తోంద'ని హెచ్చరించారు.

# పట్టాలు తప్పిన బడ్జెట్ రైలు

## కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్‌రమేశ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. బడ్జెట్ రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, పెట్టుబడులు, ఎగుమతులు అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బీహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించింది అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌న్ నాడు అరుణ్‌జైట్లీ సూచనల మేరకు బిజెపి దెబ్బతీసిందని మరో పోస్టులో కాంగ్రెస్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించేందుకు తాజాగా ఆర్థిక మంత్రి చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు. బడ్జెట్‌లో సామాన్యులకు ఎలాంటి ప్రయోజనాలు కల్పించలేదు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆ రాష్ట్రం కోసం కేంద్రం బడ్జెట్‌ను రూపొందించింది. ప్రతి ఒక్కటీ బీహార్‌కే దక్కాయి. బిజెపి అధికారంలో ఉన్నంత వరకు బెంగాల్‌కు ఎలాంటి ప్రయోజనాలు దక్కవు. దుయ్యబట్టిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపి అభిషేక్ బెనర్జీ. బీహార్ ఎన్నికలే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆదాయపు పన్నులో మినహాయింపు ఇచ్చినప్పటికీ ఈ నిర్ణయం సేవింగ్స్ పెంపుకు దోహదపడదన్న డిఎంకె. బడ్జెట్‌లో నిరుద్యోగం గురించి ప్రస్తావించలేదు. ఒకే దేశం ఒకే ఎన్నికను కోరుకునే పార్టీ ప్రతి ఏడాది ఎన్నికలు ఉన్న రాష్ట్రాలపై వరాల జల్లు కురిపిస్తోంది. ఎక్కువ సార్లు ఎన్నికలు జరిగితేనే ఆ పార్టీకి మిత్ర పక్షాల నుంచి ప్రశంసలు వస్తాయని భావిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ విమర్శ. మరోవైపు ఎన్డీయే సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల కోసమేనని బిజెపి నేతలు ప్రశంసిస్తున్నారు. ఈ బడ్జెట్ మధ్యతరగతి వారికి కేంద్రం ఇస్తున్న పెద్ద కానుక. ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి బాటలో పయనిస్తోంది. తాజాగా బడ్జెట్‌లో ఆదాయపు పన్నులో భారీ మార్పును తీసుకొచ్చింది. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను చెల్లించాల్సి న అవసరం లేకపోవడంతో సామాన్యులకు ఉపశమనం లభించనుందంటూ ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామీ అభిప్రాయపడ్డారు. దేశంలోని పేదలు, యువత, రైతులకు ఈ బడ్జెట్ ఎంతో మేలు చేస్తుంది. మహిళా సాధికారతను పెంచి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించనుందంటూ హర్యానా సిఎం నాయబ్ సింగ్ సైనీ పేర్కొన్నారు. బడ్జెట్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవి. ఆదాయపు పన్ను విషయంలో మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పించడం పట్ల కేజ్రీవాల్, సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు అసంతృప్తిగా ఉన్నారంటూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

# బడ్జెట్ ముఖ్యాంశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన 2025-26 సంవత్సర బడ్జెట్‌లో కొన్ని కొత్తపథకాలను కూడా ప్రతిపాదించారు. అలాగే గ్రామీణాభివృద్ధి, ఆత్మనిర్భర్‌భారత్‌లకు కూడా ప్రాధాన్యం కల్పించారు. పాఠశాల స్థాయినుంచే బ్రాడ్‌బాండ్ సౌకర్యం కల్పించాలనినిర్ణయించారు పప్పుదినుసుల్లో స్వయంసమృద్ధి ఆరేళ్లకాలానికి ప్రత్యేక మిషన్‌గా ప్రారంభించాలని నిర్ణయించారు. కంది, మినుము,శెనగలు వంటి వాటికి ఈ ఆత్మనిర్భర్‌మిషన్ అమలవుతుంది. వచ్చే నాలుగేళ్లపాటు నాఫెడ్, ఎన్సీసీఎఫ్‌లు పప్పుదినుసులు కొనుగోలుచేస్తాయి. పండ్లు కూరగాయలకు ప్రత్యేక సమగ్రపథకం అమలవుతుంది. సరఫరా, ప్రాసెసింగ్, గిట్టుబాటుధరలు అందించేలక్ష్యం ఉంది. బీహార్‌కు మఖానాబోర్డుఏర్పాటుకు నిర్ణయించారు.

- రాష్ట్రాలకు 1.5 లక్షలకోట్లవరకూ రుణాలు. 50 ఏళ్లపాటు వడ్డీరహిత రుణాలు

-పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లు -మంచినీరుపారిశుధ్యంకోసంపట్టణాలకు నగరాలకు రూ.10 వేల కోట్లు

- ఆర్‌అండ్‌డి రంగంకోసం రూ.20 వేల కోట్లతో బడ్జెట్
- జన్‌విశ్వాస్ బిల్లుకింద 100కు పైగా చట్టాల్లోని వివిధ అంశాలను తొలగించడం
- ప్రతిభనుప్రోత్సహించేందుకు ఐఐటిలు, ఐఐఎస్‌సిల్లో 10వేల పీఎం రీసెర్చి ఫెలోషిప్‌లు -పురాతన రాతప్రతులను నిక్షిప్తంచేసేందుకు జ్ఞాన భారతమ్ మిషన్ -దేశంలో 120 కొత్త గమ్యస్థానాలకు ఉడాన్ వైమానిక సేవలు

-25వేలకోట్లతో మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్

-అణుఇంధన సామర్థ్యం పెంపుకోసం కొత్తగా 20వేల కోట్లతో ఆర్‌అండ్‌డి స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు

- కొత్తగా 100కుపైగా విత్తనవెరైటీలు.

-పత్తి ఉత్పత్తిని పెంచేందుకు ఐదేళ్లమిషన్ కొనసాగింపు

-అసోంలోని నామ్‌రూప్‌లో 12.7 లక్షల టన్నుల సామర్థ్యంతో యూరియా ప్లాంట్. -మైక్రో సంస్థలకు రూ.5 లక్షలపరిమితితోక్రెడిట్‌కార్డులు

- స్టార్టప్‌లకు ఫండ్‌ఆఫ్ ఫండ్ ఏర్పాటు. రూ.10వేల కోట్లనిధి
- వచ్చే ఐదేళ్లలో ఔత్సాహిక ఎస్సీఎస్టీ మహిళాపారిశ్రామికవేత్తలకు రూ.2కోట్లవరకూ రుణాలు
- తోళ్లపరిశ్రమ వృద్ధికోసం ప్రోత్సాహకాలు. 4లక్షలకోట్ల టర్నోవర్‌కు పెంపు
- పాదరక్షల ఎగుమతులు రూ.1.1లక్షలకోట్ల లక్ష్యం

-సక్షన్ అంగన్‌వాడి అండ్ పోషన్ 2.0కింద పౌష్టికాహార పంపిణీ -వచ్చే ఐదేళ్లలో ప్రభుత్వ స్కూళ్లలో 50వేల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు

-భారతీయ భాషా పుస్తక్ స్కీమ్

- వృత్తినైపుణ్యం పెంపుకోసం ఐదు ఎక్సెలెన్స్ కేంద్రాలు

-ఐదుఐఐటిలకు అదనపు మౌలిక వసతులు ఏర్పాటు. 6500 మందికి అదనపు సీట్లు

- విద్యారంగంలో కృత్రిమ మేధ అమలు. ఇందుకోసం రూ.500 కోట్లు కేటాయింపు.- పీఎం స్వనిధికింద యుపిఐ లింక్డ్ క్రెడిట్‌కార్డులు. 30వేల వ్యయపరిమితి.

# బడ్జెట్‌లో తెలంగాణ పదమే ఉచ్చరించలేదు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారుకు తెలంగాణ అంటే ఎంత చిన్నచూపో మరోసారి పార్లమెంట్ సాక్షిగా ఈ బడ్జెట్ రుజువు చేసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. గత బడ్జెట్ మాదిరిగానే ఈసారి కూడా కనీసం తెలంగాణ అనే పదమే ఉచ్ఛరించలేదని.. ఈ బడ్జెట్ లోనైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వైపు కన్నెత్తైనా చూస్తుందేమో అని నాలుగు కోట్ల ప్రజలు ఎదురుచూశారన్నారు. కానీ అందరి ఆశలపై కేంద్ర ప్రభుత్వం మళ్లీ నీళ్లు చల్లిందన్నారు. రానున్న ఎన్నికల కోసం బీహార్‌కు బంగారు పల్లెంలో వడ్డించి.. తెలంగాణకు మాత్రం అన్యాయం చేసిందన్నారు. తెలంగాణకు ఐటీ, ఐఐఎం, ఐసర్, ఎన్‌ఐడీ, ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యా సంస్థల్లో ఏదీ ఇవ్వకపోవడం ఇక్కడి విద్యార్థులకు, యువతకు, వారి తల్లిదండ్రులకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు. దేశ అత్యున్నత చట్టసభలో హామీ ఇచ్చిన విభజన హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి హామీలు ఇన్నాళ్లయినా అమలు చేయని బీజేపీని ఇకపై రాష్ట్ర ప్రజలు నమ్మరన్నారు. పక్కనున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి నిధుల సహాయం అందిస్తూ తెలంగాణకు మొండిచేయి చూపించారని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యతలు, కేటాయింపులు చూస్తే, కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట వేసి, బడ్జెట్‌లో ఇతర రాష్ట్రాలకు అన్యాయం చేయడం సరైన సంస్కృతి కాదన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు నిరాశే

## రాష్ట్రానికి తీరని అన్యాయం

## ఆశించి భంగపడ్డ సర్కార్

## పట్టించుకోని రాష్ట్ర ప్రతిపాదనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో తెలంగాణకు నిరాశే ఎదురైంది. రాష్ట్రానికి సంబంధించి ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను బడ్జెట్‌లో ఎక్కడా పట్టించుకోలేదు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలం గాణకు కొత్తగా దక్కిందంటూ ఏమీ లేకపోగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు పెంచాలని రాష్ట్ర సర్కార్ కోరినా 2025-26 బడ్జెట్‌లో ఆ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్రం నుంచి సుమారు రూ.30 వేల కోట్లను గ్రాంట్ల రూపంలో తెలంగాణకు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2024-25 రాష్ట్ర బడ్జెట్ లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను రూ.21,636 కోట్లుగా ప్రభుత్వం చూపింది. అయితే గత 9 నెలల్లో కేవలం రూ.4,771 కోట్లు మాత్రమే కేంద్రం నుంచి తెలంగాణకు గ్రాంట్ల రూపంలో వచ్చాయి. కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి న్యాయంగా రావాల్సి న వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద వచ్చే నిధులే తప్ప ప్రత్యేకంగా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు దక్కిందేమీ లేదు. అలాగే కీలక ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలం గాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పక్కనపెట్టింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు బడ్జెట్ లో నిధులు ఆశించగా నిరాశే మిగిలింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సి న నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, స్కిల్స్, స్పోర్ట్స్ వర్సిటీ, ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం సహా పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు కోరింది.

2-2pg10.qxd:2-2pg10.qxd 1/1/02 6:07 AM Page 1





### థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో..

# ముగిసిన భారత్ పోరు

**ఢిల్లీ:** థాయ్ లాండ్ మాస్టర్స్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. పురుషుల, మహిళల సింగిల్స్, పురుషుల డబుల్స్ మూడు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులు ఓటమి పాలయ్యారు. పురుషుల సింగిల్స్ విభాగంలో కిడాంబి శ్రీకాంత్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్, మహిళల సింగిల్స్‌లో రక్షిత శ్రీ క్వార్టర్ ఫైనల్లోను, పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాయిప్రతీక్-పృథ్వీ కృష్ణమూర్తి ఓడిపోయారు. బ్యాంకాక్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో శ్రీకాంత్ 17-21, 16-21తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్ చేతిలో పరాజయం పాలవగా, శంకర్ ముత్తుస్వామి 21-19, 18-21, 13-21తో చైనాకే చెందిన జు జువాన్ చెన్ చేతిలో ఓటమి చెందాడు. ఇక మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ 21-19, 14-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన థ మోన్ వన్ నితిత్ క్రాయ్ చేతిలో పరాజయం పాలయింది. కాగా పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్‌కే చెందిన సాయి ప్రతీక్-పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ జోడీ 19-21, 18-21తో ఇండోనేషియాకు చెందిన డేనియల్ మార్టిన్-షోహిబుల్ ఫిక్రీ ద్వయం చేతిలో ఓడిపోయింది.



### ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# యూకీ బాంబ్రీ ఓటమి

**ఢిల్లీ:** మోంట్ పెలియర్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారుడు యూకీబాంబ్రీ- క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్ ద్వయానికి నిరాశే ఎదురైంది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ యూకీ బాంబ్రీ-ఇవాన్ డోడిగ్ ద్వయం 4-6, 5-7తో ఫ్రాన్స్‌కు చెందిన మాన్యుయెల్ గినార్డ్-గ్రెగోరి జాక్ జంట చేతిలో ఓటమి పాలైంది. పారిస్‌లో 92 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్ లో ఇండో-క్రొయేషియన్ జంట తమ సర్వీస్‌ను రెండు సార్లు చేజార్చుకుంది. యూకీ-డోడిగ్ జోడీకి 5,500 యూరోల (రూపాయల్లో..4 లక్షల 95 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

### హాకీ ఇండియా లీగ్‌లో..

# ఫైనల్‌కు హైదరాబాద్ తూఫాన్స్, బెంగాల్ టైగర్స్

**ఢిల్లీ:** హాకీఇండియా లీగ్(హెచ్ఐఎల్)లో హైదరాబాద్ తూఫాన్స్, ప్రాచీరార్ బెంగాల్ టైగర్స్ జట్లు ఫైనల్‌కు దూసుకెళ్లాయి. రూర్కెలాలో జరిగిన సెమీ ఫైనల్ పోటీల్లో హైదరాబాద్ తూఫాన్స్ 3-1 గోల్స్ తేడాతో సూర్మా హాకీ క్లబ్‌పై విజయం సాధిం చింది. అలాగే హోరా హోరీగా సాగిన హాకీ ఇండియా లీగ్ మరో పోరులో ప్రాచీ రార్ బెంగాల్ టైగర్స్ షూటౌట్లో తమిళనాడు డ్రాగన్స్‌పై గెలుపొందింది. హైదరా బాద్ జట్టు తరఫున అమన్‌దీప్ లక్రా (25వ



నిమిషంలో), జాకబ్ అండర్సన్ (35వ నిమిషంలో), నీలకంఠ శర్మ (43వ నిమిషంలో) తలా ఒక గోల్ చేశారు. ప్రత్యర్థి జట్టు సూర్మ హాకీ క్లబ్ తరఫున మ్యాచ్ చివరి నిమిషంలో జెరెమీ హెవార్డ్ (60వ నిముషంలో) ఏకైక గోల్ కొట్టాడు. మ్యాచ్ ఆరంభం నుంచి పూర్తి ఆధిపత్యం కనబర్చిన హైదరాబాద్ తూఫాన్స్ ప్రత్య ర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. ఇక మరోపక్క బెంగాల్ టైగర్స్, తమిళనాడు డ్రాగన్స్ మధ్య తీవ్ర ఉత్కంఠ భరితంగా సాగిన మరో సెమీ ఫైనల్ పోటీలో నిర్ణీత సమయంలో ఇరు జట్లు 2-2 గోల్స్‌తో సమంగా నిలిచాయి. బెంగాల్ టైగర్స్ తరఫున ప్రదీప్ సింగ్ సంధు (30వ నిమిషంలో), స్యామ్ లేన్ (53వ నిముషంలో) చెరో గోల్ చేయగా, డ్రాగన్స్ తరఫున నాథన్ ఎఫ్రామ్స్ (18వ నిముషంలో), సెల్వం కార్తి (32వ నిముషంలో) ఒక్కో గోల్ కొట్టారు. దీంతో ఫలితం తేల్చేందుకు షూటౌట్ నిర్వహించగా, బెంగాల్ టైగర్స్ జట్టు సడెన్ డెత్‌లో 6-5 గోల్స్ తేడాతో తమిళనాడు డ్రాగన్స్‌పై గెలిచింది. ఇక ఈ నెల 2వ తేదీన జరగనున్న తుదిపోరులో టైటిల్ కోసం బెంగాల్ టైగర్స్‌తో, హైదరాబాద్ తూఫాన్స్ పోటీపడనుంది.




# భారత్ కెప్టెన్‌కై అన్వేషణ

### ఈ యేడాది రోహిత్ గుడ్ బై
### రేస్‌లో యశస్వి, బుమ్రా, రిషబ్
### కసరత్తు చేస్తున్న క్రికెట్ బోర్డు

**ఢిల్లీ;** టీమిండియా కెప్టెన్ కోసం బారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) అన్వేషణ చేస్తోంది. ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై కసరత్తు జరుగుతోంది. ఆస్ట్రేలియా సిరీస్‌తోనే రోహిత్ శర్మ టెస్టు కెరీర్ కూడా ముగుస్తుందని జోరుగా ప్రచారం జరి గింది. కానీ భారతకెప్టెన్ అక్కడ రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించలేదు. మరి కొంత కాలం టెస్టుల్లో కొనసాగుతానని తేల్చాడు. కానీ టెస్టు కెరీర్‌ను రోహిత్ మరీ ఎక్కువ కాలంసాగదీసే అవకాశాలైతే కనిపించడం లేదు. 38వ పడికి చేరువ అవు తున్న రోహిత్ ఈ ఏడాది ఏదో ఒక సమయంలో టెస్టులకు గుడ్ బై చెప్పడం ఖా యంగా చర్చ జరుగుతోంది. దీంతో అతడి వారసుడు ఎవరవుతారన్న దానిపై పలు వురు ప్లేయర్లు పోటీలో ఉన్నారు. జస్ప్రీత్ బుమ్రా, యశస్వీ జైస్వాల్, రిషబ్ పంత్ కెప్టెన్ రేసులో ఉన్నారు. యువ ఓపెనర్ యశస్విని కెప్టెన్ చేసే విషయంలో బీసీ సీఐ స్మిత్ ప్రయోగాన్ని అనుసరించనున్నట్లుగా కనిపిస్తోంది. రోహిత్ తర్వాత టెస్టు కెప్టెన్ ఎవరు అనే ప్రశ్నకు నెల ముందు జస్ప్రీత్ బుమ్రా పేరే ప్రధానంగా వినిపిం చింది. అతను ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ అందుబాటులో లేని తొలి మ్యాచ్‌కు నాయకత్వం వహించి జట్టుకు ఘన విజయాన్నందించాడు. సారథిగా తనేంటో రుజువుచేసుకున్నాడు. అతను జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. కానీ బుమ్రాను కొన్నేళ్ల నుంచి ఫిట్నెస్ సమస్యలువెంటాడుతున్నాయి. మధ్యలో ఏడాదిన్నర పాటు జట్టుకు దూరమయ్యాడు. పునరాగమనం తర్వాత కూడా ఎక్కువ పని భారాన్ని తీసుకునే స్థితిలో లేడు. ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే స్థితిలో ఉన్నాడు. 31 ఏళ్ల వయసులో బుమ్రా ఈఫిట్నెస్‌తో కెరీర్‌ను ఎంతమేర పొడిగించుకోగలడనే అనుమానాలున్నాయి. దీంతో ఆస్ట్రేలియా సిరీస్‌పై జరిగిన సమీక్షలో బుమ్రానే కెప్టెన్ చేసే విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. మరి రోహిత్ వారసుడెవరు అనే ప్రశ్నకు కోచ్ గౌతమ్ గంభీర్ యశస్వి పేరును సూచించగా, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాత్రం రిషబ్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే రిషబ్ బ్యాటింగ్‌లో మరీ దూకుడుగా ఆడతాడు. బాధ్య తారాహిత్యంగా షాట్లు ఆడతాడనే విమర్శలున్నాయి. కెప్టెన్ అయ్యాక ఇలా ఆడితే కష్టం. అలా అని కెప్టెన్సీ కోసం శైలి మార్చుకున్నా ఇబ్బందే అనే భావనతో బిసిసిఐ ఉన్నట్లు వెల్లడవుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 23 ఏళ్ల వయస్సున్న యశస్వి పేరు తెరమీదకు వచ్చింది. అతను ఇప్పటి దాకా 19 టెస్టులే ఆడాడు. ఇంత తక్కువ అనుభవంతో, చిన్న వయసులో టెస్టు జట్టుకు కెప్టెన్ కావడమేంటి అనే ప్రశ్న తలెత్తుతోంది. కానీ ఇలా తక్కువ వయసులో కెప్టెన్లు అయి గొప్పగా విజయవంతమైన ఆటగాళ్లతో బేరీసు వేస్తోంది. దక్షి ణాఫ్రికా దిగ్గజ ఆటగాడు గ్రేమ్ స్మిత్ 22 ఏళ్లకే కెప్టెన్ అయ్యాడు. 16 టెస్టుల అనుభవం తోనే దక్షి ణాఫ్రికా అతణ్ని కెప్టెన్ చేసింది. 2000 నాటి మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంతో సఫారీ కెప్టెన్ హాన్సీ క్రానే చిక్కు కోవడంతో అతడి స్థానంలో స్మిత్ తెరపైకి వచ్చాడు. ఓపెనర్గా సత్తా చాటుకోవడంతో వయసు, అనుభవం చూడకుండా అతణ్ని సారథిని చేశారు. ఈ ప్రయోగం గొప్ప ఫలితాన్ని చ్చింది. స్మిత్ బ్యాటర్ ఇంకా ఎదిగాడు. జట్టునూ గొప్పగా నడిపించాడు. టెస్టులు, వన్డేల్లో దక్షి ణాఫ్రికాను బలమైన శక్తిగా తీర్చి దిద్దాడు. స్మిత్ ఏకంగా 109 టెస్టుల్లో జట్టుకు నాయకత్వం వహించి 53 మ్యాచ్లో విజయాలం దించాడు. చివరగా అతను నాయకత్వం వహించిన 12 విదేశీ సిరీస్‌లో దక్షి ణాఫ్రికా ఒక్కటీ ఓడిపోలేదు. వీటన్నింటీని బేరీజు వేసుకునే పనిలో బిసిసిఐ నిమగ్నమైంది.

### రంజీ ట్రోఫీలో.. కోహ్లి విఫలమైనా

# గెలిచిన ఢిల్లీ టీమ్

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ పునరాగమనంలో విరాట్ కోహ్లి ఘోరంగా విఫలమైనా, అతడి జట్టు ఢిల్లీ మాత్రం ఘన విజయం సాధించింది. రైల్వేస్‌ను 19 పరుగుల తేడాతో ఓడించింది. 374 పరుగుల మేర మెరుగైన స్కోరు సాధించిన ఢిల్లీ శనివారం నాటి మూడో రోజు ఆటలో రైల్వేస్ కథను ముగించింది. కోహ్లి విఫలమైనప్పటికీ ఎలైట్ గ్రూప్ డిలో రైల్వేస్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో రైల్వేస్‌ను 241 పరుగులకు ఆలౌట్ చేసిన బదోని సేన, తమ మొదటి ఇన్నింగ్స్‌లో 374 రన్స్ స్కోరు చేసింది. టాపార్డర్‌లో ఓపెనర్లు అర్పిత్‌రాణా(10),సనత్ సంగ్వాన్(30), వన్డౌన్



బ్యాటర్ యశ్‌ధుల్(32) ఎక్కువ సేపు నిలవ లేకపోయారు. మరోవైపు కోహ్లి 6పరుగులకే అవుట్ కాగా, ఆయుశ్ బదోని కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. 77 బంతుల్లోనే 99 పరుగులు చేసి సెంచరీకి ఒక్క పరుగు దూరంలో ఔటయ్యాడు. ఇక బదోనికి తోడుగా సుమిత్ మాథుర్ 86 పరుగులతో రాణించగా, వికెట్ కీపర్ బ్యాటర్ ప్రణవ్ రాజువన్షీ 39 రన్స్‌తో ఫర్వాలేదనిపించాడు.

**6 రన్స్‌తో నిరాశ పరచిన కోహ్లి**

రైల్వేస్ జట్టుతో 2రోజుల క్రితం మొదలైన మ్యాచ్ సందర్భంగా కోహ్లి ఢిల్లీ తరఫున సొంత మైదానంలో అడుగుపెట్టాడు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఢిల్లీ తొలుతబౌలింగ్ ఎంచుకోవడంతో తొలిరోజుకోహ్లికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఇక శుక్రవారం నాటి రెండో రోజు ఆట సందర్భంగా బ్యాట్‌తో అతడు మైదానంలో అడుగుపెట్టాడు. కరతాళ ధ్వనులు, కోహ్లి కోహ్లి అనే అభిమానుల నినాదాల మధ్య ఉదయమే అతడు క్రీజులోకి వచ్చాడు. అయితే కోహ్లి కేవలం 6 పరుగుల వద్దే హిమాన్షు క్లీన్‌బౌల్డ్ చేయడంతో అభిమానులకు నిరాశే ఎదురైంది.

### రుణపరపతి రూ.10 కోట్లకు పెంపు
### స్టార్టప్‌లకు రూ.20 కోట్లు

# ఎంఎస్ఎంఇ రంగానికి ఇతోధిక సాయం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కేంద్ర బడ్జెట్‌లో ఊతం ఇచ్చారు. ఎంఎస్ఎంఇ రంగానికి అరక్షిత రుణాలను కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ సారి వారికి 10 కోట్ల వరకూ రుణపరపతిని కల్పించేందుకు నిర్ణయించింది. ఇప్పటివరకూ ఈ రంగానికి కేవలం ఐదు కోట్లకు మించకుండా రుణపరపతి అందించేవారు. ఇపుడు ఆరుణం పదికోట్లకు పెంచడం ద్వారా ఈ రంగంలో 7.5 కోట్ల మంది పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి హామీ, ఉద్యోగ భద్రత కల్పించినట్లవుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇప్పటికే స్టార్టప్‌లకు నిధులు ఎక్కువ కేటాయించిన వారికి బడ్జెట్‌లో మరింత ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఫండ్ ఆఫ్ ఫండ్స్ కింద ఎక్కువ మంది పనిచేసే కార్మికులున్న స్టార్టప్‌లకు ఎంఎస్ఎంఇలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించారు. అలాగే స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు ఆర్థికసాయం, రుణపరపతిని పెంచుతున్నట్లు ప్రకటించారు. ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చే రంగాల్లో ఎంఎస్ఎంఇ రంగం రెండో కీలక రంగమని అందువల్లనే ఈ సారి ఉత్పాదకతను పెంచడం ద్వారా ఈ రంగంలో స్వయం సమృద్ధికి మరింత ఊతం ఇస్తున్నట్లు




ఆర్థికమంత్రి ప్రకటించారు. ఎంఎస్ఎంఇ రంగం పరిధిలోకే వచ్చిన బొమ్మల తయారీ రంగానికి కూడా ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ రంగానికి ప్రత్యేక ఊతం ఇచ్చేందుకుగాను మరోకొత్త పథకం తీసుకు వస్తున్నట్లు తేలింది.

# కిసాన్ క్రెడిట్ కార్డులపై రూ.5 లక్షల వరకూ రుణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో రైతులకు ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. అయితే పిఎం కిసాన్ ఆర్థికసాయం ఆరువేల నుంచి పదివేలకు పెంచుతారన్న ఆశలపై ఆర్థికమంత్రి నీళ్లు చల్లారు. బడ్జెట్ ప్రసంగంలో ఆప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. అయితే ఇపుడు రైతులకు అందిస్తున్న కిసాన్‌క్రెడిట్‌కార్డుల రుణ పరపతిని మాత్రం పెంచారు. ప్రస్తుతం మూడు లక్షల వరకూ ఇస్తున్న రుణపరపతిని కొత్త సంవత్సరం నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల దేశ వ్యాప్తంగా సుమారు 7.7 కోట్ల మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని అంచనా వేసారు. అలాగే వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకుగాను ప్రధానమంత్రి ధన్‌ధాన్య యోజన కార్యక్రమం ప్రకటించారు. గోదాములు, నీటిపారుదల, రుణకల్పన వంటి వాటితో సుమారు 1.7 కోట్లమంది గ్రామీణ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆర్థికమంత్రి వివరించారు. ఇక పప్పుదినుసులకు కూడా ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చారు.




కంది, మినుములు, పెసర వంటి పప్పు ధాన్యాలను కేంద్రం నేరుగా కొనుగోలు చేస్తుందని, అధికో త్పత్తి వంగడాల కోసం ప్రత్యేక జాతీయ మిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పత్తిరైతులకు మేలుచేసేందుకుగాను దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తిమిషన్ ఏర్పాటు, యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి కొత్తఫ్యాక్టరీల ఏర్పాటు వంటవి ప్రకటించారు.

# ఉమాంగ్ యాప్ ద్వారా పిఎఫ్ విత్‌డ్రా..

**ముంబై, ఫిబ్రవరి 1:** ఉద్యోగులకు మేలుచేసేలా కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూఏజ్ గవర్నెన్స్ (ఉమాంగ్) యాప్ పౌరులకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వినియోగదారులు స్కాలర్‌షిప్ స్కీమ్‌ల గురించి సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు. అలాగే విస్తృత అవసరాల కోసం యాప్‌ని ఉపయోగించుకోవచ్చు. వీటిలో పెన్షన్లు, పాస్‌పోర్ట్‌లు, ఎల్‌పీజీ గ్యాస్, నివాస ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సేవలు పొందవచ్చు. అలాగే ఉద్యోగుల విషయానికి వస్తే వినియోగదారులు తమ ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ఖాతాల నుంచి డబ్బును సులభంగా విత్‌డ్రా చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. వినియోగదారులు ఎలాంటి పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేకుండా తమ పీఎఫ్ ఖాతాల నుండి డబ్బును సులభంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఉమంగ్ యాప్‌ను మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నేషనల్ ఇ గవర్నెన్స్ డివిజన్ సంయుక్తంగా నిర్వహిస్తుంది. వివిధ డిజిటల్ సేవలను యాక్సెస్ చేయడానికి వినియోగదారులకు ఏకీకృత ప్లాట్‌ఫారమ్‌ను అందించడానికి రూపొందించారు. 200 కంటే ఎక్కువ విభాగాల నుంచి 1,200కి పైగా సేవలను అందిస్తున్న ఉమంగ్ ముఖ్యమైన ప్రభుత్వ సేవలనుపొందడాన్ని సులభతరం చేస్తుంది. వినియోగదారులు పీఎఫ్ బ్యాలెన్స్‌లను తనిఖీ చేయడం, నిధుల బదిలీ, ఉపసంహారణలు చేయడం వంటి అనేక




రకాల ఈపీఎఫ్ఓ సేవలను యాప్‌లోనే పొందవచ్చు. పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవడానికి అర్హతలు పీఎఫ్‌కు సంబంధించిన యూఏఎన్ కచ్చితంగా ఆధార్ నంబర్‌కు లింక్ అయ్యి ఉండాలి. అలాగే కేవైసీ వివరాలు (ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా) ఈపీఎఫ్ఓ పోర్టల్‌లో అప్‌డేట్ చేసి ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఉద్యోగం కోల్పోయినా, నిరుద్యోగులైనా, రిటైర్ అవుతున్నా, మెడికల్ ఎమర్జెన్సీని అనుభవిస్తున్నా, విద్యను అభ్యసించాలనుకున్నా లేదా ఇల్లు కొనాలనుకున్నా పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చు. ముందుగా గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి ఉమంగ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయాలి.

# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**ముంబై, ఫిబ్రవరి 1:** ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వాణిజ్య సిలిండర్ల ధరలు దాదాపు రూ.7 తగ్గాయి. తగ్గిన ధరలు 19 కిలోల వాణిజ్య సిలిండర్లపై మాత్రమే వర్తిస్తాయి. అయితే వంటింటి సిలిండర్ల ధరలలో ఎటువంటి మార్పు లేదు. గత నెలలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 6 నెలల్లో మొదటిసారిగా 19 కిలోల సిలిండర్ ధరను రూ.14.5 తగ్గించింది, దీంతో మెట్రో నగరాల్లో రూ.16కి తగ్గింది. కొత్త సంవత్సరం 2025 నుండి 19 కిలోల ఎల్పిజి సిలిండర్ ధర వరుసగా రెండవ నెలలో కూడా తగ్గింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు 1 ఫిబ్రవరి 2025 నుండి 19 కిలోల సిలిండర్‌పై ఎల్పిజి ధరలను రూ.4 నుండి రూ.7 వరకు తగ్గిస్తూ ప్రకటించాయి. ప్రతి నెల 1వ తేదీన ఎల్పిజి సిలిండర్ల ధరలను సవరిస్తాయి. నివేదికల ప్రకారం, ఇండియన్ ఆయిల్ విడుదల చేసిన తాజా రేటు ప్రకారం, ఢిల్లీలో 19 కిలోల ఎల్పిజి సిలిండర్ ధర ఫిబ్రవరి 1 నుండి రూ.1797గా మారింది. అంతకు ముందు జనవరిలో దీని ధర రూ.1804. ఈసారి కూడా డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్ల ధరలో ఎలాంటి తగ్గింపు లేదు. కానీ చివరిసారిగా ఆగస్టు 2024లో 14కేజీల ఎల్పిజి సిలిండర్‌లలో తగ్గింపు జరిగింది. ఢిల్లీలో 14 కిలోల ఎల్పిజి సిలిండర్ రూ.803. లక్నోలో ధర రూ.840.50 కాగా, కోల్‌కతాలో రూ.829, ముంబై రూ.802.50, చెన్నైలో రూ.818.50గా ఉన్నాయి. లిశిబి ధరలలో ఈ మార్పు ఫిబ్రవరి 1, 2025న బడ్జెట్ 2025 కంటే ముందే వచ్చింది. పెట్రోలియం ఉత్పత్తులపై సుంకంలో మార్పులను శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నుండి భావిస్తున్నారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించిన ఏవైనా సంస్కరణలను ఆర్థిక మంత్రి ప్రకటిస్తారా అనేది చూడాల్సి ఉంది.




# వాణిజ్యం

# స్వల్పపరిమితితో యుపిఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు

### రూ.30వేల పరిమితితో జారీకి ఆమోదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో సామాన్య మధ్య తరగతిని బ్యాంకింగ్ రంగానికి చేరువచేయడంలో ప్రధానిమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారు విశేష కృషిజరిపింది. అందులో భాగంగానే జన్‌ధన్‌యోజన కింద జీరో బ్యాలెన్స్ ఖాతాలను ప్రోత్సహించింది. దేశవ్యాప్తంగాకోట్లాది ఖాతాలు ఏర్పాటయ్యాయి. ఇపుడు రుణపరపతిని సులభమార్గంలో అందుకునేందుకు వీలుగా 30 వేల పరిమితితో యుపిఐ లిక్ చేసిన క్రెడిట్‌కార్డులు అందిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇప్పటికే పలు ప్రైవేటు బ్యాంకులు 30 వేల పరిమితితో ఈజీ క్రెడిట్‌కార్డులు అందిస్తున్నాయి. కోటక్,యాక్సిస్, ఇండస్‌ఇండ్, హెచ్‌డిఎఫ్‌సి ఇలా అన్ని ప్రైవేటు బ్యాంకులు కూడా ఈ స్వల్పమొత్తాల పరిమితులతో క్రెడిట్‌కార్డులు అందిస్తున్నాయి. కస్టమర్ల క్రెడిట్‌స్కోరును పరిగణనలోనికి తీసుకుని తర్వాత వాటి పరిమితిని పెంచుకునే సౌలభ్యం ఏర్పాటుచేసారు. అదేవిధంగా ఇపుడు బీమా రంగంలో 100శాతం విదేశీపెట్టుబడులకు అనుమతులిస్తామని చెపుతోంది. ప్రస్తుతం 74శాతం వరకూ ఈ పరిమితిఉంది. ప్రీమియం సెగ్మెంట్ మొత్తం భారత్‌లోనేఉండాలన్న షరతుతో నూరు శాతం పెట్టుబడులకు కేంద్రం ఆమోదించనున్నట్లు ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌లో పొందుపరిచారు.



# ఈ నెలలో 14 రోజులు బ్యాంకులకు సెలవులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశం మొత్తం ఆర్బీఐసెలవు క్యాలెండర్‌లో మొత్తం14బ్యాంకులు బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఏ తేదీలో, ఏ కారణంతో ఏ రాష్ట్రంలో బ్యాంకులకు సెలవులు ఉండబోతున్నాయో చూద్దాం. ఫిబ్రవరి 02, ఆదివారం- బ్యాంకులకు వారంతపు సెలవు.ఫిబ్రవరి 03, సోమవారం సరస్వతి పూజ సందర్భంగా అగర్తలాలో బ్యాంకులు మూసి ఉంటాయి. ఫిబ్రవరి 08, శనివారం - రెండో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు హాలిడే. ఫిబ్రవరి 09, ఆదివారం - బ్యాంకులకు వారంతపు సెలవు. ఫిబ్రవరి 11, మంగళవారం - థాయ్ పూసం సందర్భంగా చెన్నైలో బ్యాంకులకు సెలవు. ఫిబ్రవరి 12, బుధవారం - శ్రీ రవిదాస్ జయంతి సందర్భంగా సిమ్లాలో బ్యాంకులకు సెలవు. ఫిబ్రవరి 15, శనివారం - ఇంఫాల్‌లో సందర్భంగా బ్యాంకులకు సెలవు.ఫిబ్రవరి 16, ఆదివారం - బ్యాంకులకు వారంతపు సెలవు. ఫిబ్రవరి 19, బుధవారం - ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బేలాపూర్,ముంబై, నాగ్‌పూర్‌లో బ్యాంకులకు హాలిడే. ఫిబ్రవరి 20, గురువారం - మిజోరం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అవతరణ దినోత్సవాల సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో బ్యాంక్‌లు మూసి ఉంటాయి. ఫిబ్రవరి 22, శనివారం - నాలుగో శనివారం సందర్భంగా దేశ వ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు. ఫిబ్రవరి 23, ఆదివారం - బ్యాంకులకు ఆదివారం వారం సెలవు.ఫిబ్రవరి 26, బుధవారం - మహా శివరాత్రిపండుగ సందర్భంగా దేశవ్యా ప్తంగా బ్యాంకులకు సెలవు.




ఫిబ్రవరి 28, శుక్రవారం-లోసార్ సందర్భంగా గ్యాంగ్ టక్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.